# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, ఫిబ్రవరి 25, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- II నంబరు -- 3

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 6

**FRIDAY, THE 25th FEBRUARY, 2005**

**12 L.A. III S. VOL-- II No. - 3**

**6 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( మూడవ సమావేశపు ః తొమ్మిదవ రోజు )
శుక్రవారము, ఫిబ్రవరి **25, 2005**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**25-2-2005**

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్
6. ప్రత్యేక ప్రస్తావన
7. 3౦4వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   శ్రీ పరిటాల రవీంద్ర హత్య అనంతరం జరిగిన ప్రభుత్వ ప్రైవేటు ఆస్థుల విధ్వంసం గురించి

   (కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have been given today.

Adjournment Motion given notice of by Sri T.Devender Goud and others regarding the new Excise Policy in view of the High Court judgment is disallowed.

Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding the non payment of Minimum Support Price for paddy to the farmers and FCI and Civil Supplies authorities remaining are silent is also disallowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy Garu and others regarding the hardship faced by the farmers due to non payment of Minimum Support Price for paddy is disallowed.

One more Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the problems of commuters and small traders consequent upon the introduction of one way traffic in certain areas of Hyderabad is also disallowed.

The other Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding the striking down of G.O.184 pertaining to increase in the liquor shops as unconstitutional is also disallowed.

And the final Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding constitution of Education Committees to improve the standard of education is disallowed.

Members are requested to explore different options under various Rules.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): రైతుల గురించి ఆలోచించే వారు లేరు. ఒక స్టేట్‌మెంట్ ఇప్పించమనండి. వారం అయిపోతున్నది. రైతులకు గిట్టుబాటు లేక విలవిలలాడుతున్నారు.....

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారు మీరు లేవనెత్తిన అంశం ఈ రోజు ప్రశ్నోత్తరాల్లో కూడా ఒక క్వశ్చన్ ఉంది. కాబట్టి అక్కడ టేకప్ చేయడం జరుగుతుంది. మనం తొందరగా తొమ్మిదన్నరకల్లా పూర్తి చేసుకుంటే, సింగిల్ సప్లిమెంటరీకి అవకాశం లేకుండా అందరూ ఈ అంశం గురించి మాట్లాడుకోవచ్చు.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): This is an important issue. Floor Leaders' Meeting was convened by the Minister. It is the not the question of small shop owners. The residential people are also affected with this. On what basis they have introduced one way traffic?

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట) : అధ్యక్షా, ఇది (సీసా బొమ్మను )చూడండి. రోశయ్యగారూ చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : దయాకర్‌రావుగారూ దాని మీద కూడా మీరు నోటీసు ఇవ్వండి, we will take it up.

SRI AKBARUDDIN OWAISI: From the last three days, we are representing. We have met the Police Commissioner and the Additional Commissioner of Police (Traffic).

MR.SPEAKER: We will take it up.

SRI AKBARUDDIN OWAISI: Floor Leaders Meeting was also convened. But suddenly, one way traffic was introduced. We have given our proposals with regard to traffic jams.

MR.SPEAKER: You can give me a notice under Rule 304. I will examine it.

( సిపిఐ మరియు సిపిఎం పార్టీల నుండి అంతరాయం కొనసాగింపు. వరిధాన్యానికి మద్దతు ధర ఇవ్వండి, రైతుల్ని ఆదుకోండి అని వ్రాసి ఉన్న ప్లకార్డులను వారు ప్రదర్శించారు )

SRI AKBARUDDIN OWAISI: Sir, this is a very important issue. You please call for a meeting because all Floor Leaders were called before the commencement of Assembly Session. Suddenly, they have introduced one way.

MR.SPEAKER: I will speak to the concerned Minister. You can also meet me in my Chambers. We will try to find a way out. Now please take your seats.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : సార్ మా దానికి ఏమి చేశారు?

మిస్టర్ స్పీకర్ : మీరు లేవనెత్తిన అంశమే ఈ రోజు క్వశ్చన్‌లో కూడా ఉంది. మినిమమ్ సపోర్టు ప్రైజ్ గురించి దాంట్లో టేకప్ చేద్దాము.

శ్రీ ఇ. దయాకర్‌రావు : అధ్యక్షా, దీని (సీసా బొమ్మ గల కాగితాలను చూపిస్తూ) మీద కూడా చెప్పండి. రోశయ్యగారూ చూశారా దీనిని?

మిస్టర్ స్పీకర్ : మీరు దాని గురించి వివరంగా చర్చించాలంటే 304లో రండి. లేదా మనం కూర్చొని మాట్లాడుకుందాము. We can find a way out.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

మీరు కూడా 304 నోటీసు ఇవ్వండి. I will take it up under Rule 304.

(ఈ దశలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కొంత మంది గౌరవ సభ్యులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఉండగా )

ఎవరూ అటువంటివి హౌజ్‌లో ఎగ్జిబిట్ చేయవద్దు. I request both the sides not to display placards. It is not a good practice. Any type of placard exhibition in the House is not a good practice. It is not allowed. Now, I am going on to the Question hour. Please take your seats.

(శ్రీ జి. కిషన్ రెడ్డి మద్యం విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు గురించి వ్రాసిన ఆంధ్రజ్యోతి దినపత్రికను చూపించసాగారు )

(సి.పి.ఐ . మరియు సిపిఎం కు చెందిన గౌ.సభ్యులు వరి ధాన్యం గల సాచెట్లను ప్రదర్శించారు )

Please take your seats.

(రైతులకు మద్దతు ధర ప్రకటించాలంటూ వామపక్షాల సభ్యులు నినాదాలు చేశారు )

ఈరోజు చాలా అజెండా ఉంది. 304 పూర్తి కావాలి. బడ్జెట్ మీద ఇంతవరకు డిస్కషనే ఇనీషియేట్ కాలేదు. You have to support me. I will take it up under Rule 304.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఇది కూడా అవసరమే.

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారూ మీరు లేవనెత్తిన అంశం ముఖ్యమైనది కాదు అని అనడం లేదు. ఈ రోజు ప్రశ్నోత్తరాల్లో దానికి సంబంధించిన ప్రశ్న వస్తున్నది. అప్పుడు మాట్లాడవచ్చు. లేదంటే, 304 కింద నోటీసు ఇవ్వండి ఐ విల్ టేకప్.

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, వ్యవసాయోత్పత్తులకు మద్ధతు ధర చెల్లించే విషయమై ఈ రోజు ప్రశ్న ఉంది. ఆ ప్రశ్న వేసేటప్పుడు, సమాధానం చెప్పేటప్పుడు వారికి కావలసిన సమాచారాన్ని రాబట్టుకునే అవకాశం ఉంది. అది ఒకటి. రెండవది బడ్జెట్ మీద చర్చ జరుగుతున్నప్పుడు దాని గురించి కూడా ప్రస్థావన చేయవచ్చు....

శ్రీ జూలకంట రంగారెడ్డి (మిర్యాలగూడ): రూ.480 లు ఇస్తున్నారు అధ్యక్షా, చాలా దారుణం ....

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మామూలుగా మనం సమయాన్ని జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటే ఈ సమస్య చర్చకు వస్తుంది, సమాధానం చెప్పవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంటుంది. రెండవ విషయం మా మిత్రులు సీసా బొమ్మలు తెచ్చారు. బహుశా సీసాను లోపలికి తీసుకొని రావడం కుదరదు కాబట్టి సీసా బొమ్మను మాత్రం తెచ్చినట్లుగా ఉంది. కోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పును కాదంటున్న వారు ఎవరు ఉన్నారు? తీర్పు ప్రతి వచ్చిన తరువాత ఏ రకంగా చర్చించాలి అనే దాని గురించి తమరి అధ్యక్షతన కూర్చోమనండి, మాట్లాడమనండి. వారు కూడా పరిపాలన చేసిన వారే. అధ్యక్షా, ఒక తీర్పు రాగానే ఆ తీర్పును నేరుగా సమర్థించడమో, తప్పు పట్టడమో చేయడం భావ్యమా? తీర్పు పైన ప్రభుత్వం కూడా విచారణ చేసి ఏమి చేయాలో చేస్తాను. అందువల్ల నా రిక్వెస్టు ఏమిటంటే, అడ్జర్న్‌మెంట్ మోషన్ ద్వారా సభా కార్యక్రమాలకు భంగం కలగకుండా ప్రశ్నోత్తరాలు తీసుకోండి. ప్రశ్నోత్తరాల్లో అనేకమైన అంశాలు, సమస్యలు చర్చకు వస్తాయి.

MR.SPEAKER: After Question Hour, I will call all of you.

శ్రీ నోముల నర్సింహయ్య : నిన్న మా శాసనసభ్యుడు రంగారెడ్డి మార్కెట్ యార్డ్‌కు వెళ్లితే, గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నోత్తరాలు ముగిసిన తరువాత, టీ బ్రేక్‌లో పిలిపిస్తాను. అవన్నీ ఇక్కడ మాట్లాడటానికి వీలు కాదు. మిమ్మల్ని పిలుస్తాను, దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ : ఆరు మంది అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారండీ ,ఆరు మందికీ అవకాశం ఇవ్వాలంటే కుదరదు. మీరు కూర్చోండి. రోశయ్యగారు has left the issue to the Chair.

శ్రీ నోముల నర్సింహయ్య : అందరికీ ఇవ్వండి, అందరూ డిస్కస్ చేస్తారు. లేకపోతే షార్ట్ డిషకషన్‌కు అయినా అలా చేయండి.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు క్వశ్చన్ వస్తుంది. దాని తరువాత షార్ట్ డిస్కషనా కాదా అనేది మాట్లాడి ఫిక్స్ అప్ చేస్తాను.

శ్రీ ఇ. దయాకర్ రావు : సార్ మా ఇష్యూ కూడా ఫిక్స్ అప్ చేస్తారా?

MR.SPEAKER: I will take up all the six Adjournment Motions. Now let us go to the question hour.

ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## గృహనిర్మాణ సంస్థలో ప్రభుత్వ కార్ల దురుపయోగం

ప్రశ్న నెం. 61 (2271)

శ్రీ టి. వెంకటరావు(గుంటూరు 2) – గౌ.ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

(అ)గృహనిర్మాణ సంస్థ అధికారులు ప్రభుత్వ కార్లను విపరీతంగా దుర్వినియోగపరుస్తున్నారన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అధికారులు ప్రతి నెలా ప్రయాణ ఛార్జీల రీఇంబర్స్‌మెంట్ నిమిత్తం అధిక మొత్తాలను డ్రా చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (ముఖ్యమంత్రి తరపున)(శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్):**

(అ) లేదండీ

(ఆ)లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. వెంకట్రావు : అధ్యక్షా, గత పాలకుల హయాంలో చాలా అవినీతి, కుంభకోణాలు జరిగాయి. గత ప్రభుత్వం ఎప్పుడు మాట్లాడినా హైటెక్ పరిపాలన అని, పారదర్శక ప్రభుత్వం అని చెప్పేవారు. కాని పరిపాలనా వ్యవస్థలో జరిగిన అవినీతి కార్యక్రమాలను చూసే ఓపిక వారి లేకపోవడం వల్లనో, లేకపోతే చూసే స్థితిలో లేకపోవడం వల్లనో అలా జరిగిపోయింది. ఈ రోజున గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక విషయాన్ని మీ ద్వారా సభకు తెలియచేయాలనుకుంటున్నాను. హౌజింగ్ బోర్డులో ఉన్నతాధికారులు చాలా మంది ఒక్కొక్క అధికారి మూడు, నాలుగు కార్లు ఉపయోగించుకుంటూ దుర్వినియోగం చేస్తున్నారు. ఒక్కొక్క కారు 5600, 5300 కి.మీ.లు దూరం తిరిగిన పైనాన్ని మీ ద్వారా గౌ.మంత్రిగారికి తెలియచేయాలనుకుంటున్నాను.

ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, ఎం.డి.లు, అధికారికంగా, అనధికారికంగా ఒక్కొక్కరు మూడేసి కార్లు వాడుతున్నారు. సాధారణంగా ప్రభుత్వం ఒక్కొక్క అధికారికి ఒక కారు మాత్రమే ఇస్తుంది. 1994 లో జారీ చేసిన జి.ఓ. నంబరు 162 ప్రకారం ప్రభుత్వ శాఖల్లో కొత్త కార్లను కొనడం నిషేధించడమయింది. అయితే దానిని లెక్కచేయకుండా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఒక యాక్సెంట్ కారు, ఎం.డి. మరో ఎక్సెంట్ కారు, రెండు క్వాలీస్, ఒక ఇండికా కారును నిబంధనలకు విరుద్ధంగా కొన్నారు. దానికి గాను దాదాపు 46 లక్షల రూ.లు ఖర్చు పెట్టబడింది. ఒక యాక్సెంట్ కారును ఇంటి అవసరాల కోసం వాడుతున్నారు. దానికి లాగ్‌బుక్ లేదు. ప్రభుత్వ డ్రైవర్‌ను నియమించుకోవడానికి అవకాశం లేదు కాబట్టి కంట్రాక్టు పద్ధతిలో డ్రైవరును పెట్టుకున్నారు. ఒక్కొక్క కారుకు 180 లీటర్ల పెట్రోలు వాడినట్లుగా చూపిస్తున్నారు. కాని ప్రభుత్వ నిబంధనల ప్రకారం 150 కి.మీ.ల కంటే ఎక్కువ వాడకూడదు. కాని ఈ ప్రభుత్వ అధికారుల విషయంలో అది అమలు కాలేదు. ఇన్ని కార్లు ఉన్నా, ఓమ్ సాయి ట్రావెల్స్ నుండి అద్దెకు కార్లు తీసుకున్నారు. అందులో 613 కి.మీ.లు తిరిగినట్లుగా చూపించి, దానికి రూ.5463 లు చెల్లించినట్లుగా బిల్లులు పెట్టారు. ఈ కారును దేని కోసం వాడారు? .....

మిస్టర్ స్పీకర్ : వెంకట్రావుగారూ మీరు క్వశ్చన్ వేయండి.

శ్రీ టి. వెంకట్రావు : ఈ విధంగా చాలా జరుగుతున్నాయి. వీటి మీద శాఖాపరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వం e-governance అని, ఆ governance అని చెప్పారు. మరి ఇంతగా మైక్రో లెవల్‌లో జరిగిన అవినీతిని ఎందుకు పట్టుకోలేకపోయిందని మీ ద్వారా అడుగుతున్నాను. కాబట్టి గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ విషయాలపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటారా, కార్ల లాగ్ బుక్స్ తెప్పిస్తారా? అన్ని కార్లు ఎందుకు వాడారు అనే మొదలైన విషయాల మీద వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : గౌ.శాసనసభ్యులు వెంకట్రావు అడిగిన దానికి, నా దగ్గర ఉన్న సమాచారం మేరకు ఈ ప్రశ్న గృహ నిర్మాణ సంస్థకు చెందినది. అయితే గౌ.సభ్యులు హౌజింగ్ బోర్డుకు సంబంధించి అడుగుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నకు సంబంధించి అడిగిన ఉప ప్రశ్నలకు మీ దగ్గర జవాబు ఉంటే చెప్పండి, లేకపోతే వారిని ఇంకొక ఫార్మ్‌లో రమ్మనమనండి. ఇప్పుడు మీ దగ్గర ఉన్న సమాచారం ఇవ్వండి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం హౌజింగ్ బోర్డు అటానమస్ బాడీ. దానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బేమి ఉండదు. వారు హడ్కో వంటి ఇతర బ్యాంకుల నుండి లోన్స్ తీసుకుని వచ్చి, వాటితో ఎక్కడ అవసరం ఉంటే, అక్కడ ల్యాండ్ అక్వయిర్ చేసి, ఇళ్లను కట్టిస్తారు. అయితే గౌ.సభ్యులు మాట్లాడుతూ, బోర్డుకు ఎంత ఖర్చు అవుతున్నదీ, కార్లు బాగా దుర్వినియోగం అవుతున్నాయని అని అన్నారు. దానికిగాను వారు వేరే ఫార్మ్‌లో అడిగితే చెపుతాను. అయినా ప్రస్తుతం నా దగ్గర ఉన్న సమాచారం చెపుతాను. 2002-03 బోర్డు ఖర్చు పెట్టిన మొత్తంలో 0.18 శాతం మాత్రమే వాహనాల కొరకు ఖర్చు పెట్టారు. 2003-04 లో 0.11 శాతం, 2004-05లో 0.12 శాతం వాహనాల కొరకు ఖర్చు పెట్టారు. అంటే హౌజింగ్ బోర్డులో అవుతున్న ఖర్చులో 0.12 శాతం మాత్రమే వాహనాల కొరకు ఖర్చు పెట్టారు.

మిస్టర్ స్పీకర్ : హౌజింగ్ బోర్డుది చెపుతున్నారా, కార్పోరేషన్‌ది చెపుతున్నారా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : హౌజింగ్ బోర్డుదే చెపుతున్నాను. ఇక్కడ కార్లు దుర్వినియోగం చేసినట్లుగా నా దగ్గర ఎటువంటి సమాచారం లేదు. అందుకని గౌ.సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు) : సార్, లిస్టెడ్ అయిన క్వశ్చన్స్‌లో హౌజింగ్ కార్పోరేషన్‌కు సంబంధించిన ప్రశ్న ఉంది. మరి ఇప్పుడు చెపుతున్నది హౌజింగ్ బోర్డుదా లేక కార్పోరేషన్‌దా?

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న హౌజింగ్ కార్పోరేషన్‌కు సంబంధించినది అయినా, సభ్యులు బోర్డు గురించి అడిగారు. మంత్రిగారు దానికి సంబంధించిన సమాచారం చెప్పారు.

శ్రీ వట్టి వసంతకుమార్ (ఉంగుటూరు) : సార్, మంత్రిగారు శాతాల్లో లెక్కలు చెప్పారు. అలా కాకుండా దయచేసి, బోర్డుకు అయిన ఖర్చు మొత్తం ఎంత, అందులో కార్ల వినియోగం కొరకు ఖర్చు పెడుతున్నదీ ఎంత అనే దానిని రూపాయల్లో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ : 2002-03 సంవత్సరంలో బోర్డు రూ. 46 కోట్ల 1 లక్షల రూ.లను ఖర్చు పెట్టారు. అందులో వాహనాల నిమిత్తం ఖర్చు పెట్టింది 8 లక్షల 55 వేల రూ.లు. 2003-04లో 133 కోట్ల 75 లక్షలు ఖర్చు అయితే, అందులో టి.ఎ.డి.ఏ. కింద 14 లక్షల 24 వేల రూ.లు అంటే 0.11 శాతం ఖర్చు పెట్టారు. 2004-05లో 107 కోట్ల 82 లక్షల రూ.లు బోర్డుకు ఖర్చు అయితే అందులో రూ.12 లక్షల 81 వేలు టిఎడిఏల కింద ఖర్చు పెట్టారు. 2002-03లో 46 కోట్లు ఖర్చు అయితే అందులో 18 లక్షల 50 వేల రూ.ల వెహికల్స్ గురించి ఖర్చు పెట్టారు.

శ్రీ టి. వెంకట్రావు అధ్యక్షా గౌ.మంత్రిగారు బడ్జెట్ అంకెలు మాత్రమే చెపుతున్నారు. కాని మా క్వశ్చన్ హౌజింగ్ బోర్డుకు సంబందించినది అయినా, జరిగిన కార్ల దుర్వినియోగంలో ప్రభుత్వ అధికారుల ప్రమేయం ఉన్న మాట వాస్తవము. బడ్జెట్ అలొకేషన్ ఎంత, ఎంత ఖర్చు పెట్టారన్నది కాదు, వారు ఎందుకు నెలకు 5250 కి.మీ. తిరిగారు, ఏ పని కోసం తిరిగారు? దానికి సమాధానం చెప్పమనండి. దానికి సూటిగా సమాధానం చెప్పకుండా బడ్జెట్‌లోని అంకెలను పర్సేంటేజ్‌లో చెప్పి సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. నేను మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను--అధికారులు దుర్వినియోగం చేశారా లేదా, దానికి సంబంధించిన రికార్డులున్నాయా, లాగ్ బుక్స్ ఉన్నాయా లేదా మీ ద్వారా అడుగుతున్నా.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన విషయాలు --ఏ యే వెహికల్స్ కొన్నారు, ఎక్కడ తిరిగారు, లాగ్ బుక్ ఉందా లేదా, అద్దెకు ఎన్ని వాహనాలు తీసుకున్నారు, స్వంతానికి ఎన్ని వెహికల్స్ వాడారు, వాటి నిర్వహణకు ఎంత ఖర్చు అయింది, ఫ్యూయల్‌కు ఎంత ఖర్చు అయింది మొదలైన ప్రశ్నలు అడిగారు. వారు అడిగిన ప్రశ్నలో అది లేదు. అయితే నేను తప్పకుండా వాటిని ఎగ్జామిన్ చేయిస్తాను.

## జాతీయ నదీకాలుష్య నియంత్రణ పథకం

ప్రశ్న నెం. 62(2469)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) - గౌ. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) మన రాష్ట్రంలోని గోదావరి నదీ పరీవాహక ప్రదేశాలలో జాతీయ నదీ కాలుష్య నియంత్రణా పథకం పనులను 9 సంవత్సరాల క్రితమే ప్రారంభించినప్పటికీ, ఇంతవరకు పూర్తి చేయని విషయం వాస్తవమేనా?
(ఆ)సదరు పనులకు నిధులను మంజూరు చేసిన విషయం కూడా వాస్తవమేనా?
(ఇ)అయితే, ప్రతిపాదించిన పనులు ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

(అ)అవునండీ
(ఆ)అవునండీ. నిధులలో కొంత భాగాన్ని రాజమండ్రికి విడుదల చేయవలసి ఉంది.
(ఇ)30-11-2005లోగా పూర్తి చేయడమవుతుంది.
ఉ. 8.50

మిస్టర్ స్పీకర్ః సభ్యులందరికీ తెలియచేస్తున్నాను. సెల్‌ఫోన్స్ ఆపుచెయ్యండి.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. 1985లో గంగా యాక్షన్ ప్లాన్ వచ్చింది. గోదావరి మీద పొల్యూషన్ కంట్రోల్ చెయ్యడానికి, మిగతా నదుల మీద కూడా చెయ్యడానికి యాక్షన్ ప్లాన్‌ను 9 సంవత్సరాల క్రితం ప్రారంభించారు. ఇంత కాలమయినా గోదావరి మీద పొల్యూషన్ కంట్రోల్ చెయ్యడం జరగలేదు. మునిసిపల్ వేస్టేజ్, ఇండస్ట్రీస్, గ్రామపంచాయతీల నుంచి వచ్చే వేస్టేజ్‌ని గోదావరిలో డంప్ చెయ్యడం వల్ల మా ప్రాంత ప్రజలు, పశువులు జబ్బులకు గురి కావడం జరుగుతోంది. దేశవ్యాప్తంగా చూస్తే, తమిళనాడులో ప్రభుత్వం పోయిన సారి రు. 300 కోట్ల అడిషినల్ ఎలొకేషన్ అడిగింది. మనం ఎంత అడిషినల్ ఎలొకేషన్ అడిగాము? సెంట్రల్ గవర్నమెంట్‌ను ఇంకా ఎంత అడిగాము? వరంగల్ జిల్లాలొ కమలాపూర్ పేపర్ మిల్లు వేస్టేజి డైరెక్ట్‌గా గోదావరిలో డంప్ చేస్తారు. మెట్‌పల్లిలో గోదావరి నది పోతుంది. వేములకుర్తి, ఎద్దండి, దర్బ వంటి గ్రామాలలోని వేస్ట్ కలుస్తోంది. ప్రజలు సఫర్ అవుతున్నారు. ఇక్కడ నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి క్రింద వరకు తెచ్చి, ప్రారంభించి, వెంటనే టేకప్ చేస్తారా? దీని మీద ఎంత డబ్బు ఎలోకేట్ చేస్తారు? ఇండస్ట్రీస్ వల్ల పొల్యూషన్ వస్తోంది. ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ బి. కృష్ణార్జున చౌదరి (ఆలమూరు): అధ్యక్షా, మునిసిపాలిటీల పరిధిలో మురుగు నీరు పంట కాలువలలోకి కలుస్తోంది. మా ప్రాంతంలో మండపేట మునిసిపాలిటీలో మురికి నీరు 2500 ఎకరాలలో, రామచంద్ర కాలువలో 6,300 ఎకరాలలొ, మరొక దానిలో 2,003 ఎకరాలలో మురికి నీరు కలవడం వల్ల రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. సుమారుగా ఒక పంటకు కోటి రూపాయల నష్టం వస్తోంది. పశువులు కూడా ఇబ్బంది పడుతున్నాయి. వాటికి జబ్బులు వస్తున్నాయి. మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మురుగు నీరు పంట కాలువలలో కలవ కుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కోనేరు రంగారావుః రాములు గారు వేసిన ప్రశ్నకు సమాధానం – ఈ గోదావరి పరివాహక ప్రాంతాలలో మంచిర్యాల, రామగుండం, భద్రాచలం, రాజమండ్రిలలో మురుగు నీరు గోదావరిలో కలుస్తోంది కనుక నివారణకు కేంద్ర ప్రభుత్వం మాకు రు. 52 కోట్లు గ్రాంటును మంజూరు చేసింది. కొంత కాలం అయిన తరువాత 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, 50 శాతం కేంద్రం ఇస్తుందని చెప్పారు. కొంత కాలం అయిన తరువాత మేము 100 శాతం గ్రాంటు ఇస్తాము, పూర్తి చెయ్యాలని చెప్పడం జరిగింది. వారు నిధులను విడుదల చేశారు. మంచిర్యాల, భద్రాచలంలలో రెండు ప్లాంట్స్ తయారయినాయి. దీని ఉద్దేశం ఏమంటే లో కాస్ట్ హౌసింగ్, ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ అన్నిటిని తయారు చేసి, కాలుష్య నివారణకు అన్ని పట్టణాలలో చర్యలు తీసుకోడానికి ఏర్పాటు చెయ్యడం జరిగింది. రామగుండం వద్ద సింగరేణి కాలరీస్ వారు కొంచెం అభ్యంతరం పెట్టడం వల్ల కొంత ఇబ్బంది వచ్చింది. చాలా వరకూ పూర్తయింది. రాజమండ్రిలో కూడా పూర్తి కావచ్చింది. అక్కడ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పూర్తి చేస్తున్నాము. త్వరగానే అవుతుందని రాములు గారికి మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇతరులు అడిగారు. ఇతర కాలువల మీద అడిగారు కనుక సెపరేట్ ప్రశ్న వేస్తే చెబుతాము.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః అధ్యక్షా, గంగా యాక్షన్ ప్లాన్‌లో భాగంగా దేశంలో గల నదులలో నీరు కాలుష్యం అవుతోంది కనుక ప్రధాన నదులు కూడా శుభ్రంగా పెట్టాలి. కాలుష్య నివారణకు సెంట్రల్ గవర్నమెంట్ యాక్షన్ ప్లాన్ తయారు చేసింది. గోదావరికి తయారయింది. కృష్ణకు కూడా తయారు చేశారు. కృష్ణ, తుంగభద్రలకు సంబంధించి పట్టణాలలో మురుగునీరు కాలువలకు చేరుతోంది. ఇప్పుడు గోదావరి నది యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి వివరాలు చెబుతున్నారు. కృష్ణకు సంబంధించి కూడా అటువంటి యాక్షన్ ప్లాన్ తయారు అయిందా? మంజూరయిందా? ఏ స్టేజిలో ఉంది?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, ఎన్.ఆర్.పి.సి ప్రాజెక్టు క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కృష్ణ క్లియరెన్స్ కోసం రు. 390 కోట్లు మంజూరు చేశారు. అది మంత్రిగారికి తెలిసే ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు ఆల్‌రెడీ మంజూరయింది. డబ్బులు రిలీజ్ అయ్యాయి. ముఖ్యంగా మా నియోజక వర్గంలో ఉప్పల్, ఘట్‌కేసర్‌లో, నల్గొండలలో పరిశ్రమల వల్ల మురుగు నీరు

వల్ల గ్రామీణ ప్రాంతాలలో త్రాగడానికి నీరు లేని భయంకరమైన పరిస్థితి ఏర్పడింది. దీని మీద ప్రధాన మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తే, డబ్బు మంజూరు చేశారు. కనుక ఒకసారి రెవ్యూ చెయ్యండి. వర్క్ కంప్లీట్ అయ్యేట్లు చెయ్యాలి. లేకపోతే ఏదో ఒక పేచీ పెడతారు. పది రోజుల తరువాత ఇంకా స్టేట్ గవర్నమెంట్ ఎక్కువ పెట్టాలి అనే పద్ధతిలో అంటారు. ఆ ప్రమాదం ఉంది. త్వరగా ఇంప్లిమెంట్ అయ్యేట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గ్రాంట్ల ప్రాబ్లమ్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇంప్లిమెంటేషన్‌కు ఏం చర్యలు తీసుకుంటారా? ప్రాజెక్ట్ ఎక్స్‌ప్యాన్షన్‌కు స్కోప్ ఉందా? ఆలోచించాలి.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, నా ప్రశ్నకు ఎగ్జాక్ట్‌గా రిప్లయ్ రాలేదు. మెట్‌పల్లిలో, వేముల పర్తి, దర్బ మొదలైన ప్రాంతాలలో పొల్యూషన్ వల్ల ఎఫెక్ట్ అవుతోంది. కమలాపురం పేపర్ మిల్లు చెత్త డంప్ అవుతోంది. ప్రైవేట్ ఇండస్ట్రీల నుంచి కూడా వారి పార్టిసిపేషన్ తీసుకుని, వారి నుండి కంట్రిబ్యూషన్ తీసుకుని, కంట్రోల్ చేస్తారా? అడిషినల్ ఫండ్స్‌కు కేంద్రం నుంచి అడుగుతారా? గోదావరికి సంబంధించి మెట్‌పల్లి నుంచి పొల్యూషన్ క్లియర్ చేస్తారా? ఎన్ని రోజులలో చేస్తారనేది స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఎన్ని రోజులలో పొల్యూషన్ ఫ్రీ చేస్తారు?

మిస్టర్ స్పీకర్ః వేరే ప్రశ్న వెయ్యండి.

శ్రీ బి. కృష్ణార్జున చౌదరిః 20 సంవత్సరాల నుంచి గల సమస్య.ఇరిగేషన్ వారు కానీ అర్బన్ డెవలప్‌మెంట్ వారు కానీ చర్య తీసుకోవాలి. సమస్య పరిష్కారం చేసే అవసరం ఉంది. దయచేసి చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః దేవేందర్ గౌడ్‌గారు అడిగారు. మూసీ నది మీద కాలుష్య నివారణకు రు. 350 కోట్లు శాంక్షన్ అయిన మాట వాస్తవం. గత ప్రభుత్వంలో ప్రారంభించారు. ప్రారంభించినా ప్రయోజనం లేక పూర్తిగా విఫలం అయింది. మళ్లీ రివైజ్ చేసి పథకం అమలు చెయ్యాలని నిర్ణయానికి వచ్చి, ఒకటి, రెండు సార్లు రెవ్యూ చెయ్యడం జరిగింది. ఇన్స్‌పెక్షన్ కూడా చేశాము. అధికారులతో, ప్రజా ప్రతినిధులతో మేము సమావేశమయ్యాము. వారు చెప్పినట్లుగా మళ్లీ రెవ్యూ చెయ్యాలని అనుకుంటున్నాము. త్వరలోనే పూర్తి చేస్తాము. గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు వేశారు. ఇతర కాలువల గురించి కూడా అడిగారు. నిజంగా ఇతర కాలువలలోను ఈ సమస్య ఉంది. విజయవాడలో అనేక ప్రాంతాలలో కాలుష్యం ఉంది. ప్రమాదంగానే ఉంది. మేము, డిపార్ట్‌మెంట్ ఆలోచిస్తున్నాము. ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టి , ఆ ప్రమాదం నుంచి కాపాడడానికి ఏ విధంగా చర్యలు తీసుకోవాలనేది ఆలోచిస్తున్నాము. వేరే ప్రశ్న వేస్తే దాని మీద వివరాలు చెబుతాను.
ఉ.9.00

శ్రీ ఎం .ఎ. గఫూర్: రు. 350 కోట్లు మూసీనది ప్రక్షాళనకే పరిమితమా? గౌరవ మంత్రిగారు ఒక విషయం తెలుసుకుంటే మంచిది. గోదావరి నది కాలుష్య నివారణ కోసం ప్రణాళిక తయారుచేసిన విధంగానే కృష్ణ, తుంగభద్ర నదుల ప్రారంభం నుండి చివరి వరకు ప్రణాళిక తయారయ్యింది. దాన్ని కేంద్రప్రభుత్వానికి పంపగా మంజూరు కూడా అయింది. దానిగురించి చెప్పమనండి.

శ్రీ కోనేరు రంగారావు : ఈ ప్రశ్న సపరేట్‌గా వేసినట్లయితే సమాచారం సేకరించి అందజేస్తాము. ఇది కేవలం గోదావరి పరీవాహక ప్రాంతంలో వున్న కాలుష్య నివారణకు సంబంధించిన ప్రశ్న. దానికి కావలసిన సమాచారం మా దగ్గర వుంది. మెట్‌పల్లికి గోదావరి నదిని ఏమైనా మళ్లించారా? రాములుగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఏ ప్రశ్న వేసినా వారు అంకితభావంతో మెట్‌పల్లికి సేవ చేయాలనే భావం కనబడుతుంది. అటువంటి మంచి ఎంఎల్ఏను ఎన్నుకున్నందుకు ప్రజలు ఆయనను అభినందించాలి.

శ్రీ సిహెచ్ బాబు రమేష్ (రంపచోడవరం): అధ్యక్షా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతానికి ఎన్ని నిధులు కేటాయించారో యిందులో తెలియజేయలేదు. ఐతే రాజమండ్రి ప్రాంతానికి కొన్ని నిధులను విడుదల చేయవలసి వున్నదని చెప్పడం జరిగింది. ఎంత మొత్తంలో నిధులను విడుదల చేయవలసి వున్నది? ఎప్పటివరకు విడుదల చేస్తారు?

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం): అధ్యక్షా, రాములు గారి ప్రశ్నకు సమాధానం రాలేదు. రామగుండం నుండి క్రింది ప్రాంతం వరకు వారు చెప్పారు కానీ ఎగువ ప్రాంతం గురించి చెప్పలేదు. ప్రభుత్వానికి ఎన్ని నిధులు వచ్చాయి? ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుండి వెళ్లే ముడిపదార్థం గోదావరిలో, వాగుల్లో కలుస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా? రాములుగారికి సరియగు పద్ధతిలో సమాధానం రాలేదు. అధ్యక్షా, నిర్మల్ ప్రాంతం, మీ ప్రాంతంలో కొంతభాగం కూడా కలుస్తుంది. ఆ పథకంలో ఈ భాగాన్ని కూడా యిన్క్లూడ్ చేస్తారా?

శ్రీ కోనేరు రంగారావు : రు. 52 కోట్లు కాలుష్య నివారణ పథకం కోసం మంజూరు కావడం జరిగింది. అంచనాల ప్రకారం ప్రాజెక్టు రిపోర్టులను తయారు చేసిన తరువాత రు. 32 కోట్లు సరిపోతుందని అనుకోవడం, దానికి గాను ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాజమండ్రి విషయంలో కొంత ఆలస్యం జరిగింది. నిధులు వున్నాయి, విడుదల చేస్తారు. ఈ ట్రీట్మెంట్ ప్లాంట్ను అన్ని ఛానల్స్ను ఒక చోటికి చేర్చి కట్టాలనే ఆలోచన చేయడం వల్ల ఆలస్యం అయింది. లో కాస్ట్ శానిటేషన్ అయిపోయింది. శానిటేషన్ కాంప్లెక్స్ కూడా అయిపోయింది. ట్రీట్మెంట్ ప్లాంట్ మాత్రమే ఆలస్యం అయింది. త్వరగానే అంటే 2005లోనే పూర్తి చేస్తాము. గౌరవసభ్యులు అడిగిన విషయంలో ఒక పథకం వుంది.

మిస్టర్ స్పీకర్: గోదావరి నది మీద సమగ్రంగా క్యాచ్మెంట్ ట్రీట్మెంట్ చేస్తున్నారా?

శ్రీ కోనేరు రంగారావు: ఆ కార్యక్రమానికి దాదాపు రు. 115 కోట్లు మంజూరయింది. ఈ పథకాలు తయారుచేశాము. కేంద్రం నిధులను విడుదల చేసినట్లయితే పథకం అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం .ఎ. గఫూర్: అధ్యక్షా, ఒక సజెషన్. ఇప్పుడు గోదావరి నదికి సంబంధించి ఒక ప్రశ్న వచ్చింది. మైనర్ డిటెయిల్స్ అడుగుతే తప్పుపట్టవచ్చు. నదీ జలాలను కాలుష్యం కాకుండా చూడడం కోసం దేశ వ్యాప్తంగా ప్రణాళికను కేంద్రప్రభుత్వం ప్రకటించింది. గ్రాంట్ యిస్తామన్నారు. గోదావరి మీద యిప్పుడు చర్చ జరుగుతోంది. కృష్ణా నదికి చేసిన ప్రణాళిక ఏ దశలో వుంది? గోదావరి నది కంటే కృష్ణా నదిలో కాలుష్యం ఎక్కువ వుంది. నగరవాసులు అదే నీరు త్రాగుతున్నారు. దాన్ని పర్స్యూ చేస్తారా?

శ్రీ కోనేరు రంగారావు: గోదావరికి సంబంధించిన పథకాన్ని ప్రారంభించి అమలుజరుపుతున్నాము. ఇది గత ప్రభుత్వంలోనే మంజూరయింది. అమలు కొంచెం ఆలస్యం అయింది. పూర్తి చేయాలని అనుకుంటున్నాము. కాలుష్యం అనేది ప్రమాదకరమైంది కాబట్టి రెండవ దశలో కృష్ణా నది పథకానికి కూడా మేము కావలసిన నిధులను సమీకరించి ప్రారంభిస్తాము. పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాము.

## శ్రీశైలంలోని సుండిపెంట వద్దగల ప్రభుత్వ క్వార్టర్ల కేటాయింపు

ప్రశ్న నెం.63 (2084)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు) – గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) సుండిపెంట ( శ్రీశైలం ) వద్దగల క్వార్టర్లను అక్కడ నివసిస్తున్న ఉద్యోగులకు పుస్తకం విలువపై యిచ్చేందుక ప్రభుత్వం వద్ద ఏదయినా ప్రతిపాదన వుందా?
(ఆ) అయితే ఆవివరాలు ఏమిటి?

**భారీ సాగునీటి శాఖామంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య): అధ్యక్షా,**

(అ) లేదండీ.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, ఇది చాలా యింపోర్టెంట్ యిస్యూ. గతంలో కూడా దీనిగురించి మాట్లాడడం జరిగింది. కొన్ని కోట్ల రూపాయల విలువగల ప్రభుత్వ భూములు నిరుపయోగంగా వున్న విషయం మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. సుండిపెంటలో ఎన్ని వేల క్వార్టర్స్ వున్నాయి? ఎన్ని ఆక్యుపై చేశారు? ఎన్ని నివాసయోగ్యంగా వున్నాయి? ఎన్ని శిధిలావస్థలో వున్నాయి? సుండిపెంటలో 20 వేల పైబడిన జనసంఖ్య వుంది. అక్కడ సివిల్ అడ్మినిస్ట్రేషన్ లేదు. అక్కడి ప్రజలు నానా యిబ్బందులకు గురియగుచున్నారు. అక్కడ లోకల్ బాడీ వ్యవస్థ లేదు. గ్రామపంచాయత్ లేదు. లోకల్ ఎంఎల్ఏకు అక్కడి వారు ఓటు వేస్తారు. వారు తమ అవసరాల కోసం యస్ఇల మీద డిపెండ్ అవుతారు. యస్ఇలు వస్తూ, పోతూ వుండడం వల్ల డెవలప్మెంట్ కుంటుపడుతోంది. అక్కడ స్పెషల్ ఆఫీసర్ను వేస్తారా, లేక ఎన్నికలు జరుపుతారా? అక్కడి రిటైర్డ్ ఆఫీసర్స్ అయితేనేమి, అక్కడి ప్రజలు అయితేనేమి బుక్ వేల్యూకి అమ్మితే కొంటారు. కోట్లాది రూపాయల విలువగల ఆస్థులు పిక్చర్లోకి రావడమే కాకుండా ప్రభుత్వానికి లాభం చేకూరుతుంది. మీరు ఆలోచిస్తారా?

శ్రీ పి. వెంకటరెడ్డి (మునుగోడు): అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్కు సంబంధించిన క్వార్టర్స్ కూడా వున్నాయి. అందులో రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అవకాశం కల్పించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, సుండిపెంటలో 2410 క్వార్టర్స్ , యల్యఫ్సి కాలనీ దోమలపెంటలో 503 క్వార్టర్స్ మొత్తం 2913 క్వార్టర్స్ వున్నాయి. దీనిలో యిరిగేషన్ డిపార్ట్మెంట్ క్రింద 945, 283, ఎపియస్ఇబి క్రింద 183,84, అదర్ డిపార్ట్మెంట్స్ క్రింద 428, 49, డ్యామేజ్డ్ 212 మొత్తం 2913లో 1087 క్వార్టర్స్ సర్ప్లస్గా డిక్లేర్ చేయబడ్డాయి. ప్రతి సంవత్సరం 500 మంది రిటైర్ అవుతూ వున్నప్పుడు వారు కూడా క్వార్టర్స్ను ఖాళీ చేయకుండా వున్నారు. గతంలో 2001లో ఒక కమిటీ వేశారు. ఇందులో ఛీఫ్ ఇంజనీర్, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఛైర్మన్. జాయింట్ కలెక్టర్ కర్నూల్, జాయింట్ కలెక్టర్ మహబూబ్నగర్ సభ్యులు . డెప్యూటీ ఇ యన్ సి, అడ్మినిస్ట్రేషన్ ఒక మెంబర్. సూపరింటెండింగ్ ఇంజనీర్, డ్యామ్ మెయిన్టెనెన్స్ సెల్, శ్రీశైలం కన్వీనర్ గా ఒక కమిటీ వేశారు. రిటైర్ అయిన వారు ఆక్యుపేషన్లో వుండడానికి సంబంధించి, సర్ప్లస్ క్వార్టర్స్ను రెంటల్స్కా, మరే విధంగా యివ్వాలనేదానికి సంబంధించి ఈ కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీ యింతవరకు రిపోర్ట్ యివ్వలేదు. నేను మార్చ్ పదిలోగా వారి రికమండేషన్స్ యివ్వవలసిందిగా చెప్పాను. రిపోర్ట్ వచ్చాక ఎలాట్మెంట్స్ విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది. గ్రామ పంచాయతీ అనేది లేనందున అభివృద్ధి కార్యక్రమాలు

కుంటుపడుతున్నాయని, మెయిన్‌టెనెన్స్ కూడా సరిగా లేదని మాట్లాడుతున్నారు. పంచాయతీ గాని, స్పెషల్ ఆఫీసర్‌ని గాని వేసే విషయం ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది.

ఉ. 9.10

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ 500 మంది రిటైర్డ్ ఆఫీసర్సు ఖాళీ చేయడం లేదన్నారు. ఖాళీ చేయడానికి ప్రెషర్ పెడుతున్నామన్నారు. ఖాళీ చేశాక అవి నిరుపయోగంగా ఉండి, వాటి కిటికీలు, వాకిళ్లు ఎత్తుకుపోతున్నారు. ఇది 10 సంవత్సరాల క్రితం అడిగిన ప్రశ్న. Government is a continuous process. గవర్నమెంటు త్వరగా నిర్ణయం తీసుకోవాలి. వాస్తవానికి అవి శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. అసాంఘిక శక్తులు చెడుపనులకు వాటిని ఉపయోగించుకుంటున్నారు. కాబట్టి వెంటనే చర్య తీసుకోండి . ఎస్ఆర్‌బిసి, ఎస్ఆర్ఎంసిల కింద అయితేనేమి, ఆత్మకూరులో వరదరాజ స్వామి ప్రాజెక్టు కింద నైతే నేమి చాలా క్వార్టర్సున్నాయి. వాటిని గాని, హాస్టల్సుని గాని ఉపయోగించుకోడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి కమిటీని వేసి ఈ బిల్డింగ్సును ఏ విధంగా ఉపయోగంలోకి తెస్తారో మంత్రి గారు తెలిపి, త్వరగా చర్య తీసుకుంటే కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తులను రక్షించుకోవడమే కాకుండా సరైన ఉపయోగం లోకి తీసుకురావాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు శ్రీశైలంలో క్వార్టర్సు గురించి చెబుతున్నారు. గ్రామ పంచాయతీ లేకపోవడం వల్ల కనీసం వాళ్లకు ఏ రకమైన పరిపాలన ఉందో కూడా తెలియని పరిస్థితి. కేంద్ర పాలిత ప్రాంతం లాగా ఉంది. నాగార్జున సాగరులో కూడా ఇదే పరిస్థితి ఉంది. పెద్దలు జానారెడ్డి గారు ఇక్కడ లేరు. అక్కడ గ్రామ పంచాయతీ లేదు. మునిసిపాలిటీ కూడా కాదు. అధికారులు పై వాళ్లే గాని కింది వాళ్లు లేనే లేరు. తల ఉంది గాని కింది భాగం లేదు. నేను మనవి చేసేది, ఈ ఆస్తులన్నీ ప్రాజెక్టు కట్టిన తర్వాత ప్రాజెక్టు క్యాంప్ ఆఫీసులు కట్టేక అన్యాక్రాంతం అవుతున్నాయి. మనకు కావలసిన ఉపయోగం లోకి రావడం లేదు. ఈ కోవలోనే ఉంది నాగార్జున సాగరు కూడా. నాగార్జున సాగరుకు సంబంధించి గౌ.రాజశేఖర రెడ్డి గారు 'పల్లెబాట' లో ఒక మాటన్నారు. అది కొంతవరకూ పరిష్కారం అయింది. రిటైర్డ్ ఉద్యోగులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు. వాళ్లను వేళ్ల మీద లెక్క పెట్టవచ్చు. మనం ఇచ్చిన గైడ్ లైన్సుకు అనుకూలంగా వచ్చే వాళ్లు వారు. వారి విషయం చూడండి. నేను కోరేది, మీరు కమిటీ వేశామంటున్నారు. రిపోర్టు రాలేదు. ఎప్పుడు వస్తుందో తెలియదు. అందుకని అందరు ఫ్లోర్ లీడర్సును పిలిచి, కమిటీని పిలవండి. పరిశీలించండి. ప్రజల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అర్హులైన వాళ్లు ఉండటానికి చూడండి. ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటి?

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మెట్‌పల్లి మొత్తం భూమిని ఎస్ఆర్ఎస్‌పి క్యాంప్ కాలనీలో సర్‌ప్లస్‌గా డిక్లేర్ చేశారు . మొదటి మునిసిపాలిటీగా మెట్‌పల్లిని ఇచ్చారు. దీనికి మునిసిపల్ భవనం లేదు. ముఖ్యమంత్రి గారు నగరబాటలో చెప్పారు. కోనేరు రంగారావు గారు చెప్పారు. సర్‌ప్లస్ ల్యాండులో మునిసిపాలిటీ భవనం కూడా వస్తుంది. కాబట్టి దయచేసి ఆ భవనం కొరకు 2 ఎకరాలు వెంటనే ఇస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ సమస్య చాలా రోజుల నుంచి ఉన్నప్పటికీ వివిధ ప్రాజెక్టుల కింద ఉన్న నివాస యోగ్యమైన క్వార్టర్సు గురించి రిటైర్ అయిన వాళ్లు కూడా ఆందోళన చెందుతున్నారు. రిటైర్ అయిన వాళ్లు అనాధలైజుడుగా ఉంటున్నారు. దీనిని పరిశీలించడానికి శ్రీశైలం విషయంలో ఒక కమిటీని వేశారు. కాని ఇది గత మూడున్నర సంవత్సరాలుగా కూర్చోలేదు. ఇది నా దృష్టికి రాగానే మార్చి నెలాఖరు లోగా రిపోర్టు తీసుకుని చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా అర్హులైన వారికి ఇచ్చి, ఆవేదన చెందుతున్న వారికి ఎలాట్ చేసి, రెంటల్ గానా లేక అవుట్‌రైట్ గానా అనేది కమిటీ చెప్పాలి కాబట్టి, వారి రిపోర్టు రాగానే చెబుతాను. అదే విధంగా నాగార్జున సాగరు ప్రాజెక్టు విషయంలో కూడా త్వరలో విచారణ చేయమంటున్నారు. వెంటనే అన్ని

ప్రాజెక్టుల కింద ఉన్న కాలనీల గురించి సమీక్షించి, తర్వాత ఫ్లోర్ లీడర్స్కు ఈ సమాచారం అందజేస్తాను. ఈ విషయంలో తుది నిర్ణయం అతి త్వరలో తీసుకుంటాము.

రాములు గారు ఎస్ఆర్ఎస్పి సర్ప్లస్ ల్యాండు ఉందని మునిసిపల్ భవనానికి రెండు ఎకరాల భూమి కావాలని అన్నారు. ఇది కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : నోముల నరసింహయ్య గారు చెప్పేరు. కోట్లాది రూపాయల ఆస్తి వేస్టు అవుతోంది. మూడున్నర సంవత్సరాలుగా కమిటీ సమావేశం కాలేదంటే ఎటువంటి పరిస్థితులున్నాయో ఆలోచించండి. కనుక మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, చాలా సింపుల్, ఈ సెషన్ పూర్తి అయ్యే లోపున ఒక నిర్ణయం తీసుకోండి . ఫరదర్గా డ్రాగ్ చేయకుండా, దీనికి ఫుల్ స్టాప్ పెట్టండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ మాట అంటారనే, నేను మార్చి లోగా నివేదిక తీసుకుని సమీక్షించి, నిర్ణయం తీసుకుంటామని చెప్పాను. నిర్ణయం గతంలో తీసుకోలేదు. నా దృష్టికి, ప్రభుత్వ దృష్టికి ఈ ప్రశ్న ద్వారానే వచ్చింది. అందుకే ఒక మాసం లోపున నిర్ణయం తీసుకుంటామని చెప్పాను.

మిస్టర్ స్పీకర్ : మీరు మార్చి అన్నారు. వారు సెషన్ లోపున అన్నారు. రెండూ ఒకటే.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అలాగే మిగతా కాలనీల విషయంలో కూడా సమీక్షించి, తర్వాత ఫ్లోర్ లీడర్సును పిలిచి ఇన్ఫర్మేషను ఇవ్వడమే కాకుండా వారి సలహాలు కూడా తీసుకుంటాను.

## బిందు సేద్య కార్యక్రమం

ప్రశ్న నెం. 64 (2484)

సర్వశ్రీ యనమల రామకృష్ణుడు (తుని), పి. కేశవ్ (ఉరవకొండ) , వి. నరేందర్ రెడ్డి(మహబూబాబాద్), పి. నారాయణస్వామి నాయుడు(భోగాపురం) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ప్రభుత్వం, డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమాన్ని చేపట్టిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, సాగులోకి తీసుకువచ్చిన ఎకరాల విస్తీర్ణం ఎంత?

**వ్యవసాయ శాఖా మంత్రి ( శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ) :**

అ. అవునండీ. ప్రభుత్వం 2003, నవంబరు నుంచి ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కింద డ్రిప్ ఇరిగేషన్ను చేపట్టింది. వీటికి అదనంగా, ప్రభుత్వం కొన్ని ఇతర కార్యక్రమాల కింద డ్రిప్ ఇరిగేషన్ను కూడా చేపట్టడమయింది.
ఆ. ఇప్పటి వరకు సాగులోకి తీసుకువచ్చిన ఎకరాల సంఖ్య 98,770.00 హెక్టార్లు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ ఇప్పటి వరకూ దాదాపు 98,770 హెక్టార్లకు డ్రిప్ ఇరిగేషను సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. దాదాపు రూ.1200 కోట్లతో తెలుగుదేశం హయాములో ఈ ఇరిగేషను ప్రాజెక్టు

కింద 2 లక్షల హెక్టార్లు తీసుకు రావాలని మొదలు పెట్టడం జరిగింది. అయితే ఇప్పటి వరకూ 98,770 హెక్టార్లు మాత్రమే చేశారని చెప్పారు. దీని బ్రేకప్ కావాలి. నవంబరు, 2003 నుంచి జులై 2003 వరకూ ఎంత వరకూ చేశారు? ఈ ప్రాజెక్టు వచ్చేక ఎన్ని హెక్టార్లకు డ్రిప్ ఇరిగేషను కింద ఫెసిలిటీ ప్రొవైడ్ చేశారు?

రెండవది, 90 శాతం సబ్సిడీ ఇస్తామని ఎలక్షన్సు ముందు ప్రామిస్ చేశారు. ఆ ప్రామిస్ ప్రకారం సబ్సిడీ ఇప్పుడు ఇస్తున్నారా?

మూడవది, వారి పార్టీకి సంబంధించిన ఒక ఎం.పి. గారి కంపెనీకి ఈ కార్యక్రమాన్ని అప్పజెప్పాలని ఈ కంపెనీని యాడ్ చేశారు. ఇది వాస్తవమా? ఆ కంపెనీ పేరు ఏమిటి? దాని అధినేత ఎవరు? ఈ టార్గెట్ ప్రకారం చేయాలనుకున్నపుడు 2004-05లో బడ్జెట్ ఎంత పెట్టారు? ఇప్పుడు 2005-06లో ఎంత బడ్జెట్ పెట్టారు? మిగిలిన టార్గెట్‌ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ప్రధానంగా వారు అడిగిన దానికి మంత్రి గారు సమాధానం ఇస్తే, క్లారిటీ వస్తుంది. దాని మీద ఫరదర్‌గా అడుగుతాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, డ్రిప్ ఇరిగేషను అనేది గత దశాబ్దం పైగా రాష్ట్రంలో అమలవుతోంది. మొత్తం నా సమాధానంలో చెప్పాను. 98,770 హెక్టార్సు ఇంత వరకూ డ్రిప్ ఇరిగేషను విస్తీర్ణంలోకి తీసుకువచ్చామని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగింది, గత ప్రభుత్వంలో 2.47 లక్షల హెక్టార్లలో ఈ ఎపిఎంఐ పథకం కిందకు తేవాలని రూ.1200 కోట్లతో ప్రారంభించడం జరిగింది. అందులో ఇంత వరకూ దాదాపు 19 వేల హెక్టార్లలో ఈ స్కీము కిందకు తీసుకురావడం జరిగింది.
ఉ 9 . 20

గౌరవసభ్యులు ఎన్నికల్లో 90 శాతం ఇస్తామని అన్నారు కదా, 50 శాతమే ఎందుకు ఇచ్చారని అడుగుతున్నారు . అనంతపూర్‌లో మాత్రం 66 శాతం, మిగిలిన చోట్ల 50 శాతం తో కొనసాగిస్తున్నాము . సబ్సిడీని పెంచవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కూడా కోరడం జరిగింది . వారు కూడా చాలా ఆనుకూలంగా స్పందించారు . బహుశా సోమవారం బడ్జెట్ ప్రెజెంటేషన్‌లో చాలా పెద్దఎత్తున డ్రిప్ ఇరిగేషన్‌కు, హార్టి కల్చర్‌కు కేటాయింపులు చేస్తామని శరద్‌పవార్‌గారు హామీ ఇచ్చారు . దానిని బేస్ చేసుకుని ఇక్కడ కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది . గౌరవసభ్యులు కొత్తగా ఏదో ఒక కంపెనీని చేర్చారని అన్నారు . ఒక కంపెనీ కాదు . కొత్తగా 7 కంపెనీలకు అవకాశం కల్పించడం జరిగింది . దీనిని రెండు సంవత్సరాలలో పూర్తిచేయాలని నిర్దేశించడం జరిగింది . గత సంవత్సరంలో కూడా 1 లక్ష హెక్టార్లు చేయాలని అనుకుని చేయలేకపోయారు . ఈ సంవత్సరం కూడా లక్ష హెక్టార్లు అనుకుంటే ఇప్పటివరకు 27 వేల హెక్టార్లు మాత్రమే చేయగలిగాము . దీనిని వేగవంతం చేయాలనే ఉద్దేశ్యంతో, రాష్ట్రంలో అన్ని హంగులు ఉన్నవాళ్లకు అవకాశం కల్పించి, క్వాలిటీ కూడా పెంచాలనే ఉద్దేశ్యంతో వాళ్లు రిప్రజెంట్ చేస్తే మిగిలిన 7 కంపెనిలకు కూడా ఇవ్వడం జరిగింది . అందులో గతంలో ఇచ్చిన కంపెనీ మీవాళ్లది, మిగిలిన 6 కూడా వారికి సంబంధించినవి అనే అంశాలకు వెళ్లడం లేదు . మిగిలిన కంపెనీలు తీసుకున్న ఉద్దేశ్యం ఈ స్కీం వేగవంతం చేయాలనే ఉద్దేశ్యంతోనే చేపట్టడం జరిగింది .

శ్రీ పి కేశవ్ : స్పీకర్ సర్, , మంత్రిగారు సమాధానం చెబుతూ, లక్ష్యం ఎంత పెట్టుకున్నాము, అమలు ఎంత అనేది చెప్పారు . కంపెనీలను ఎక్కువ సెలక్ట్ చేశామని అన్నారు . ఏ క్రైటీరియా మీద సెలక్ట్ చేశారు సభకు స్పష్టంగా చెప్పాలి . ఇదంతా చూస్తుంటే ఒకటి స్పష్టంగా అర్థం అవుతున్నది . మంత్రిగారు మాటలు చెప్పినంత స్పీడ్‌గా క్రింద అమలు

జరగడంలేదు అనేది స్పష్టంగా ఉంది . లక్ష హెక్టార్లలో ఇస్తామని చెప్పి ఇప్పుడు 20 శాతం కూడా ఎచీవ్ కాలేదంటే మాటలు ఎంత ఘనంగా ఉన్నా, చేతలు శూన్యంగా ఉన్నాయని అర్థం అవుతున్నది . ఫైనల్‌గా చూస్తే మైక్రో ఇరిగేషన్‌లో యూనిట్ కాస్ట్ ప్రధానం . ఈ రోజు ధరలు రెట్టింపు అయ్యాయని ఇదే మంత్రిగారు ఇక్కడ వున్నపుడు ఆ రోజు ప్రభుత్వం ధరలు ఫిక్స్ చేస్తే ఒక ప్రశ్న లేవనెత్తారు . ఓపెన్ మార్కెట్లో యూనిట్ కాస్ట్ దీనికంటే చాలా తక్కువగా ఉంది, ధరలు ఎక్కువ నిర్ణయించారు అన్నారు . అయినా, మార్చిలో ఫైనలైజ్ చేసిన ఫిగర్స్ 5, 6 నెలల్లోనే ఎందుకు రెట్టింపు చేశారు ? కాంపిటీషన్ పెరిగినపుడు ధరలు తగ్గాలి . స్థానిక కంపెనీలకు ఇవ్వడం, ప్రొడక్షన్ టెక్నాలజీ మారింది, దీనికి కాస్ట్ తగ్గాలి గానీ పెరిగింది . కంపెనీలు పెంచారు . ఆ రకంగా చూచినా తగ్గాలి . ఓపెన్ మార్కెట్లో ప్రైస్ తక్కువగా ఉందని వారు ఇక్కడ ఉన్నపుడు చెప్పారు కాబట్టి తగ్గించే చర్యలు ఎందుకు తీసుకోలేదు ? మూడవది ఇపుడు గవర్నమెంట్ ఇస్తున్న రేటుకు, ఓపెన్ మార్కెట్లో దొరుకుతున్న రేటుకు యూనిట్‌కు 50 శాతం తేడా ఉంది .కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కంపెనీలతో టై అప్ అయిన రేటు కట్టుకుంటూ, రైతులకు స్వేచ్ఛ ఇస్తే సగం ధరకే తీసుకుంటారు . రు 3 లకే మీటరు దొరుకుతుంది . ఎందుకు చెబుతున్నామంటే కంపెనీల ప్రాఫిట్, మైక్రో ఇరిగేషన్‌లో మెగా మోసంగా తయారయిందని రైతులు అభివర్ణిస్తున్నారు . స్పష్టంగా వాళ్లకు రెండు పైపులు దొరుకుతున్నాయి, రెండు ఐ ఎస్ ఐ మార్క్‌వే ఉంటున్నాయి . ప్రభుత్వం సరఫరా చేస్తే ఒక ధర వుంటుంది, వాళ్లు స్వంతగా వేసుకుంటే ఒక ధర ఉంటుంది . లాభం రాకపోవడానికి కూడా కారణం, ఈ గవర్నమెంట్ అధికారుల చుట్టూ తిరగలేక రైతులు 50 శాతం సబ్సిడీ వాళ్లు పెట్టుకుంటున్నారు . 50 పర్సంట్ రేటు పెంచి ప్రభుత్వం ఇస్తున్నారు కాబట్టి, దానివలన వారికి ఉపయోగం లేదు కాబట్టి మా పెట్టుబడి మేమే పెట్టుకుంటాము, మేమే ఓపెన్ మార్కెట్లో కొంటామని అంటున్నారు . ఇది ప్రభుత్వం కనీసం పరిశీలనలోకి తీసుకున్నట్లుగా కూడా లేదు కాబట్టి కనీసం 50 శాతం సబ్సిడీ రేటును ఒకసారి రెవ్యూ చేయండి, రేట్లు తగ్గించండి . దీంట్లో ఉన్న అవినీతి వాటాల ఖర్చు తగ్గిపోతే ఆటోమ్యాటిక్‌గా ఖర్చు తగ్గుతుంది . కొత్తగా చేయాల్సింది ఏమీ లేదు . కొత్తగా ఒక నిబంధన పెట్టారు . 25 శాతం స్ప్రింక్లర్ అంటున్నాము, 75 శాతం డ్రిప్ ఇరిగేషన్‌కు అంటున్నాము . మనక నేలల్లో ఒక సమస్య ఉంది , చాలా లిమిటెడ్‌గా వాటర్ ఉంటుంది . దానిని నమ్ముకుని పండ్ల తోటలు వేసుకునే పరిస్థితి లేదు . రెండవది డిప్‌లీటింగ్ వాటర్ లెవెల్, ఈ సంవత్సరం వాటర్ లెవెల్ ఉందని చెట్లు పెట్టుకుంటే వచ్చే సంవత్సరం నీరు ఉండకపోవచ్చు . ఈక్వల్ ప్రయారిటీ స్ప్రింక్లర్‌కు ఇస్తే బెటర్ మేనేజ్‌మెంట్ వస్తుంది కాబట్టి దయచేసి ఈ రెస్ట్రిక్షన్ తొలగించి, రైతులు డ్రిప్ అడిగితే డ్రిప్, స్ప్రింక్లర్ అడిగితే అదే ఇవ్వండి . ఈ ధరలు కంపెనీలకు బాగా గిట్టుబాటు అవుతుంది గానీ రైతులకు నష్టం వస్తుంది . దీనిపై మంత్రిగారు డీటెయిల్డ్‌గా సమాధానం చెప్పాలి . ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు చాలా గొప్పగా ఇచ్చారు . 90 శాతం సబ్సిడీ రాష్ట్రం మొత్తం ఇస్తామని , అన్ని పంటలకు ఇస్తున్నామని అన్నారు . ఇప్పుడు వర్షాభావ జిల్లాలకు పరిమితం చేస్తామని న్నారు . ఆ జిల్లాల్లో వర్షాభావ మండలాలకు పరిమితం చేస్తున్నామని అంటున్నారు . తరువాత ఒక జెట్రోఫాకు మాత్రమే 90 శాతం పరిమితం చేస్తామని అన్నారు . దాని ప్రస్తావన కూడా ఈ రోజు మనం వినకుండా పోయాము . దయచేసి వీటిపై మంత్రిగారు సూటిగా నేరుగా సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ వి . నరేందర్ రెడ్డి : అధ్యక్షా, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు మీద రైతులు ఎంతో ఆశపెట్టుకున్నారు . 2003, నవంబరు లోపల మొదటి ఫేజ్ ప్రారంభం అయింది . రు. 1157 కోట్లతో ప్రారంభమయిన ఈ కార్యక్రమం వాస్తవంగా మొదటిఫేజులోనే పెద్దఎత్తు చేపట్టాలి . కానీ ఆ రోజులలో కాంగ్రెస్‌పార్టీ వారు గ్రామ గ్రామానికి తిరుగుతూ మేము అధికారంలోకి వస్తున్నాము, మీరేమీ పెట్టుకోకండి, 90 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పడంతో, రైతులంతా కూడా సబ్సిడీ వస్తుందనే ఉద్దేశ్యంతో మొదటి ఫేజ్ చాలా వెనుకబడిపోయారు . వాస్తవ పరిస్థితి ఈనాడు చూస్తే, రైతాంగం ఎంత మోసపోయింది అంటే 50 శాతం సబ్సిడీ విషయం ఏమోగానీ, 25 శాతం రేటు పెరిగింది . ఈ విధంగా రైతాంగం అనేకవిధాలుగా నష్టపోవడం జరిగింది . చెప్పింది ఒకటి, చేసింది ఒకటి . మంత్రిగారు బయో డీజీల్ ప్లాంట్స్‌కు 90 శాతం

ఇస్తామని పోయినసారి అన్నారు . బయో డీజిల్ చిన్నరైతు ఎవరయినా పెట్టుకున్నారా ? ఎక్కడయినా జరిగిందా ? ఈ 90 శాతం కార్పొరేట్ సెక్టారుకు ఇద్దామనే ఉద్దేశ్యంతో మంత్రిగారు చేస్తున్నారు . కనీసం చిన్న రైతులకయినా 90 శాతం సబ్సిడ ఇస్తే స్కీము మంచి ఫలితాన్ని ఇస్తుంది . మన రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి, సెంట్రల్ గవర్నమెంట్‌కు ఇంప్రెస్ అయి, ఆనాడు వున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో టాస్క్‌ఫోర్స్ వేసి దేశంలోనే మార్గ దర్శకంగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీము చేపట్టడం జరిగింది . కానీ ఈనాడు పక్కదారి పడుతున్నది . రైతులు స్వంత డబ్బులతో చేసుకున్నా కూడా ఇంతకంటే తక్కువ డబ్బులతో అయే పరిస్థితి ఉంది కాబట్టి దయచేసి ప్రభుత్వం దీనిపై స్పష్టమైన హామీ ఇచ్చి రైతాంగానికి 90 సబ్సిడీతో చేయూత ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ పి. నారాయణ స్వామి నాయుడు : అధ్యక్షా, వ్యవసాయమే దైవ సాయంగా మన పెద్దలు తరతరాలుగా అనుకున్న పరిస్థితుల దృష్ట్యా రైతలకు ఉన్నంతవరకు పంటలు, ఫలసాయాల పట్ల రైతులకు ఉన్న అవగాహన, ఆలోచనతో ఈనాడు మైక్రో ఇరిగేషన్ పేరుతో గత ప్రభుత్వంలో రు . 1900 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టారు . అంతేకాకుండా మేము అప్పట్లో 7 కంపెనీలను సెలక్ట్‌చేసి నాణ్యత కల పరికరాల కోసం సెలక్ట్ చేశాము .

ఉ.9.30

కాని ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే, 7 కంపెనీలను మాత్రమే సెలక్ట్ చేసామని అంటున్నారు. ఆ కంపెనీల పేర్లను చెప్పాలి. అంతే కాకుండా 12 శాతం మాత్రమే లక్ష్యాన్ని సాధించామని అన్నారు. మిగిలిన లక్ష్యాలను ఎప్పటిలోగా సాధిస్తారు ? జాప్యం జరగడానికి గల కారణాలేమిటి ? అధికారుల బాధ్యత ఎంత ? బాంకుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోయే అవకాశం వుంది కాబట్టి, దానిపై తగు శ్రద్ధ వహించి సంబంధిత అధికారులతో సమీక్షించి, ఖచ్చితమైన చర్యలు తీసుకునేలా ఆదేశిస్తారా ?

గత ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అమర్చడానికి హెక్టారుకు రు.40,000 గా నిర్ణయించి, అనంతరం రు.65,870 గా మాత్రమే సవరించింది. దీనికి ప్రస్తుత ప్రభుత్వం 20 శాతం మాత్రమే చేపట్టారు. అట్లాగే రు.78,728 లకు పెంచారు. మండలాలలో వున్న ఉద్యోగులను నియమించి, వారికి మంచి నాణ్యత గల పరికరాలను సరఫరా చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, ఈ 9 మాసాలలో ఈ పథకం మంత్రిగారు చెప్పినట్లుగా క్రింది స్థాయిలో అమలు జరగడం లేదు. నేను మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. మేము అధికారంలో వుండేటపుడు 50 శాతం సబ్సిడీతో ఇస్తామని చెప్పాము. అయితే ఆ రోజు వారు 90 శాతం సబ్సిడీ కావాలని ఈ సభలోనే అడిగారు. మీరు 90 శాతం సబ్సిడీతో ఇస్తామని అన్నారు కాని ఈ రోజు ఇవ్వడం లేదు. గతంలో మేము 50 శాతం సబ్సిడీ ఇచ్చినప్పుడు వున్న రేట్ల కంటే కూడా ఈ రోజు 20, 25 శాతం రేట్లు పెరిగాయి. ఇంతకు ముందు మీరు చెప్పినట్లుగా 90 శాతం సబ్సిడీ ఇస్తారా లేదా అనేది ఒకటి. ఈ పథకం ఎక్కువగా బ్యాంకుల మీద ఆధారపడి వున్నది. వీరి విధానాల వల్ల బ్యాంకర్లు ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి లేదు. క్రింది స్థాయిలో ఈ పథకం విఫలం అవుతోంది. ఈ పథకం క్రింద, 7 జిల్లాలలో వర్షాభావం వున్న మండలాలలోనే, అదీ బయో డీజిల్ ప్లాంటేషన్‌కు మాత్రమే 90 శాతం ఇస్తామని అన్నారు. ఆ విధంగా కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ ఈ పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, నేను తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. డ్రిప్ ఇరిగేషన్ ఎన్ని మండలాలలో టేకప్ చేసారు, ఎన్ని జిల్లాలలో ఏ ఏ ప్రాంతాలకు దీనిని విస్తరించారు ? మెట్ట ప్రాంతాలకు, గిరిజన రైతాంగం వున్న

ప్రాంతాలకు ఈ పథకాన్ని విస్తరిస్తున్నారా లేదా ? వర్షపాతం తక్కువగా వున్న మెట్ట ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే పద్ధతిలో, గిరిజన ప్రాంతాలలో పూర్తి సబ్సిడీతో ఇస్తున్నారా లేదా అనేది చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, కరువు ప్రాంతాలలో, ముఖ్యంగా వర్షాభావ ప్రాంతాలలో నీరు తక్కువ అందుబాటులో వుండే ప్రాంతాలలో డ్రిప్ ఇరిగేషన్ రైతులకు ఎంతో మేలు చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో 1995 నుంచి 2004 వరకూ కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన గ్రాంట్ ఈ డ్రిప్ ఇరిగేషన్ పై ఎంత, దానికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన మ్యాచింగ్ గ్రాంట్ ఎంత, ఎంత ఖర్చయింది అనే వివరాలు తెలుపాల్సిందిగా నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

వాస్తవంగా గతంలో కేంద్ర ప్రభుత్వమే 90 శాతం సబ్సిడీతో ఈ డ్రిప్ ఇరిగేషన్ క్రింద రైతులకు డబ్బు అందుబాటులో వుంచేది. కాని ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, 90 శాతం సబ్సిడీని 50 శాతానికి తగ్గించడం జరిగింది. ఎస్.సి./ఎస్.టి. రైతులకు,50 శాతం, సామాన్య రైతులకు 30 శాతం సబ్సిడీ ఇచ్చేటట్లుగా వారు ఈ పథకాన్ని మార్చడం జరిగింది. ఆ తరువాత డ్రిప్ ఇరిగేషన్ పూర్తిగా కుంటు పడిందని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అయినా కాని మన ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం 50, 30 శాతం సబ్సిడీ ఇచ్చినా కూడా రాష్ట్రంలో వుండే రైతాంగానికి ఏ మాత్రం తక్కువ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదనంగా ఇచ్చి, అదే 90 శాతం సబ్సిడీని రైతులకు అందజేయడం జరిగింది.

కాని మన రాష్ట్రంలో ఆ కార్యక్రమం అమలు జరగలేదు. ఇప్పటికైనా బయోడీజిల్‌కు మాత్రం 90 శాతం సబ్సిడీని ఇస్తామని ఈ ప్రభుత్వం ప్రకటించింది. దయ వుంచి బయో డీజిల్‌కు 90 శాతం, హార్టీ కల్చర్‌కు 50 శాతం ఇస్తామని అన్నారు. బయో డీజిల్ క్రాప్స్‌నూ, హార్టీ కల్చర్ క్రాప్స్‌నూ డిఫరెన్షియేట్ చేయకుండా రెండింటికీ 90 శాతం సబ్సిడీని ఇవ్వవలసిన అవసరం వుంది. ఎందుకంటే రైతాంగం పూర్తిగా చితికిపోయి వుంది. వ్యవసాయం చాలా గడ్డు పరిస్థితులలో నడుస్తోంది కాబట్టి రైతాంగాన్ని ఆదుకోవడానికి 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను.

గ తంలో వుండే ప్రభుత్వం కొన్ని కంపెనీలకు డ్రిప్ ఇరిగేషన్‌ను అప్పజెప్పడం జరిగింది. మనం ఆనాడు అటు వైపు కూర్చునప్పుడు పెద్దఎత్తున దానిపై నిరసన వ్యక్తం చేయడం కూడా జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా కంపెనీలను కూడా చేర్చడం జరిగింది. గతంలో ఒక ఎకరం మామిడి తోటకు డ్రిప్ వేసుకోవాలంటే రైతుకు రు.13000 అయ్యేది, ఈ విధంగా కంపెనీలకు బాధ్యత ఇవ్వడం వల్ల ఆ వ్యయం రు.26000 లకు పెరిగింది. అంటే డబుల్ చేసారు. ఈ పరిస్థితులలో రైతులకు 50 శాతం సబ్సిడీ ఇచ్చినా రైతులకు ఏ మాత్రం లాభం లేదు. కంపెనీల జోలికి పోకుండా రైతులే మార్కెట్‌లోకి పోయి స్వయంగా డ్రిప్ కొనుక్కుని పెట్టుకుంటే రైతుకు లాభం కలుగుతుంది. అప్పుడు మీరు ఇచ్చే 50 శాతం సబ్సిడీ కూడా ఉపయోగపడుతుంది. ఈ విధంగా కంపెనీలకు ఇవ్వడం వల్ల డ్రిప్ ఇరిగేషన్ మెయిన్‌టెయిన్ చేయడానికి ఉపయోగకరంగా వుంటుందనే మాటను ప్రభుత్వం చెబుతోంది. అయితే ఇందులో మెయిన్టెనెన్స్ ఏమీ లేదు. ఎప్పుడో 3 మాసాలకో, 6 మాసాలకో యాసిడ్‌తో పైపులను కడిగితే చాలు. అందువల్ల రైతులు అతి తక్కువ ఖర్చుతో దీనిని మెయిన్టెయిన్ చేసుకోవడానికి అవకాశం వుంది కనుక కంపెనీలను పూర్తిగా తీసివేసి, రైతుకు నేరుగా డ్రిప్ వేసుకునేలాగ, ఆ ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతుకే చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఎ.పి.ఎం.ఐ.పి. 2003 నవంబరులో వచ్చిన తరువాత, ఆ సంవత్సరం 42000 హెక్టార్లలో ఈ కార్యక్రమం జరిగింది. అందులో 85 శాతం డ్రిప్ ఇరిగేషన్ వేయాలని, 15 శాతం స్ప్రింక్లర్ ఇరిగేషన్ వేయాలని నిర్దేశించారు. కాని అక్కడ అమలులో మాత్రం 6,500 హెక్టార్లలో మాత్రమే డ్రిప్ ఇరిగేషన్, 35,790 హెక్టార్లలో స్ప్రింక్లర్ ఇరిగేషన్ జరిగింది. మళ్లీ మేము రెవ్యూ చేసాము. ఫస్ట్ టైమ్ ఆ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు కాబట్టి రైతుల నుంచి ఏది డిమాండ్

వస్తే అది ఇచ్చారని అనుకున్నా కాని, పూర్తిగా ఎక్స్‌పర్ట్‌ల నుంచి ఒపీనియన్ తీసుకున్నపుడు, మామూలుగా నీటితో సాగు చేయాలంటే, వాటర్ ఎఫీషియన్సీ కేవలం 10 శాతం మాత్రమే వుంది.

స్ప్రింక్లర్ ఇరిగేషన్ 50 శాతం వుంది, డ్రిప్ ఇరిగేషన్ 90 శాతం వుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని నీటిని ఎక్కువ ఆదా చేయగలిగిన డ్రిప్ ఇరిగేషన్‌కు స్టికాన్ అవడం మంచిదని, కేశవ్ గారు చెప్పినట్లుగా స్ప్రింక్లర్ ఇరిగేషన్‌ను కొంత రియలిస్టిక్‌గా చూడాలనే ఉద్దేశ్యంతో స్ప్రింక్లర్ ఇరిగేషన్‌ను 25 శాతం చేయడం జరిగింది, డ్రిప్ ఇరిగేషన్ 75 శాతం చేయడం జరిగింది. ఇంతవరకూ ఈ ఆర్థిక సంవత్సరంలో 12,900 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ జరిగింది.
ఉ.8.40

స్ప్రింక్లర్‌క్రింద 14,400 హెక్టార్లు సాగులోకిరావటం జరిగింది. అంటే స్ప్రింక్లర్స్ విషయంలో టార్గెట్ రీచ్ అయ్యాము. మిగిలింది డ్రిప్. ఇది కూడా గేరప్ అవుతోంది. ఒక జిల్లాలో కొన్ని మండలాలో ఈ స్కీమ్ ఉంది, కొన్ని మండలాల్లో లేవు. ఎంపికలో పొరపాట్లు జరిగాయనే మాట వాస్తవం. మేము రెవ్యూచేయటం జరిగింది. నాబార్డ్‌వారిని అడిగితే మార్చ్ నెలవరకు మార్చలేము, ప్రపోజల్ పంపిస్తే ఏప్రెల్ నెలలో చేస్తామని అన్నారు. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఫైల్‌పై సంతకం పెట్టారు. నాబార్డ్‌కు ప్రపోజల్ పంపుతాము. ఏప్రెల్ తరువాత దీని పరిధిలోకి మిగిలిన మండలాలను కూడా తీసుకురావటానికి అన్ని చర్యలు తీసుకుంటాము. సబ్సిడి నేరుగా రైతులకే ఇస్తే బాగుంటుంది కదా అన్నారు. గౌరవసభ్యులు చెప్పేదానిని నేను కూడా నమ్ముతున్నాను. మేము అపోజిషన్‌లో ఉన్నప్పుడు అదే డిమాండ్ చేశాము. ఇప్పుడు కూడా I am trying my best. కాకపోతే ఈ స్కీమ్‌ను ముందు రూపొందించినప్పుడు ఈ కంపెనీలద్వారానే జరగాలనేది ఉంది. నాలుగు, అయిదు సంవత్సరాలు వారే మెయింటైన్‌చేయాలనేది ఒకటి పెట్టారు. నాబార్డ్‌వారు కూడా దీనిపై కొన్ని అబ్జక్షన్స్ చెబుతున్నారు. వచ్చే సంవత్సరంనుండి వారిని ఒప్పించే ప్రయత్నంచేస్తాము. నేను కూడా నమ్ముతున్నాను. ఈరోజు రైతులు అమాయకులుకారు. కావాలంటే స్టాండర్డ్స్‌నుబట్టి కొన్ని కంపెనీలను మనం నోటిఫైచేయవచ్చు. వారు ఇంప్లిమెంట్ చేసుకున్న తరువాత బ్యాక్‌ఎండ్ సబ్సిడి క్రింద నేరుగా రైతుకే ఇస్తే అనేకరకాలైన అవకతవకలు నివారించటానికి, పది రూపాయలు తక్కువకే రైతు చేసుకోవటానికి అవకాశం ఉంటుందని నేను కూడా నమ్ముతున్నాను. నాబార్డ్‌వారితో ఇది కూడా డిస్కస్‌చేస్తాము. రాబోయే రోజుల్లో దానిని ఇంప్లిమెంట్‌చేయటానికి ప్రయత్నంచేస్తాము. క్వాలిటి విషయంలో కాంప్రమైజ్ అయ్యే సమస్యేలేదు. గతంలో ఇన్‌లైన్ ఉన్న కంపెనీలను మాత్రమే ఎంపికచేశారు. అమలులో చూసినట్లయితే రెండు లేక మూడు శాతం ఇన్‌లైన్‌ను కూడా రైతులు తీసుకోవటంలేదు. రేట్లు చాలా తేడాగా ఉన్నాయి కాబట్టి ఆన్‌లైన్ మాత్రమే తీసుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో ఉన్న కంపెనీలు అన్నీ ఐ.ఎస్.ఐ. వంటి స్టాండర్డ్స్ ఉన్నటువంటివి. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మిగిలిన 7 కంపెనీలను కూడా చేర్చటం జరిగింది. ధరలు పెంచటానికి కారణం ఏమిటని అడిగారు. 2003లో ఈ కార్యక్రమం చేపట్టినప్పుడు ఒక సంవత్సరం తరువాత రేట్లు రివైజ్‌చేస్తామనేది అగ్రిమెంట్‌లో ఉన్నది. Apart from that ముడిపదార్థాల రేట్లు దాదాపు 50 నుండి 60 శాతంవరకు పెరిగాయనే విషయాన్ని కూడా వారు మా దృష్టికి తీసుకువచ్చారు. లేదు, చేయమని మేము చెప్పటంతో మూడు, నాలుగు నెలలపాటు ఈ కార్యక్రమం స్తంభించిపోయింది. అప్పుడు వారితో కూర్చుని మాట్లాడి 15% నుండి 20% వరకు ధరలు పెంచటం జరిగింది. రెండు నెలలుగా బాగా స్పీడ్‌గా జరుగుతోంది. ప్రతినెలా 12,000 నుండి 13,000 హెక్టార్లవరకు జరుగుతోంది. ఇది ఎందుకు స్లోగా నడుస్తోందని అడిగారు. ధరల విషయమే కాకుండా కొంత కన్‌ఫ్యూజన్, మండలాల విషయం కలెక్టర్స్ అడగటంతో కొంత లేటు అయినది. వీడియో కాన్ఫరెన్స్‌పెట్టి మాట్లాడటం జరిగింది. ముఖ్యమంత్రిగారు సంబంధిత అధికారులందరినీ పిలిచి రెండు, మూడుసార్లు సమీక్షించారు. ఇప్పుడు బాగా స్పీడ్ అందుకుంది. బయోడీజిల్ ప్లాంటేషన్స్ కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఇచ్చారు, మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏమిటని అడుగుతున్నారు. బయోడీజిల్ ప్లాంటేషన్స్ పూర్తిస్థాయిలో ఇంకా స్టార్ట్ కాలేదు. వచ్చే సీజన్‌నుండి స్టార్ట్ అవుతుంది. మిగిలిన అన్ని హార్టీకల్చర్ క్రాప్స్‌కు 90% సబ్సిడి ఇవ్వాలని గౌరవసభ్యులు అడుగుతున్నారు. అందుకే

కేంద్రప్రభుత్వాన్ని ఇంకా సబ్సిడి పెంచాలని కోరుతున్నాము. బడ్జెట్‌లో చాలావరకు సోమవారం వారు ఎనౌన్స్ చేయవచ్చు. వారు పెంచినదానినిబట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ పి. కేశవ్: మంత్రిగారి సమాధానంలో మాకు సంక్షిప్తంగా అర్థమైనది ఏమంటే ధర 20% పెంచటం, విస్తీర్ణత 20%కే కుదించటం, రైతుకు అదనపు భారం వేయటం. ఇదీ రైతులమీద మంత్రిగారికి ఉన్న ప్రేమ. ఇక్కడ ఉన్నప్పుడు వారు మాట్లాడిన ప్రధానమైన అంశం ఏమంటే మార్కెట్‌లో యూనిట్‌ధర తక్కువగా ఉంటే ఎక్కువ ధరకు ఇస్తున్నారనేదానిగురించి మాట్లాడేవారు. అక్కడకు వెళ్లిన తరువాత వారు ఎందుకు ధరలు పెంచారు? ముడిసరుకుల ధరలు పెరగుతున్నాయని అంటున్నారు. ఒక సంవత్సరం అని అంటున్నారు, అది తప్పు. అగ్రిమెంట్ ప్రకారం నిర్ణీత గడువుకంటే ముందుగానే ధరలు పెంచటం జరిగిందనేది మాకు ఉన్న సమాచారం. గడువు ఉన్నప్పటికీ, లేకపోయినప్పటికీ మీరు ఇక్కడ ఉన్నప్పుడు రేట్లు ఎక్కువగా ఉన్నాయనేది మీరు నమ్మారు, విశ్వసించారు, మేము కంపెనీలను తెస్తాము తగ్గించండని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత మీరు విశ్వసించింది మీరే ఇంప్లిమెంట్ చేయలేకపోతున్నామనే తీరులో మాట్లాడుతున్నారు. రైతులకు ఇచ్చే సబ్సిడీ నేరుగా ఇవ్వటాన్ని నమ్ముతున్నామని చెప్పి దానిని కూడా ఇంప్లిమెంట్ చేయలేకపోతున్నారు. రేట్లు ఎక్కువ ఉన్నప్పటికీ తగ్గించలేకపోతున్నారు. పెరిగిన రేట్లకు మీరు అదనంగా సబ్సిడి ఇవ్వండి. రైతుపైన అదనపు భారం పెట్టవద్దు. పి.వి.సి. కంపెనీలకు ఆల్‌రెడి టాక్స్ కన్‌సెషన్స్ ఇచ్చారు. అవి రైతులకు చేరటంలేదు. కనీసం డ్రిప్, స్ప్రింక్లర్స్‌కు టాక్స్ కన్‌సెషన్స్ ఇచ్చి రైతులమీద అదనపు భారం పడకుండా నిర్ణయం తీసుకుంటే తప్ప ఎన్ని చేసినా విస్తీర్ణం పెరగదు. ఎందుకంటే ఇదే రైతు పెట్టే పెట్టుబడికి అదే వస్తువు ఓపెన్ మార్కెట్‌లో తక్కువకు దొరకుతుంది. దాంట్లో అసలు ప్రాబ్లమ్ ఎక్కడ ఉందంటే 50% గవర్నమెంట్ పెట్టుకుంటోంది. మిగిలిన 50%తోటే రైతుకు ఓన్‌గా వస్తుంటే ప్రభుత్వంచుట్టూ ఎందుకు తిరుగుతారు? పెరిగిన ధరలమేర సబ్సిడి పెంచండి. ఇందులో సెంట్రల్ సబ్సిడి ఎంత ఉన్నది? యూనిట్‌కాస్ట్ చెప్పండి. పాత ప్రాజెక్ట్‌కు, ఈ ప్రాజెక్ట్‌కు ధరల తేడా ఎంత? టాక్స్ రిబేట్‌మీద ఇవ్వమంటున్నాము.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, తమరిద్వారా రెండు విషయాలు తెలియచేయదలచాను. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. వారికి డ్రిప్ ఇరిగేషన్‌లో, తోటల పెంపకంలో అనుభవం ఉన్నది. డ్రిప్ ఇరిగేషన్‌ను కంపెనీలతో సంబంధంలేకుండా నేరుగా డిపార్ట్‌మెంట్‌ద్వారా గతంలో ఏ మాదిరిగా అయితే ఇంప్లిమెంట్ చేశారో ఆ మాదిరిగా ఇంప్లిమెంట్ చేయండి. సబ్సిడి రైతుకే నేరుగా పోయేలా చేయండి. రైతు నాణ్యతగల డ్రిప్‌ను తీసుకుంటాడు, తక్కువ ధరకే వస్తుంది. అదేవిధంగా హార్టికల్చర్ ఇంప్లిమెంట్స్ అన్నింటికీ 90% సబ్సిడి ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: క్రొత్త అం శాలు ఏవీ అడగలేదు. All are repetitions. వాటన్నింటికీ ఇంతకుముందే సమాధానం చెప్పాను. డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించిన పరికరాలపై స్టాంప్‌డ్యూటి లేకుండా చేశాము. సేల్స్‌టాక్స్ మినహాయించటం జరిగింది. బ్యాంకులు కేవలం 9% వడ్డీకే ఇవ్వటం జరుగుతోంది. రూ.50,000 కొల్లేటరల్ సెక్యూరిటి అవసరంలేకుండా ఇవ్వటం జరుగుతోంది. గౌరవసభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకుని ఎ.పి.ఎమ్.ఐ.పి. ప్రాజెక్ట్‌ను, గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారినుండి వచ్చే పథకాలను క్రోడీకరించి ఈ రాష్ట్రంలో పెద్దయెత్తున డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పాటుచేయటానికి, వాటిని రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటాము.

MR. SPEAKER: Question No. 65 (1892) is postponed at the request of the member. Now, Question No.2503, Minister for Agriculture.
ఉ.9.50

## ప్రధాన పంటలకు మద్దతు ధర

ప్రశ్న నెం. 66(2503)

సర్వశ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు), సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), ఇ.దయాకరరావు, పి.వెంకట కృష్ణారావు(కొవ్వూరు), కె.బలరామ కృష్ణ మూర్తి (అద్దంకి) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. రాష్ట్రంలోని ప్రధాన పంటలకు కనీస మద్దతు ధర పెంచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందా ?
ఆ. అయితే, ఆ వివరాలు ఏమిటి ?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ):**

అ. అవునండి.
ఆ. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| పంట | కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిన కనీస మద్దతు ధర (రూ. క్వింటాలుకు) | |
|---|---|---|
| | 2004–05 సం.లో | 2005–06 సం.లో |
| 1. వరి (గ్రేడు –ఎ) | 680 | 705 |
| 2. వరి (సాధారణ) | 645 | 675 |
| 3. జొన్న | 800 | 900 |
| 4. సజ్జ | 706 | 800 |
| 5. మొక్కజొన్న | 538 | 650 |
| 6. రాగి | 764 | 850 |
| 7. కందులు | 1,784 | 2,000 |
| 8. పెసలు | 1,700 | 1,900 |
| 9. మినుములు | 1,859 | 1,950 |
| 10. వేరుశనగ | 2,268 | 2,400 |
| 11. పొద్దుతిరుగుడు విత్తనం | 2,035 | 2,200 |
| 12. నువ్వులు | 1,500 | 2,200 |
| 13. సోయాబీన్ (నల్లవి) | 900 | 2,200 |
| 14. సోయాబీన్ (పసుపు పచ్చవి) | 1,000 | 2,200 |
| 15. ప్రత్తి–ఎఫ్–14/జె–34/హెచ్–7 | 2,700 | 2,800 |
| 16. ప్రత్తి హెచ్4/ఎం.సి.యు..5 | 2,847 | 3,000 |

పై వివరాలను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి రికమండ్ చేయడం జరిగింది.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఉదయం కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. దీన్ని ఇప్పుడు అలా చేసి అందరికి మాట్లాడడానికి అవకాశం ఇస్తే సమయం ఎక్కువ పడుతుంది. సోమవారం నాడు షార్ట్ డిస్కషన్ క్రింద పోస్ట్ చేయండి. అందరూ మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.

MR.SPEAKER: As far as the question is concerned, I will allow single supplementaries. As far as the subject is concerned, I will call the Floor Leaders.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, సోమవారం నాడు షార్ట్ డిస్కషన్ క్రింద అలా చేయండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- రాష్ట్రంలోని ప్రధాన పంటలకు, కనీస మద్దతు ధర పెంచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందా అంటే అవునండి అని చెప్పాము. అయితే, ఆ వివరాలు ఏమిటి అని అడిగితే వివరాలు ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా మొత్తం గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరల గురించి చర్చించాలంటే, మరో రకంగా క్వశ్చన్‌ని పోస్ట్ చేస్తే జవాబు చెప్పడానికి అభ్యంతరం లేదు. ఈ ప్రశ్నకు సంబంధించైతే దీన్ని ప్రొలాంగ్ చేయరాదని కోరుతున్నాను.

MR.SPEAKER: I will fix up time for short discussion on this subject. మనం కూర్చొని ఫైనలైజ్ చేద్దాము.

## శ్రీశైలం దేవస్థానం యాత్రికులకు సదుపాయాలు

ప్రశ్న నెం.67(1975)

Sri Anam Vivekananda Reddy (Nellore), Sri Anam Ramanarayana Reddy (Rapur) and Sri K.Prabhakara Reddy (Thamballapalli) - Will the Minister for Endowments be pleased to state

a) Whether it is a fact that there are no basic facilities to the pilgrims visiting Srisailam Devasthanam; and
b) If so, the steps being taken in this regard?

**MINISTER FOR ENDOWMENTS, (SRI M.SATHYANARAYA RAO):**

a) No Sir.
b) Does not arise.

శ్రీ ఆనం వివేకనందరెడ్డి :- అధ్యక్షా, ఈ 9 నెలల కాలంలో మంత్రి గారు దేవాదాయ శాఖను చేపట్టినప్పటి నుండి శ్రీశైలం దేవాలయానికి రోజు 9వేల మంది భక్తులు రావడం జరుగుతోంది. వారు ఉండడానికి డార్మెటరీలు, పాత కాటేజీలు ఉన్నా వాటిలో కనీస సౌకర్యాలు లేక కంపుగొడుతున్నాయి. భక్తుల భోజన వసతి నిమిత్తం మంచి హోటళ్లు అక్కడ లేవు. పున్నమి హోటల్ ఉన్నా, ఆ హోటల్ కిక్కిరిసి ఉండడం వల్ల గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తోంది. శివరాత్రి, కార్తీక మాసం, వంటి పర్వదినాల్లో భక్తుల పరిస్థితి చాలా ఇబ్బంది కరంగా ఉంటోంది. అక్కడ భక్తుల సౌకర్యార్థం ఆసుపత్రులు రెండు ఉన్నాయి. కానీ 24 గంటల సేపు ట్రీట్‌మెంట్ ఇచ్చే పరిస్థితి లేదు. దూర ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు కాబట్టి 24 పాటు ట్రీట్‌మెంట్ చేసే అవకాశం

కల్పించాలి. శ్రీశైలం దేవస్థానం పెద్ద దేవస్థానమైనప్పటికి, నేటి వరకు మంచి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లేకపోవడం కష్టంగా ఉంది. స్వామి వారికి ఆస్తులు లేవు. ఆయన ఆస్తి ఏమంటే కేవలం భక్తులు, రాళ్ల రప్పలు. ఆదాయ వనరులు పెంచుకోడానికి దేవస్థానం వారు చర్యలు తీసుకొంటున్నారు. ఆర్జిత సేవలు బాగా జరుగుతున్నాయి. ప్రదోషకాల పూజ, హోమం చేసే అవకాశం ఉంది. సూర్యాస్తమయ సమయంలో రెండు ఘడియల ముందే ప్రారంభమౌతాయి. ఇటువంటివి ఇంకా చేసే అవకాశం ఉందా? పూజలు, హోమాలు మొదలు పెడితే మంత్రి గారి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుంది. హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్లే మార్గంలో, సున్నిపెంట దగ్గర ఒక బ్రిడ్జీ ఉంది అది పాడైపోయి, ప్రమాదకరంగా ఉంది. దానికి కనీస మెయింటెనెన్స్ కూడా చేయడం లేదు. ఇది మంత్రి గార్కి సంబంధించిన సబ్జక్ట్ కాకపోయినా, సంబంధిత శాఖ మంత్రితో చర్చించి, చర్యలు తీసుకోవాలి. ఆదిశంకరాచార్య తపస్సు చేసిన ప్రాంత అది. శివరాత్రి పర్వదినాన శివ మాల ధరించిన వారికి మాత్రమే ఎంట్రెన్స్ ఉంటోంది. సిద్ధేశ్వరస్వామి, సాక్షిగణపతి, రామలింగేశ్వరస్వామి ఆలయం, ఇష్ట కామేశ్వరి,జోగుళాంబ వంటి అలయాల జీర్ణోద్ధరణ చేయాల్సిన అవసరం ఉంది. నీటి విషయంలో కూడా చర్యలు తీసుకోవాలి. భ్రమరాంబ దేవి మహారాష్ట్ర ఆడపడుచు అంటారు. శివరాత్రి రోజున జనాభా చాలా మంది వస్తారు కాబట్టి సకల సౌకర్యాలు కల్పిస్తారా? లేదా? మంత్రి గారు తెలియజేయాలి.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదైతే ప్రశ్న వేశారో దాన్ని బట్టి వారికి దేవాలయాల పై ఉన్న భక్తి, అభిమానాలను తెలియజేస్తోంది. శ్రీశైలంలో అకామడేషన్ గురించి చెప్పారు. అక్కడ అకామడేషన్ బాగానే ఉంది. వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాము. Free accommodation being provided by the temple for 4,500 pilgrims in the nine big sheds constructed. There are 35 private choultries. During peak season and festivals season, most of the pilgrims do not stay in Srisailam. They will leave immediately .
ఏదేమైనా శివరాత్రి పర్వదినమైన 7వ తేదీ నాడు నేను అక్కడకు వెళుతున్నాను. బేసిక్ ఫెసిలిటీలు ఇవ్వకపోవడానికి కల కారణాలను వారిని అడగ్గా వారు పెద్ద కారణాలేమి చెప్పలేదు. అక్కడకు వచ్చే భక్తులకు సరైన అకామడేషన్ ఉంది. ఇంకేదైనా లోపాలు ఉండి ఫెసిలిటీలు లేకపోతే నేను 7,8 వతేదీల్లో అక్కడే ఉంటాను. మీరు చెప్పిన విషయాలన్నింటిపై అధికారులతో మాట్లాడి అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తాను.

హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్లే మార్గంలో, ఒక బ్రిడ్జీ విషయం చెప్పారు. అది ఆర్ అండ్ బి శాఖ వారు చేయాలి. అన్ని దేవాలయాలకు రైల్వే సౌకర్యాలు ఉన్నా కేవలం శ్రీశైలానికే ఆ సౌకర్యం లేదు. కేవలం రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాలి. కాబట్టి రోడ్లు బాగుచేయమని కోరుతాను. మీరూ కూడా ఆర్ అండ్ బి మంత్రి గార్కి చెప్పండి. నేను కూడా మాట్లాడతాను. ఫండ్స్ ఎక్కువ పెట్టి దానిని వెంటనే బాగుచేయించే ప్రయత్నం చేస్తాను.
ఉ.10.00

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, అక్కడ ఉద్యోగులుగా ఉండే వారికి నివసించడానికి స్థలాలు , ప్రైయివేటు ఆస్తులు లేవు. మరి వారికి నివసించేందుకు మంచి క్వార్టర్స్ కడితే బాగుంటుంది. అదే విధంగా త్రాగు నీటి కోసం పైప్‌లైన్ లేదు. శానిటేషన్ ఏర్పాటు చేయ వలసిన పరిస్థితి ఉంది. అక్కడ దానిని చేసే పరిస్థితి కూడా లేదు. అక్కడ సరైనటువంటి మెయిన్టెనెన్సు చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు : అధ్యక్షా, అక్కడ వాటర్ సఫిషియంట్‌గా ఉంది. షార్టేజ్ లేదు. I am also requesting my friend. వారిచ్చిన సమాచారం కాదు. నేను చూశాను. వాటర్ షార్టేజ్ లేదు. భోజన వసతి ఉంది. చాలా మంది భక్తుల పుణ్యామా అని ఉచిత భోజన ప్రసాదం అక్కడ ఇస్తున్నారు. ఇంకా అక్కడ ఇబ్బందులు ఏవైనా ఉన్నట్లు తమ దృష్టికి వస్తే నాకు తెలియజేయండి. నేను మార్చి నెల 7వ తేదీన అక్కడకు పోతున్నాను. మీరు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుంటాను. ఫర్దర్‌గా ఏమైనా చేయవలసినవి ఉంటే నాకు చెప్పండి. నేను మార్చి నెల, 7 వ తారీకున అక్కడకు

వెళుతున్నాను కాబట్టి అక్కడ కూర్చుని అన్నీ చూస్తాను. నీటికి సంబంధించి ఏమాత్రం షార్టేజ్ ఉన్నా, ఇంకా ఏమైనా డిఫికల్టీస్ ఉన్నా నాతో బాటు మీరు కూడా అక్కడకు వస్తే ఉభయులము కలసి చూద్దాం . మిత్రులు చెబుతున్నారు. అక్కడ మా భూములన్నీ కబ్జా చేయబడుతున్నాయి. తిరుపతి దేవస్థానం నిధులను లూటీ చేయబడం జరుగుతోంది. మా రోశయ్య గారు ఒక్క నయాపైసా మాకు ఇవ్వరు. అధ్యక్షా, మాకు రోశయ్య గారు నయా పైసా ఇవ్వవలసిన అవసరం లేదు. మా తిరుపతి దేవుని రక్షించండి. మా తిరుపతి దేవుని నుంచి మీరు గవర్నమెంట్ చేసే సేవల కొరకు డబ్బును వినియోగించుకోకుండా ఆ డబ్బు మాకు ఇవ్వండి. మీకు అన్ని సదుపాయాలనూ మేము కల్పిస్తాం.

## మంజీర నదిపై సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం

ప్రశ్న నెం . 68. ( 1917)

శ్రీమతి ఎమ్. పద్మ దేవేందర్ రెడ్డి (రామాయంపేట), శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్) - గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కర్నాటక, మహారాష్ట్రలు బచావత్ అవార్డును ఉల్లంఘిస్తూ మంజీరా నదిపై సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**భారీ సాగునీటి శాఖా మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

అ) అవునండీ.

ఆ) జి- 4 మంజీరా సబ్- బేసిన్‌లో కొనసాగుతున్న, ప్రస్తుతం ఉన్న, ఉద్దేశించిన ప్రాజెక్టుల క్రింద వినియోగ వివరాలను సమర్పించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16.09.2003 తేదీ గల ప్రభుత్వ డి.ఓ. లేఖ నెం . 82414/సాగునీరు X ఎ1/2003 లో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారు తేదీ. 7-7-2003 వ తేదీన కర్నాటక రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారికి లేఖ రాస్తూ, నిర్మాణం కోసం చేపడుతున్న ప్రాజెక్టులు, జి-4 మంజీరా సబ్ - బేసిన్లలోని ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాలను అనుసరించి, ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా నీటిని ఉపయోగించు కోవడానికే అనే విషయాన్ని రూఢీ పరచవలసిందిగా కోరారు. కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ, పార్లమెంటు, ట్రిబ్యునల్ మొదలైనటువంటి వివిధ వేదికలలో ఈ విషయాన్ని నిరంతరం ప్రస్తావించడం ద్వారా సకల విధాల కృషి చేయడమవుతున్నది.

శ్రీమతి ఎం. పద్మ దేవేందర్ రెడ్డి : అధ్యక్షా, భారీ ప్రశ్నకు భారీ నీటి శాఖామాత్యులు భారీగా స్పందించకుండా చాలా చిన్న సమాధానంతో సరిపుచ్చారు. రుజువులతో సహా ఈ మ్యాప్ మనకు చూపుతున్నది. ( సంబంధిత మ్యాప్‌ను చేతిలో పట్టుకుని సభకు చూపుతూ..). దాదాపు 32 అక్రమ కట్టడాలను కట్టినట్లుగా ఆ మ్యాప్ ద్వారా రుజువులు ఉన్నాయని అన్నారు. ఇంతవరకూ బచావత్ ట్రిబ్యునల్ ఉల్లంఘన జరిగినప్పటికీ , గత రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గత ప్రభుత్వం ఆ విషయాన్ని విస్మరించింది. తెలంగాణా రాష్ట్ర సమితి పుణ్యమా అని అది వెలుగులోకి వచ్చింది. దానిని ప్రభుత్వం దృ ష్టికి తీసుకు రావడం జరిగింది. గణుపూర్ ప్రాజెక్ట్ 1905 సంవత్సరంలో నైజాం సర్కారు హయాంలో ప్రారంభించబడింది. ఆ నాడు వారు ఇంత నీరు సమకూర్చాలని నిర్ణయించారు. అయినప్పటికి అంత నీరు అక్కడకు రాకపోవడం విచిత్రం . అక్కడ నీరు రాకపోగా, ఆయకట్ కింది రైతులకు కన్నీళ్లు మాత్రమే మిగిలాయి. అక్కడ నీరు వచ్చే ప్రసక్తి లేదు. ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్రలలో ఇటువంటి పెద్ద పెద్ద కట్టడాలన్నీ అక్రమంగా కట్టడం జరిగింది. మహారాష్ట్రకు మంజీరా నది నుండి

22 టిఎమ్‌సిల నీరు మాత్రమే వాడుకోవాల్సిందిగా బచావత్ ట్రిబ్యునల్ నిర్ణయించినప్పటికీ , గత పది సంవత్సరాలుగా ఈ అక్రమ కట్టడాల ద్వారా వారు ఎక్కువ మోతాదులో నీరు ఉపయోగించుకోవడం జరుగుతోంది.

ఉదాహరణకు ఈ మ్యాప్ ప్రకారం చూస్తే కేంద్ర జల వనరుల సంఘం అనుమతి లేకుండా మంజీర భారీ నీటి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని వారు పెంచుకోవడం జరిగింది. అప్పుడు బిజెపి వాళ్లంతా కూడా ' ఛలో బీదర్ ' పాదయాత్ర చేశారు. అలసి పోయారు తప్ప ఎటువంటి చర్యా తీసుకునేందుకు మిత్ర పక్షం వారు డిమాండు చేయలేదు.

ఇది హైదరాబాద్, నిజామాబాద్, మెదక్ మూడు జిల్లాలకు సంబంధించిన సమస్య. తర్వాత అప్పర్ మంజీర మధ్య తరహా ప్రాజెక్ట్ కట్టడం జరిగింది. మంజీర ఉపనది అయిన తేర్నాం పైన దిగువ ప్రాజెక్టు కట్టడం జరిగింది. మరో మధ్య తరహా ప్రాజెక్టు కట్టడం జరిగింది. దాదాపు 10 ప్రాజెక్టుల వరకు కట్టారు. 50 పైన చిన్న తరహా ప్రాజెక్టులు కట్టారు. ఇంకా సర్వేలో కొన్ని కొన్ని కొనసాగుతూనే ఉన్నాయి. అదే విధంగా , 100 కు పైగా బ్రిడ్జ్ కమ్ రోడ్ డ్యామ్స్ కట్టారు. ఆ విధంగా అక్కడ నీటిని నిల్వ చేయడం, చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టడం వల్ల, దాని ప్రక్కన అటు ప్రక్కన, ఇటు ప్రక్కన ఉన్నటువంటి 200 ప్లస్ 200 ఎకరాల భూమిలో ప్రజలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంటలు పండించుకునేందుకు ఆ ప్రభుత్వం అక్రమంగా అవకాశం కల్పిస్తోంది. మంజీరాకు నీరు రావాల్సి ఉన్నప్పటికీ, పై విధంగా జరగడం మూలంగా , ఇక్కడకు నీరు రాకుండా పోతున్నది. నీరు ఆపివేయబడటం అనే సమస్య వస్తున్నది. ఆ విధమైన సమస్య ఎక్కడ వస్తున్నదంటే తావర్జా, మజల్లా, దేవని, రేణాపూర్, ముర్ద్ తదితర వాగుల పైన మధ్య తరహా ప్రాజెక్టు బ్యారేజీలను అక్రమంగా నిర్మించడం ద్వారా మంజీరాలోకి నీరు రాకుండా ఆగి పోవడం జరుగుతోంది. ఈ విషయమై గత ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఇప్పుడు కర్ణాటక, మహారాష్ట్ర లలోనూ, కేంద్రం లోనూ మన కాంగ్రెసు ప్రభుత్వమే ఉంది కాబట్టి తక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించినంత వరకూ అంతర్ రాష్ట్రాల నదుల జిల్లాలకు సంబంధించిన రాష్ట్రంలో బచావత్ అవార్డులకు లోబడి నీరు వినియోగించుకుంటున్నారా లేదా , నీటిపై ఆయా ప్రాంతాలకు నియంత్రణ ఉందా లేదా అన్న విషయాలను పర్యవేక్షించవలసిన అవసరం ఉంది. కేంద్ర జల వనరుల కమిటీకి ఈ విషయమై ఫిర్యాదు చేశారా? ఆ రాష్ట్రాలలో జరుపబడుతున్న జల చౌర్యాన్ని ఏ విధంగా అరికడతారు? మంజీరా నుండి మహా రాష్ట్రలో వెడుతున్న జల పరిమాణం ఎంతో విచారించారా? కర్ణాటకలో సింగూరు దిగువ 2.25 టిఎమ్‌సిల నీటిని వాడుకోవలసిన లభ్యత మాత్రమే వారికి ఉంది. అయినా వారు ఎక్కువగా నీరు వాడుకుంటున్నారు. అయితే, ఒక టి.ఎమ్.సి నీటిని వాడుకునే విషయంలో కేంద్ర జల వనరుల నుంచి పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదు. అందుచేత వారు ఒక టిఎమ్‌సి కంటే తక్కువ నీరు కలిగిన ప్రాజెక్టులు అంటే పాయింట్ 5 టిఎమ్‌సిల నీటి సామర్థ్యంగల ప్రాజెక్టులను సింగూరు నీటిపై ఎక్కువగా నిర్మించుకుంటున్నారు. ఇది చాలా దారుణమైన విషయం . ఏదో ఒకటి చేసి హైదరాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు నీటిని వచ్చే విధంగా చూడాలి. నిజాం పరిపాలనలో 100 సంవత్సరాల క్రితం అంటే 1905 వ సంవత్సరంలో గణపురం ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. ఈ రోజు దానికి ఒక్క చుక్క కూడా నీరు రావడం లేదు. ఆ ప్రాంతం రైతుల కళ్లనీళ్లు మాత్రం నిండుతున్నాయి. ప్రాజెక్టులో మాత్రం నీరు నిండడం లేదు. 6 సంవత్సరాలుగా నిజాం సాగర్‌లో ఒక్క చుక్క కూడా నీరు లేదు. అది త్రాగు నీటిని అందించే ప్రాజెక్టు. ఇందుమూలంగా హైదరాబాదుకు నీటి సమస్య తలెత్తబోతున్నది. 3 జిల్లాలలో
నీటి సమస్యను తీర్చేందుకు పరిగణనలోకి తీసుకుని మంత్రి గారు తగు విధంగా చర్య తీసుకోవాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.శశిధర్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, ఈ విషయమై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇవ్వండి.

మిష్టర్ స్పీకర్ : ఇది సింగిల్ సప్లిమెంటరీ . ముఖ్యమైంది బడ్జెట్ . దాని మీద మాట్లాడవలసి ఉంది. ఈ విషయం ఇరిగేషన్ పద్దులపై వచ్చినప్పుడు , అందులో చర్చించవచ్చు. మీకు మంత్రి గారు సమాధానం చెప్పక ముందే అనుమానాలు ఎందుకు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నిజాంసాగర్ వరకు ఆ పైన మహారాష్ట్రకు 27.1 టిఎమ్‌సి ల నీటిని ఇచ్చేందుకు తేదీ 6-10-1975 వ సంవత్సరంలో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి మొత్తం ఎగ్జిస్టింగ్ వాటికేమో 2.13 టిఎమ్‌సిలు , తర్వాత కాంటెమ్ప్లేటెడ్ ప్రాజెక్టులయిన కరంజా ప్రాజెక్టుకు 13.10 చిలకినాడు ప్రాజెక్టుకు .1.17 టిఎమ్‌సిలు .. ఉ.10.10

అధ్యక్షా, అదే విధంగా లిఫ్టు ఇరిగేషన్ క్రింద ఒక టిఎంసి నీటిని 1975-78 అగ్రిమెంటు ప్రకారంగా 44.5 టిఎంసి నీటిని వాడుకోవడానికి యాలకేషన్ వున్నది. అవార్డు ట్రిబునల్ There is no clause for exchanging information as a mandatory basis. కేంద్ర ప్రభుత్వం కూడా నీటిని ఏ మేరకు వాడుకొంటుంది ఇన్‌ఫర్మేషన్ ఇవ్వమని అడిగింది. ఆ ప్రభుత్వాలు స్పందించలేదు. As supply of all such data by one State to another is not incorporated in the agreement. We do not think we should do it at this stage. అని ట్రిబునల్ చెప్పింది. The Tribunal further stated that it is expected that there will be mutual co-operation between States and each State will supply data to the other State as and when required. మాత్రం మెన్షన్ చేయ బడింది. దీనిని ఆసరాగా చేసుకొని పై రాష్ట్రాలు నీటిని అడ్డుకొనే పరిస్థితులలో ఈ రాష్ట్ర ప్రభుత్వం గతంలో , ఇప్పుడు కూడా ఆ నీటి వినియోగం వివరాలు ఇవ్వమని వివిధ పద్ధతుల్లో అడిగింది. రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాయడం, సెంట్రల్ వాటర్ కమీషన్‌కు చెప్పడం . అదే విధంగా పార్లమెంటుకు ట్రిబునల్‌కు కూడా లేఖలు రాయడం జరిగింది. అధికారుల స్థాయిలో కూడా చర్చిస్తున్నాము. ఈ విషయాలు రావడం లేదు. అంతేకాకుండా గత 11 సంవత్సరాలలో సింగూరు ప్రాజెక్టుకి నీటి నిల్వలు వున్నాయి వర్షపాతం తక్కువగా ఉండడమే కాకుండా పైన అడ్డుకున్న పరిస్థితులు దృష్ట్యా కేవలం 5 సంవత్సరాలలో రావలసిన 30 టిఎంసిలు నీరు వచ్చింది. ఒక సంవత్సరం 24 టిఎంసిలు మాత్రమే నీరు వచ్చింది. ఈ సంవత్సరం మాత్రం దారుణంగా వున్నది కేవలం 4 టిఎంసిలు నీరు వచ్చింది. ఈ పరిస్థితుల దృష్ట్యా గతంలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా హైద్రాబాదు సికింద్రాబాదు పట్టణాలకు నీటి సమస్య 7 టిఎంసి సప్లయి వున్నది. దాని మీద ఈ క్రింది ఆయకట్టుకి నీరు అందచేయలేకపోతున్నాము అనే సంగతి ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అదే విధంగా మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు మనం ఈ విషయలను దృష్టికి తీసుకునిపోయే విధంగా మేము కృషిచేస్తున్నాము.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: రామలింగారెడ్డిగారు, శశిధరరెడ్డిగారు, బడ్జెటు అయిన తరువాత త్వరలో ఇరిగేషన్ డిమాండ్స్ వస్తున్నాయి దాంటో వివరంగా మాట్లాడవచ్చు. కూర్చొండి. ఇది ఇంపార్టెంటు నేను కాదనడంలేదు. మీరు చర్చ కావాలంటున్నారు. ఏ విధంగా టేకప్ చేయాలి ఎజండాలో, బ డ్జెటు ఇరిగేషన్ డిమాండ్సులోనా లేకుండా వేరే రూపంలోనే నేను ఎగ్జామిన్ చేసి చెబుతాను మీరు కూర్చొండి.

## ఆటో డ్రైవర్లు ఆటోమీటర్లను తారుమారు చేయుట

ప్రశ్న నెం .69 (1984)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)- గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వ సర్వే ప్రకారం, కష్టమర్లను మోసగించడానికి హైదరాబాదు నగరంలో 90 శాతం మంది ఆటో డ్రైవర్లు ఆటో మీటర్లను ట్యాంపరు చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) నిరంతరం, ఖచ్చితంగా తనిఖీని నిర్వహించడం లేదనే విషయం కూడ వాస్తవమేనా?
ఇ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ ఎస్.సంతోష్‌రెడ్డి):**

అ) లేదండీ ,
ఆ) లేదండీ,
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి రవాణా శాఖ , తూనికలు కొలతలు శాఖ అవలంబిస్తున్నటువంటి పద్ధతుల్లో ఒకవైపు ప్రయాణీకులు మరొకవైపు ఆటో డ్రైవర్సుకు ఇబ్బందికరమైన పరిస్థితి వున్నది. జంటనగరాలలో దాదాపు 70 వేల ఆటోలు ఉన్నాయి. ప్రయాణీకులు లక్షలాది రూపాయలు అదనంగా చెల్లించవలసి వస్తున్నది. ఆటో డ్రైవర్సు లక్షలాది రూపాయలు జుర్మానాలు చెల్లించవలసిన అవసరం వస్తుంది. దీనికి అంతటికి కారణం డిపార్టుమెంట్సులో సమన్వయం లేక వారు సరైన నిర్ణయాలు తీసుకోకపోవడంవల్ల హైదరాబాదు నగరంలో చాలా ఇబ్బందికరమైన వాతావరణం వున్నది. నేను మీద్వారా మంత్రిగారిని కోరేది ఇప్పుడు ఉన్న పరిస్థితిని మీరు చక్కదిద్దలేకపోతే చాలా ఇబ్బందికరమైన వాతావరణం వున్నది. ప్రయాణీకులు ఇవాళ లక్షలాది రూపాయలు అదనంగా చెల్లించవలసిన వస్తున్నది . ఈ ఆటో మీటర్ల వ్యవస్థ సరిగా లేకపోవడం వలన, నిబంధనలు సరిగా లేకపోవడంవలన ఇబ్బందికరమైన వాతావరణం వున్నది. దీనిని అరికట్టడం కోసం సరైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ రోజు హైదరాబాదులో ట్రాఫిక్ వ్యవస్థ ఇబ్బందికరంగా మారడం, ఎక్కడపడితే అక్కడ ఆటోలను రోడ్ల మీద నిలుపదల చేయడం వలన ...........................................

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నేను చెప్పాను, టీ బ్రేక్‌లో నా చాంబర్‌కు రండి, మాట్లాడదాము, ఏ విధంగా టేకప్ చేయాలో ఆలోచిద్దాము. 9.30 తరువాత సింగిల్ సప్లమెంటరీ .

శ్రీమల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. లేదు, లేదు, అన్ని కరెక్టుగా ఉన్నాయని అంటున్నారు. కరెక్టుగా వుంటే ఎందుకు ఆటో డ్రైవర్సును రోడ్లు మీద నిలెబెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించి ఎక్కడ పడితే అక్కడ కేసులు ఎందుకు బుక్ చేస్తున్నారు. బుక్ చేయడానికి కారణాలు ఏమిటి? తప్పులు లేవని ఒకవైపు చెబుతూ ఒప్పుకొనే విధంగా మీరు చలానాలు రాసి వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. ప్రయాణీకుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసుకొని వేల కొలది కంప్లైంట్సు ఇస్తున్నారు. రవాణా శాఖ జాయింట్ కమీషనర్ ఇందులో అవకతవకలు ఉన్నాయని స్వయంగా ఒప్పుకున్నారు. వీటి మీద చర్య తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ..10.20

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి: 90 శాతం వీటిలో టాంపరింగ్ చేయడానికి లేదు అన్నాను. ఏమీ జరగడం లేదన్న మాట కాదు. ఆ విధంగా మేము తనిఖీలు చేయడం లేదనే విషయంలో లేదన్నాను కానీ, తనిఖీలు చేయడం లేదనే మాట వాస్తవం కాదు. గౌరవ సభ్యులు సూచించినవి, అడిగిన ప్రశ్నలు చాలా సమంజసమయినవి. ఈ రోజు మేము కూడా ఈ ఆటోల విషయంలో ఏ విధంగా

అరికట్టాలి, ట్రాఫిక్ రద్దీ విషయం,  దినదినమూ కాలుష్యం పెరిగిపోవడం, రోడ్డు ప్రమాదాలు జరగడం, వీటన్నింటి దృష్ట్యా మేము జంట నగరాలలో ఉన్న  68,469 ఆటో రిక్షాలను పరిమితం చేసి ఇంకా అదనంగా ఆటోలు ఇచ్చే పరిస్థితి లేదు, డీజిల్, పెట్రోల్ ద్వారా నడిచే వాటిని పర్మిట్ ఇవ్వకుండా కేవలం ఎల్.పి.జి. వాటికి మాత్రమే పర్మిట్ ఇస్తున్నాము.  ఎప్పటికప్పుడు, ఎక్కడయినా మాత్రం వాహనాలు చట్టాన్ని అతిక్రమించి నడుపుతూ ఉంటే, వారిపై కేసు నమోదు చేసి అపరాధ రుసుము వేయడం జరుగుతుంది.  గౌరవ సభ్యులు కేసులు నమోదు చేసి అపరాధ రుసుము వేస్తే సరయింది కాదంటున్నారు.  మోటార్స్ టాంపరింగ్ చేస్తున్నారని అంటున్నారు.

టాంపరింగ్ చేస్తున్నప్పుడు కేసులు నమోదు చేస్తున్నామని, ఇది చాలా సున్నితమైన  సమస్యఅనీ, ఆటో రిక్షా నడిపేవారు అందరూ పేదవారు, యువకులు, ఉద్యోగాలు లేకుండా, ఉపాధి లేకుండా ఉన్నవారికి  ఏ ప్రభుత్వం ఉన్నా వారికి సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రింద  కొన్ని ఉపాధి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రుణ సౌకర్యం, సబ్సిడీ ఇచ్చి ఎంకరేజ్ చేసింది మర్చిపోరాదు.  వారు అక్రమంగా ఏదైనా రవాణా చేస్తూ ఉంటే, తప్పుడు పనులు  చేస్తూ, మోటార్ ద్వారా మోసాలు చేస్తూ ఉంటే, దానిని అరికట్టలేకుండా  ఉండలేము.  చాలా సున్నితమైన సమస్య .  దీనిని కౌన్సిలింగ్ ద్వారా అరికట్టాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం ఉంది.  గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ విషయంలో  తూనిఖల  శాఖ కూడా ఇందులో ఉంది.  తూనికల శాఖ, మేము అవసరమయితే, ఈ శాసనసభ్యులతో ఒక సమావేశం ఏరాపటు చేసి ఆటో  సంఘాల యూనియన్స్‌తో మాట్లాడి దీనికి ఒక పరిష్కారం కనుక్కొందాము.  ఇది వరకూ వారితో మాట్లాడడం జరిగింది.

త్వరలో మరొక్కసారి సమావేశం ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాము.  డిపార్ట్‌మెంట్ ఊరికే చేతులు కట్టుకొని కూర్చోలేదు.   మౌలిక మార్పుతీసుకురావాలనే , విప్లవాత్మకమైన మార్పు తీసుకురావాలనే ప్రయత్నం జరుగుతోంది.  దీనికి అందరూ సహకరిస్తే తప్పకుండా త్వరలో జంటనగరాల్లో పట్టి పీడిస్తున్న ఈ సమస్య పరిష్కారం చేసుకొని అందరూ చక్కగా అంటే ఎవరికీ ఇబ్బంది లేకుండా ఇటు ట్రాఫిక్‌కి సంబంధించిన వారితో, ఇటు ఆటోయాజమాన్యంతో ఇద్దరితో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం కనుక్కోందాము. మల్‌రెడ్డి రంగారెడ్డిగారు చక్కని సూచనలు ఇచ్చారు.  మాకు చాలా వెసులుబాటు కలిగింది.  చాలా రోజులుగా మేము ఆలోచిస్తున్నాము.  దానికి ఒక పరిష్కార మార్గం ఏర్పడింది, దానికిగాను వారికి ధన్యవాదాలు తమ ద్వారా తెలియచేసుకుంటున్నాను.

## జూనియర్ కళాశాలలలో పార్ట్-టైమ్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం: 70(1960)

సర్వశ్రీ, చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి), జి. దేముడు (చింతపల్లి), పి. వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్‌వలీ(విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) – గౌ.న ఉన్నత శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాం  తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలో  ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్ జూనియర్ లెక్చరర్ల సంఖ్య ఎంత?
ఆ)వారికి ప్రస్తుతం చెల్లిస్తున్న నెలవారీ వేతనాలు ఎంత?
ఇ)  వారి సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు):**

అ) ప్రభుత్వ, ప్రయివేటు ఎయిడెడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్ జూనియర్ లెక్చరర్ల సంఖ్య వివరాలను ఈ క్రింద పేర్కొనడమయింది.

ఎ. సాధారణ విద్య – 119
బి. వృత్తి విద్య – 1600
సి. ప్రయివేటు ఎయిడెడ్– 17

ఆ) సాధారణ, వృత్తివిద్యా కోర్సులను బోధిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని పార్ట్ టైమ్ జూనియర్ లెక్చరర్లకు కనీస టైం స్కేలు పే ప్లస్ జూనియర్ లెక్చరర్ పదవికి అనుబంధించిన డి.ఎ.ను చెల్లించడమవుతున్నది.

ప్రయివేట్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లోని పార్ట్ టైం జూనియర్ లెచ్చరర్ల విషయంలో యాజమాన్యాలు స్వయంగా ఖర్చును భరిస్తున్నందునే ఎలాంటి గ్రాంటును విడుదల చెయడం లేదు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని పార్ట్ టైం జూనియర్ లెక్చరర్లు (వృత్తి విద్య) విషయంలో పారితోషికం చెల్లింపును బడ్జటు కేటాయింపుననుసరించి చేయడమవుతున్నది. కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని విడుదల చేయడంలో జాప్యం జరుగుతున్నది. అందుచేత, ఇది మ్యాచింగ్ గ్రాంటు అయినందున రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాను విడుదల చేసే పరిస్థితిలో లేదు.

ఇ) ఈ విషయం అపెక్స్ కోర్ట్‌లో ఉన్నందున, దీనిపై వ్యాఖ్యానించడం కోర్ట్ ధిక్కారం క్రిందకు వస్తుంది. తుది తీర్పు వెలువడేంతవరకూ వేచి ఉండడం సముచితం.

శ్రీ చాడా వెంకటరెడ్డిః ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎన్ని రకాల లెక్చరర్స్ పని చేస్తున్నారనేది అర్థం కావడం లేదు. గత ప్రభుత్వ కాలంలో ఈ వృత్తివిద్యా, పార్ట్‌టైమ్, టైమ్ స్కేల్స్‌అని రకరకాలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ అంశం మీద అనేక సందర్భాలు ముఖ్యమంత్రి, మంత్రి గార్లతో మాట్లాడాము. అయినా అవగాహన చేసుకోవడానకి సమయం సరిపోతుందా? శాఖ వైపు నుండి ఏమి చర్య తీసుకుంటున్నారో అర్థం కావడం లేదు. ప్రధానంగా, పరిష్కారం నిమిత్తం మేము అడిగేదేమంటే, పార్ట్‌టైమ్ జూనియర్ అధ్యాపకుల నియామకం ఎప్పటి నుండి, ఏ సంవత్సరం నుండి ప్రారంభించారు. అలాగే మేము అడిగింది, నెలవారీ జీతాల విషయంలో ఎంతఅని అడిగితే, సమాధానం ఇవ్వలేదు. మంత్రిగారు స్కేలు, డి.ఏ., అన్నారు. స్కేల్ ఎంత, డి.ఏ ఎంత, ఆ వివరాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వాలి.

ఈ పార్ట్ టైమ్ లెక్చరర్స్ పని చేసే వారు జి.ఓ.యం.యస్. నెంః 212, 221, తేదిః20.6.95 ప్రకారంగా 30.7.91 వరకూ 360 రోజులు నిండిన వారికి లేదా 25.11.93 వరకూ 600 రోజులు పూర్తి చేసిన వారిని రెగ్యులర్ చేశారు. ఈ ప్రకారంగా అన్ని జోన్‌లలో కలిపి 16 మంది పని చేస్తున్నారు. కానీ ఈ మధ్య నాలుగవ జోన్‌లో ఐదుగురిని జి.ఓ.యం.యస్.నెంః 125, తేదిః20.11.2004 నాడు రెగ్యులర్ చేశారు. అయితే మిగతా జోన్‌లలో ఉన్న 11 మందిని రెగ్యులర్ ఎందుకు చేయలేదు. ఏమి అడ్డం వచ్చిందో? ఆ ఒక్క జోన్‌లో పూర్తి చేశారు. మిగతా జోన్‌లలో కూడా తక్షణం పూర్తి చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. వొకేషనల్ లెక్చరర్స్‌కి సంబంధించి సెంట్రల్ గవర్నమెంట్ ఎయిడ్ వారికి మూడు సంవత్సరాల నుండి జీతాలు లేవు. ఎస్టిమేట్ వేయిస్తే రు.5 కోట్ల 49 లక్షలు, మూడు సంవత్సరాల వొకేషనల్ పిరియడ్‌కి జీతాలు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.సెంట్రల్ గవర్నమెంట్ ఎయిడ్ లేనప్పుడు వారితో పని ఎందుకు చేయించుకోవాలి. మొదలే డబ్బు

రావడం లేదు. ఎందుకు పని చేయించుకోవాలి. మూడు సంవత్సరాల నుండి వారి కుటుంబంలో వారు ఎలా బ్రతకాలి. ఎలా ఉంటారు. దానికి సంబంధించి సరైన సమాధానం ఇవ్వలేదు.

దీనికి సంబంధించి అడిగేదేమంటే, ఇప్పటివరకూ మూడు సంవత్సరాలు వేతనం రాని వొకేషనల్ లెక్చరర్ల జీతాలు చెల్లిస్తారా? ఈ రెగ్యులర్, పార్ట్‌టైమ్, వొకేషనల్, టైమ్ స్కేల్ ఇవే కాకుండా , కాంట్రాక్ట్ బేసిస్‌లో కూడా లెక్చరర్లు పని చేస్తున్నారు. దీనిని క్రమబద్దీకరణ చేయవలసిన అవసరం ఉంది. జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులు కొందరికి కడుపు నింపుతున్నారు, కొందరికి కడుపు కొడుతున్నారు, కొందరిని ఎండబెడుతున్నారు. ఒకరు ఆవేదనతో ఉన్నారు. ఒకరు బాధలో ఉన్నారు. ఒకే కళాశాలలో పని చేసే అధ్యాపకులు నామకరణాలు ఇలా ఉన్నాయి. అధ్యాపకులకు రకరకాల డిజిగ్నేషన్స్ ఇచ్చినప్పుడు ఈ విధమైన పరిస్థితులు దాపరించడం చాలా బాధగా ఉంది. విద్యా రంగంలో ఈ విధంగా పరిస్థితి ఉంటే బాగా లేదు. నేనూ ఎవరినీ తప్పు పట్టడం లేదు. వీరికి టైమ్ స్కేల్, పార్ట్ టైమ్, రెగ్యులర్ ఇలా ఇన్ని రకాలు పెట్టడం వల్ల విద్యా ప్రమాణాలు మన ప్రభుత్వ కళాశాలలో పడిపోతున్నాయి. 28 శాతం వరకూ పడిపోయాయి.

అదే ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బంది ఉంది కాబట్టి అక్కడ విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయి. వారికీ, మనకు తేడా ఉంది. ప్రభుత్వ విద్య అంటే, పనికిరాని విద్య అనే భావన కలుగుతోంది. దానిని స్ట్రీమ్‌లైన్ చేసి నాణ్యత కలిగిన విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా చేయాలని ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అలా ఆలోచించాలి. మంత్రిగారు, కార్యదర్శిగారు, కమీషనర్‌గారు అందరూ కలిసి చేయాలి. ఎన్ని రకాల లెక్చరర్స్ ఉన్నారు, వారందరినీ క్రోడీకరించి ఒకే నాదంతో పని చేసే విధంగా ఈశాఖను తీర్చి దిద్దడానికి , మార్పు చేయడానికి, ఆ విధంగా ఈ శాఖను తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందాఅని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావుః అధ్యక్షా, పార్ట్ టైం లెక్చరర్ విధానం 1978వ సంవత్సరంలో స్టార్ట్ చేశారు. 1988-89లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం మేరకు ఒకేషనల్ సిస్టం ప్రారంభించడమైనది. గౌ. సభ్యులడిగినట్లుగా పార్ట్ టైం జూనియర్ లెక్చరర్స్ మినిమం స్కేల్ మూల వేతనం రు.5980 మరియు డి ఎ రు.2,040 కలిపి మొత్తం రు. 8,020/-లు మినిమం స్కేలుగా వస్తున్నది. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన లెక్చరర్లకు చెల్లించవలసిన అరియర్స్ గురించి అడిగారు. 1988-1989 నుండి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్పాన్సర్డ్ స్కీం క్రింద ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ కోర్సును ప్రారంభించడం జరిగింది. ఈ స్కీం క్రింద 2238 సెక్షన్స్ మంజూరయ్యాయి. ఎనిమిదవ ప్రణాళికలో 1993-94 వరకు రు. 59.27 కోట్ల నిధులు మంజూరు చేయబడ్డాయి. వీటికి సంబంధించి వినిమయ ధృవీకరణ పత్రాలు కూడా కేంద్రానికి సమర్పించడం జరిగింది. పదవ ప్రణాళికలో కేంద్ర సహాయానికై ప్రపోజల్స్ కూడా పంపించబడ్డాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కేంద్రాన్ని అడిగిన మీదట రాబోయే మూడేళ్లలో రు. 20 కోట్లు మంజూరు చేయడానికి అంగీకరించిన మీదట అందుకు తగు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఆ డబ్బు రాగానే వారికి చెల్లించవలసిన అరియర్స్‌ను చెల్లించడం జరుగుతుంది. ఈ వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి కొన్ని సెక్షన్లలలో ఒక లెక్చరర్ మరియు ఒక పార్ట్ టైం అటెండర్, కొన్ని సెక్షన్లలో సీనియర్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ టెక్నీషియన్ పోస్టులను మంజూరు చేయడం జరిగింది. వీటిని ముందుగా పార్ట్ టైం క్రింద తీసుకోమని చెప్పారు. 25.11.1993 తరువాత పార్ట్‌టైం లెక్చరర్స్‌ను పీరియడ్ల ఆధారంగా పారితోషికం చెల్లించే పద్ధతిలో నియమించడం జరుగుతున్నది. తొమ్మిదవ ప్రణాళికకాలంలో కేంద్రం నుండి నిధులు రాకపోవడం వల్ల ఈ అరియర్స్ ఏర్పడ్డాయి. అరియర్స్ కూడా చాలా పెద్ద సంఖ్యలో వున్నాయి. 1996-97 నుంచి మొత్తం అమౌంట్ అంతా పెండింగ్‌లో వుండడం వల్ల రు.17.81 కోట్లు బకాయిలున్నాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుండి రావలసిన బకాయిలు వచ్చిన మీదట మరియు స్టేట్ బడ్జెట్ నుంచి ప్లాన్ ఫండ్స్ నుంచి కొంత డబ్బు డైవర్ట్ చేసి వచ్చే రెండు, మూడేళ్లలో మొత్తం అరియర్స్ క్లియర్ చేయడం జరుగుతుంది. పోతే లెక్చరర్స్ ఎన్ని రకాలుగా

వున్నారని అడిగారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలోనూ మరియు ప్రైవేట్ ఎయిడెడ్ కాలేజీలలోనూ పార్ట్ టైం జూనియలెక్చరర్స్ వున్నారు. దాని తరువాత కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను మొన్ననే నియమించడం జరిగిందని అందరికీ తెలిసిందే. పార్ట్ టైం లెక్చరర్స్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్స్ ప్రస్తుతం పనిచేస్తున్నారు.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, మూడు సంవత్సరాలుగా ఒకేషనల్ లెక్చరర్లకు వేతనాలు చెల్లించడం లేదు. దీనిని ఎప్పుడు చెల్లిస్తారని అడిగితే కేంద్రం నుండి నిధులు వచ్చిన తరువాత చెల్లిస్తారని అంటున్నారు. ఈ కేంద్రం నుండి డబ్బు వచ్చేదెప్పుడు? మీరు చెల్లించేదెప్పుడు? కేంద్రం నుండి నిధుల కోసం చూడకుండా రాష్ట్ర నిధులతో చెల్లించే ప్రయత్నాలు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇది ఎలా ఉందంటే పై నుంచి నీళ్లు రావు, నక్క దాహం తీరదు అనే విధంగా ఉంది. మూడు సంవత్సరాలుగా జీతాలు లేక పదహారు మంది లెక్చరర్ల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారయ్యింది. వీరికి రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండైనా వేతనాలు చెల్లించే ఏర్పాట్లు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, జరుగుతున్న స్టేట్ ప్లాన్ బడ్జెట్‌లో రు.5.46 కోట్లు బడ్జెట్ పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ అయిన తరువాత కేంద్రం నుండి రావలసిన 20 కోట్ల రూపాయలు వచ్చిన తరువాత తప్పకుండా ఈ మూడు సంవత్సరాలలో వారి బకాయిలు క్లియర్ చేస్తాము. పోతే, కాంట్రాక్ట్ లెక్చరర్స్ మొత్తం 4126 మంది ఉన్నారు. వీరిలో 716 మంది ఒకేషనల్ లెక్చరర్స్, 3410 మంది జనరల్ ఎడ్యుకేషన్ లెక్చరర్స్. వీరికి రూరల్ ఏరియాస్‌లో రు. 6500, అర్బన్ ఏరియాస్‌లో రు. 5500 చొప్పున చెల్లించడం జరుగుతుంది. వీరి వేతనాలు చెల్లింపు నిమిత్తం ప్రతి నెల రు. 2.40 కోట్లు ఖర్చు అవుతుంది. వీరికి చెల్లించవలసిన బకాయిలు 1.90 కోట్లు ఉంది. ఈ మొత్తం ఈ బడ్జెట్‌లో పెట్టి క్లియర్ చెయ్యడం జరుగుతుంది.

శ్రీ చాడా వెంకట్ రెడ్డి: అధ్యక్షా, జి.ఒ.యం.ఎస్.నెం. 212 మరియు 221 ప్రకారం జోన్ నాలుగు లోని 5 మంది లెక్చరర్లను రెగ్యులరైజ్ చెయ్యడం జరిగింది. మిగతా లెక్చరర్లను ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, సదరు జి.ఒల ప్రకారం ఎవరినీ రెగ్యులరైజ్ చెయ్యలేదు. గౌరవసభ్యుల దగ్గర స్పెసిఫిక్‌గా సమాచారం ఉంటే దానిని నాకు పంపిస్తే వెరిఫై చేసి తగిన యాక్షన్ తీసుకుంటాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## ఆర్.టి.సి. వారికోసం డీజిల్ కొనుగోలుపై అమ్మకపు పన్ను తగ్గింపు

స్వల్ప వ్యవధి ప్రశ్న నం. 70–ఎ (2725-డి)

సర్వశ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు), డి. శ్రీధర్ బాబు (మంథని), ఎన్. మనోహర్ (తెనాలి), ఆర్. సూర్యప్రకాశ రావు (రాజమండ్రి), పి. వీరన్న (మహబూబ్‌నగర్) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ.	ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డీజిల్ కొనుగోలు కోసం 19 శాతం అమ్మకం పన్ను చెల్లిస్తున్న విషయం, ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు ఈ శాతం అధికంగా ఉన్నదన్న విషయం వాస్తవమేనా?

ఆ.	అయితే, సంస్థను కాపాడుకోడానికి పన్ను శాతాన్ని తగ్గించేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఇ.	లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**రవాణా శాఖామాత్యులు (శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి)**

అ.	అవునండీ. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి 19.33 శాతం చొప్పున డీజిల్ పై అమ్మకపు పన్నును చెల్లిస్తున్నది. అయితే, కొన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు ఇది అధికంగా లేదు.

ఆ.	లేదండీ.

ఇ.	పన్ను రేటు వినియోగదారులందరికీ వర్తిస్తుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, మంత్రి గారు ఏ.పి.ఎస్.ఆర్.టి.సికి 19.33 శాతం చొప్పున డీజిల్ పై అమ్మకం పన్ను వేస్తున్నట్లు చెప్పారు. రైల్వేస్‌కు దేశం మొత్తం మీద నాలుగు శాతం మాత్రమే వేస్తున్నారు. పైగా, మన రాష్ట్రంలో ఎం వి ట్యాక్స్ కూడా చాలా ఎక్కువగా అంటే 12.5 శాత వుంది. కర్నాటకలో డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ 6 శాతం, తమిళ్‌నాడులో 5.25 శాతం మాత్రమే వుండగా మన దగ్గర ఎం వి ట్యాక్స్ మరియు సేల్స్ ట్యాక్స్ ఎక్కువగా వుండడం వల్లనే ఆర్ టి సి కి నష్టాలు వస్తున్నాయి. పైగా ప్రైవేట్ ఆటోలు, జీపుల కారణంగా గతంలో 75 శాత వున్న ఆకుపెన్సీ రేషియో ప్రస్తుతం 61 శాతానికి పడిపోయింది. రైల్వేలకు ఇస్తున్న మాదిరిగానే ఆర్ టి సి కి కూడా డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్‌ను నాలుగు శాతానికే ఇవ్వడానికి అభ్యంతరమేమిటి? ఈనాడు ఆర్ టి సి సంవత్సరానికి రు. 200 కోట్ల మేరకు నష్టాలో వుండి మొత్తం వెయ్యి కోట్ల రూపాయల నష్టాలో ఆర్ టి సి కూరుకుపోయింది. కాబట్టి ఆర్ టి సి ని రక్షించడం కోసం డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్‌ను, ఎం వి ట్యాక్స్‌ను తగ్గించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలున్నాయా?

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఎం వి ట్యాక్స్ పన్నెండుర శాతం ఉన్న మాట వ్తావమే. ముంబై, మహరాష్ట్రలో 17 శాతం, అలాగే కర్నాటకలో ఆరు శాతం, తమిళ్‌నాడులో 5.5 శాతం, వున్న మాట వాస్తవమే. కాని ఈ ట్యాక్సుల వల్లనే ఆర్ టి సి కి నష్టాలు వస్తున్నాయన్న మాటబ కరెక్ట్ కాదు. ఇక డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ విషయానిక వస్తే తమిళ్‌నాడులో 25 శాతం, కర్నాటకలో 20 శాతం ప్లస్ ఎంట్రీ ట్యాక్స్ ఐదు శాతం కలిపి మొత్త ం 25 శాతం, కేరళలో 24 శాతం, ముంబై మహారాష్ట్ర మెట్రోలో 34 శాతం, రూరల్‌లో 31 శాతం , ఆంధ్రప్రదేశ్‌లో 19.33 శాతం, దానిపై టి ఒ టి కలుపుకుంటే మొత్తం 21 శాతం అవుతుంది. కాబట్టి ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రమే చాలా మెరుగైన పరిస్థితిలో వున్నాము.

ఉ.10.40

ఎపిఎస్ఆర్‌టిసి విషయంలో డీజిల్‌కు సంబంధించిన సేల్స్ ట్యాక్స్‌ను తగ్గిస్తారా అని గౌరవ సభ్యులు అడిగారు. ఈ ట్యాక్స్ వల్లే ఆర్‌టిసి కి నష్టం వస్తోందంటే తప్పని సరిగా తగ్గిస్తాం . దానికి వేరే కారణాలు కూడా వున్నాయి. వెయ్యి కోట్ల నష్టాలలో వున్న ఈ సంస్థను పరిరక్షించడానికి ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రెండు మాసాలలో ఇంటెరిమ్ రిపోర్టు, ఆరు మాసాలలో పూర్తి రిపోర్టు ఇవ్వాలని వారిని ఆదేశించడం జరిగింది. ఆ రిపోర్టు రాగానే దాని ప్రకారం ఇంప్లిమెంటు చేయడా నికి సిద్ధంగా ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడుః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, ట్యాక్స్ వల్లే కాదు, ఇతర కారణాల వల్ల కూడా ఆర్‌టిసి కి నష్టాలు వస్తున్నాయనే మాట చెప్పారు. ఆటోలు, సెవెన్ సీటర్స్, ప్రైవేటు బస్సులు ఇష్టం వచ్చినట్లుగా రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతున్నాయి. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రైవేటు ఆపరేటర్స్ పర్మిట్స్ లేకుండానే తమకు ఇష్టం వచ్చినట్లుగా బస్సులు నడుపుతున్నారు, అటువంటి వాహనాలను మీరు కంట్రోల్ చేయడం లేదు . వాటిని కంట్రోల్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అదే విధంగా నష్టాలలో వున్న ఆర్‌టిసి ను కాపాడడానికి ట్యాక్స్‌ను కూడా తగ్గించాలి. ట్యాక్స్‌ను తగ్గించకుండా దాన్ని ఏవిధంగా కాపాడుతారు? కావున ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి తప్పకుండా ఆర్‌టిసి విషయంలో డీజిల్‌కు సంబంధించిన సేల్స్ ట్యాక్స్‌ను తగ్గించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు ః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పిన సమాధానంలో ప్రత్యేకంగా ఇప్పుడు the need of the hour is to safeguard the RTC. దీన్ని బట్టి చూస్తే డీజిల్‌పై వున్న 19.33 శాతం సేల్స్ ట్యాక్స్‌ను తగ్గించవలసిన అవసరం ఎంతైనా వుంది. భారతదేశ ఆర్థిక విధానాల ప్రకారం ఫ్యూయల్‌కు సంబంధించి ప్రతి పదిహేను రోజులకొకసారి రెవ్యూ ఉండడం వల్ల ప్రతిసారి కూడా ఒక రూపాయి, అర్థ రూపాయి పెరగడం జరుగుతోంది. దీని వల్ల డీజిల్ రేటు పెరగడం, సేల్స్ ట్యాక్స్ ఎక్కువ కావడం, తత్ఫలితంగా ఆర్‌టిసి కి ఛార్జీల పెంచవలసి రావడం, అల్టిమేట్‌గా దీని ఎఫెక్ట్ కామన్ మేన్, ప్యాసింజర్స్ మీద పడుతోంది. ట్యాక్స్ విషయంలో మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చి చెప్పారు మంత్రిగారు. R.T.C. is supposed to be poor man's transport. We have to safeguard this organization. So, మేము ఒకటే అడుగుతున్నాం . ఈ డీజిల్‌కు సంబంధించిన సేల్స్ ట్యాక్స్ పర్సంటేజీని తక్కువ చేస్తే తప్పకుండా ఈ ఆర్‌టిసి కి వయబిలిటీ వస్తుంది . ఈనాడు ఏదైతే ఆర్‌టిసి ను నడుపుతున్నామో, దాని వల్ల ఎంతోమంది ప్రయోజనం పొందుతున్నారు. కేవలం పూర్‌మేన్ మాత్రమే కాదు, పోలీసు వాళ్లకు ఉపయోగపడుతోంది, పబ్లిక్ రెప్రజెంటేటివ్స్‌కు ఉపయోగపడుతోంది, స్కూల్ స్టూడెంట్స్‌కూ ఉపయోగపడుతోంది, అనేక విధాలుగా కన్‌సెషన్స్ ఇస్తున్నాం . కావున ఈ సంస్థను పరిరక్షించవలసిన బాధ్యత మన పైన వుంది. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి డీజిల్‌కు సంబంధించిన సేల్స్‌ట్యాక్స్‌ను తగ్గించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ ఎం . వెంకట రమణ (కూచినపూడి) ః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతూ, మన రాష్ట్రంలో ఆర్‌టిసి విషయంలో డీజిల్‌కు సంబంధించి 19.33 శాతం సేల్స్ ట్యాక్స్ వేస్తున్నాం, ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో ఇంకా తక్కువగానే వుందని, మిగతా రాష్ట్రాలలో ఎక్కువగానే వుందని చెప్పారు. అధ్యక్షా, అక్కడ సేల్స్ ట్యాక్స్ ఎక్కువగా వుంటే మోటారు వెహికి ల్ ట్యాక్స్ తక్కువగా వుంటుంది, మోటారు వెహికిల్ ట్యాక్స్ ఎక్కువ వుంటే సేల్స్ ట్యాక్స్‌ను మినిమమ్ చేసి వసూలు చేస్తారు. కాబట్టి మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చడం సరైనది కాదు. మన రాష్ట్రంలో ఆర్‌టిసి విషయంలో మోటారు వెహికిల్ ట్యాక్స్ అని , సేల్స్ ట్యాక్స్ అని రెండు రకాలుగా ఎక్కువగానే వసూలు చేస్తున్నారు. ఆర్‌టిసి విషయంలో డీజిల్‌కు సంబంధించి సేల్స్ ట్యాక్స్‌ను తగ్గిస్తారా? అని సభ్యులు అడిగితే, మిగతా కన్జ్యూమర్స్‌లాగే ఆర్‌టిసి ను కూడా ట్రీట్ చేస్తామని మంత్రిగారు సమాధానం చెప్పారు. ప్రభుత్వం ఆర్‌టిసిని ప్రతి విషయంలోనూ వాడుకుంటోంది, అనేక విధాలుగా ప్రభుత్వం రాయితీలు ఇస్తూ తిరిగి ఆ మొత్తాన్ని సంస్థకు చెల్లించడం లేదు. రాష్ట్రంలో నలుమూలల నుంచి 1.17 కోట్ల మంది ప్రయాణీకులు ఈ ఆర్‌టిసి బస్సుల్లో తిరుగుతున్నారు. 1995 లో ఈ సంస్థ రూ. 6కోట్ల లాభాలలో వుండగా, 2004 సంవత్సరంలో 1042 కోట్ల నష్టాలలో కూరుకుపోవడంలో ప్రభుత్వ పాత్ర కూడా వుందనే విషయాన్ని మంత్రిగారు గుర్తించాలని కోరుతున్నాను. ఈరోజు రైల్వేస్ కు సంబంధించి నాలుగు శాతం సేల్స్ ట్యాక్స్ వసూలు చేస్తే, మన దగ్గర 19.33 శాతం వసూలు చేయడం దురదృష్టకరం . ధనికులు ప్రయాణం చేసే విమానాలకు సంబంధించిన ఫ్యూయల్‌పై కూడా ఇరభై రోజుల క్రితం సేల్స్ ట్యాక్స్ ను తగ్గించారు. కాని మన ప్రభుత్వం ఆర్‌టిసి విషయంలో డీజిల్‌కు సంబంధించి సేల్స్ ట్యాక్స్‌ను తగ్గించడం లేదు. ఈరోజు ప్రభుత్వం ఆర్‌టిసి బస్సులలో వికలాంగులకు, విద్యార్థులకు, ఇతరత్రా రాయితీలు ఇవ్వడం, తిరిగి ఆ మొత్తాన్ని రియాంబర్స్ చేయకపోవడం వల్ల ఈ సంస్థ నష్టాలలో కూరుకుపోయింది. దాదాపు రూ. 1000 కోట్లు నష్టం వస్తే దాంట్లో రూ. 390 కోట్లు మాత్రమే రియాంబర్స్ చేశాం . ఆర్‌టిసి ని ఎన్ని

విధాలుగా వాడుకున్నా సేల్స్ ట్యాక్స్‌ను తగ్గించడం లేదు. మీరు ప్రసుత్తం వసూలు చేస్తున్న 19.33 శాతాన్ని 5శాతానికి తగ్గించండి, ఆవిధంగా చేస్తే ఆర్‌టిసి కి రూ. 150 కోట్లు మిగులుతుంది, దాని వల్ల సంస్థ వయబుల్ అవుతుంది . కావున మంత్రిగారు ఆ దిశలో చర్యలు తీసుకుని ఆర్‌టిసి ని కాపాడాలని కోరుతున్నాను.

SRI N.MANOHAR: Sir, basically the support to the R.T.C. should come from the Government. It is very important because it provides so many services and transportation to poor people. Regarding awards received, during the last 14 years R.T.C. is No.1 in the country. In terms of KMPL they are using-- this is today's newspaper and it says that 65% has been achieved. Unfortunately the Corporation has not been receiving the amount of support that should have been received. I earnestly request the Government to please provide the duty concession on the sales tax on the diesel that they are purchasing. The consumption is very high and it should benefit everyone.

Sir, there is a small submission. During the last four years R.T.C. purchased 6000 additional buses. But today's newspaper says that they have finalised only 627 buses. This is not at all sufficient for us to serve the needs of the poor people. I request the Hon'ble Minister for Transport and the Hon'ble Minister for Finance to be considerate when comes to APSRTC.

Thank you, Sir.

శ్రీ టి . జీవన్ రెడ్డి (జగిత్యాల) : అధ్యక్షా, మన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఒకవైపు మోటారు వెహికిల్ ట్యాక్స్, అదే విధంగా డీజిల్‌కు సంబంధించిన సేల్స్ ట్యాక్స్ ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినపుడు అదనంగా భారం పడడం, వీటికి తోడు ప్రభుత్వం విద్యార్థులకు, వికలాంగులకు ఇతరత్రా రాయితీలు ప్రకటించడం, రాయితీలు ఇచ్చిన మేరకు ఆర్‌టిసి కి తిరిగి చెల్లించకపోవడం వల్ల నష్టాల బారిన పడుతోంది. దానికి తోడు ప్రధానంగా గత ప్రభుత్వ కాలంలో ముఖ్యమంత్రిగారు జిల్లా పర్యటనలకు వెళ్లినపుడు, సమావేశాలకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలను తరలించడానికి ఆర్‌టిసి బస్సులను మోబలైజ్ చేయడం జరిగింది. ప్రభుత్వం ఈవిధంగా ప్రజలను మోబలైజ్ చేయడానికి ఆర్‌టిసి బస్సులను వాడుకుని చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించకపోవడం వల్ల సంస్థపై భారం పడింది. ఆవిధంగా ప్రభుత్వం నుంచి ఆర్‌టిసి కి చెల్లించవలసిన బస్ రెంటల్స్ మొత్తం ఏమేరకుంటుంది? అది ఎప్పటిలోగా చెల్లించడానికి చర్యలు తీసుకుంటారు? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, మన స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ దేశంలోనే అది పెద్ద కార్పొరేషన్. 1.20 లక్షల మంది దీంట్లో పని చేస్తున్నారు, మొత్తం 19వేల బస్సులు తిరుగుతున్నాయి . ఈరోజు ప్రైవేటు వెహికిల్స్‌కు సంబంధించి మోటార్ వెహికిల్ ట్యాక్స్ 9శాతం వసూలు చేస్తున్నారు, ఆర్‌టిసి విషయంలో 12.5శాతం వసూలు చేస్తున్నారు, ఇది చాలా అన్యాయం . సోషియల్ రెస్పాన్సిబిలిటీతో పని చేస్తున్నటువంటి సంస్థ ఈ కార్పొరేషన్. మనం దాదాపు రూ. 300 కోట్ల వరకు రాయితీలు ఇస్తున్నాం గాని తిరిగి దానికి చెల్లించడం లేదు. ఆర్‌టిసి కి సంబంధించి డీజిల్‌పై సేల్స్‌ట్యాక్స్‌ను తగ్గించవలసిన అవసరం వుంది. మంత్రిగారు మహారాష్ట్రను ఉదాహరణగా చెబుతున్నారు. మహారాష్ట్రలో రాయితీలకు సంబంధించి కార్పొరేషన్‌కు నూటికి నూరు శాతం పేమెంటు చేస్తారు, కాని మనం కేవలం యాభై శాతం మాత్రమే పే చేస్తున్నాం . ప్రైవేటు వెహికిల్స్ కు సంబంధించి మోటార్ వెహికిల్ ట్యాక్స్ 9శాతం వుంది, అదే ఆర్‌టిసి కి సంబంధించి 12.5 శాతం వుంది, ఇదెక్కడి న్యాయం అధ్యక్షా?
ఉ.10.50

శ్రీ ఎస్ ఉదయభాను (జగ్గయ్యపేట): అధ్యక్షా, ఎపిఎస్‌ఆర్‌టిసి సంస్థకు సుమారుగా రు.1000 కోట్ల వరకు నష్టాలు వచ్చాయి. వాటిని భర్తీ చేయాలంటే డీజిల్ కాకుండా స్పేర్ పార్ట్స్, టైర్లకు సంబంధించి సేల్స్ టాక్సులో మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను. దాని ద్వారా ప్రభుత్వానికి నష్టం ఉన్నా వేరే వాటిలో ఆ ఆదాయం వస్తుంది. ఆర్‌టిసి నిలబడాలంటే వేరే మార్గం లేదు. ఈ మధ్య చాలాసార్లు హై పవర్ కమిటీ రిపోర్టు రావాలని చెప్పి ప్రభుత్వం తాత్సారం చేస్తుంది. సేల్స్ టాక్సు

మినహాయింపు ఇస్తే బ్రతికి బయట పడుతుంది. ఈ రు.1000 కోట్లు లాస్ వచ్చింది. డీజిల్ కాకుండా స్పేర్ పార్ట్స్, టైర్ల మీద కూడా సేల్స్‌టాక్సులో మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): ఇది చాలా ప్రాముఖ్యత గల అంశం . అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. కుంటివాళ్లు గుడ్డి వాళ్లు, ప్రజా ప్రతినిధులను మోసుకుపోతున్న బస్సు. మంత్రిగారికి ఆర్‌టిసి మీద ప్రేమ ఎక్కువ ఉంది.గత సమావేశంలో దీని గురించి షార్ట్ డిస్కషన్ కోసం అడిగాము. రైల్వే డీజిల్‌కు 4 శాతం , విమానాలకు కొత్త రకమైన రాయితీ ఇవ్వబోతున్నాము. మనకు 9 శాతం పైచిలుకు ఉంది. రు.125 కోట్లు ఆదా అవ్వడానికి అవకాశం ఉంది. వాటి గురించి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు? నిన్నగాక మొన్న బస్సులు తగుల పెడితే రు.25 కోట్లు నష్టం జరిగింది. ఆసియా ఖండంలో ప్రముఖ్యమైన అతి పెద్ద రవాణా సంస్థ. రైల్వేకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మాదిరిగా , రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ఇచ్చి ఆదుకుంటారా? లేదా? ఆక్యుపెన్సీ తగ్గిపోతుంది. పెద్దల బస్సులు నడుస్తున్నాయి. దీనిని రక్షించండి. ఆర్‌టిసి సంరక్షించేందుకు చేసిన స్ట్రైకులలో జైలుకు వెళ్లాము కాబట్టి ఏ సందర్భం అయినా దానిమీద ప్రేమతో మాట్లాడుతున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఆసియా ఖండంలోనే అతి పెద్ద రవాణా సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ. దీనిని కాపాడవలసిన బాధ్యత ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉంది. అందువల్ల ప్రయివేటు వారికి ఇచ్చే రాయితీలకు వీటికి తేడా ఉండవలసిన అవసరం ఉంది. స్కూలు పిల్లలకు, వికలాంగులకు రాయితీలు ఇస్తున్నాము. అంటే ప్రభుత్వం దీనిని ఉపయోగించుకుంటుంది. వీటి విషయంలో అమ్మకం పన్ను తగ్గిస్తే బాగుంటుంది. తద్వారా కొంత ఆదా అవుతుంది. నష్టాల నుండి బ్రతికి బయట పడడానికి వీలవుతుంది. దాని మీద ఉద్యోగ సంఘాల వారు ఆందోళనకు దిగబోతున్నారు. దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్ సర్, ఆర్‌టిసి ఇంపార్టెంట్ ఆర్గనైజేషన్ అని మనందరికి తెలుసు. కోట్లాది మంది ప్రతి రోజు ట్రాన్స్‌పోర్ట్ చేసే ఆర్గనైజేషన్. రోడ్ల మీద అదర్ వెహికిల్సు కూడా పెరిగాయి. టాక్సు రిడక్షన్ చేయకపోతే ఆర్‌టిసి బ్రతకదని చెబుతున్నారు. అందులో కొంత వాస్తవం లేదని కాదు. అదర్ థింగ్సును రెగ్యులేట్ చేయడానికి గవర్నమెంట్‌లో డిఫికల్టీస్ ఉన్నాయి. గతంలో నేను క్యాబినెట్ సబ్ కమిటీలో మెంబర్‌గా ఉన్నప్పుడు వాటిని పరిశీలించడం జరిగింది. ఆ రోజు రు.100 కోట్లు గవర్నమెంట్ నుండి ఇప్పించడం జరిగింది. నా రెక్వెస్ట్ ఏమంటే టాక్స్ రిడక్షన్ చేస్తే ఆర్‌టిసికి కొంత లాభం అవుతుంది. అదర్ పాయింట్సు నుండి కొంత కాంపిటేటివ్‌గా తయారు చేయడానికి మనం సబ్సిడీ పార్ట్ పెంచవలసిన అవసరం ఉంది. మనం బడి పిల్లలకు, వికలాంగులకు కొంత కన్‌సెషన్ ఇచ్చాము. వాటి పైన రు.100 కోట్లు ఇవ్వడం జరుగుతుంది. యూటిలైజేషన్ కరెక్ట్‌గా అసెస్ చేసి దాని ప్రకారం మనం డబ్బులు ఇస్తే బాగుంటుంది. దాని మూలంగా ఆర్‌టిసి బ్రతకడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా నష్టాలు తగ్గించడానికి అవకాశం ఉంటుంది. దీనిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.సత్యనారాయణ రావు: అధ్యక్షా, ఆర్‌టిసి ఛైర్మన్‌గా నాలుగు సంవత్సరాలు చేశాను. నేను దానిలో సాధక బాదకాలు చూశాను. వారు చెప్పే ఆవేదనను నేను కూడా సపోర్టు చేస్తున్నాను.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి: అధ్యక్షా, పోయిన సెషన్‌లో షార్ట్ డిస్కషన్ కొరకు సభ్యులు అడిగినప్పుడు, మీరు ఏ విధంగా నిర్ణయిస్తే ఆ విధంగా చేసుకుందామని అనుకున్నాము. సభలో సమయం లేకపోవడం వల్ల డిస్కషన్ జరగలేదు. కాని ఇప్పుడు దాదాపుగా షార్ట్ డిస్కషన్‌లాగా జరిగింది. సభ్యులందరూ మాట్లాడుతున్నారు. హైదరాబాదులో ఒక సామెత ఉంది.

کرے داڑھی والے پکڑے گئے مونچھ والے ۔

గడ్డం ఉన్న సాధు తప్పు చేస్తే అక్కడున్న మీసాల వాడిని పట్టుకు పోయాడంట. ఎందుకంటే మీసాలున్న వాడికి పౌరుషం కనపడుతుంది. నాకు గడ్డం లేదు, మీసాలు లేవు. చంద్రబాబు నాయుడుగారికి గడ్డం ఉంది, రాజశేఖర్ రెడ్డి గారికి మీసం ఉంది. తొమ్మిది సంవత్సరాల వారసత్వంగా నాకు రు.1100 కోట్ల నష్టంతో ఆర్‌టిసిని అప్పచెప్పారు. దాని గురించి చాలా కష్టంగా ఉందని ముఖ్యమంత్రిగారికి అనేక సందర్భాలలో నేను చెప్పాను. సభలో అందరి ఆవేదన అదే విధంగా ఉంది. ఏ పరిస్థితులలో అయినా ఆర్‌టిసిని పరిరక్షిస్తామని తెలుపుతున్నాను. దానిని మీరంతా అప్రిషియేట్ చేస్తారని అనుకుంటున్నాను. గతంలో ఉన్న ప్రభుత్వం కాని, కాంగ్రెసు ప్రభుత్వం కాని ఇంత పెద్ద యెత్తున ఆర్‌టిసిని పరిరక్షించడానికి సరైన చర్యలు తీసుకోలేదు. మొన్న మేము రు.167 కోట్లు అంటే యాభై శాతం సబ్సిడీ ఇచ్చి డబ్బును రిలీజ్ చేయడం జరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లుగా రెండు పర్యాయాలు డీజిల్ రేటు రు.4.60 పైసల వరకు పెరిగితే ఒక్క నయాపైసా ఛార్జీలు కూడా పెంచలేదు. ఇంక్లూడింగ్ బస్సులు ధ్వంసం అయితే రు.20 కోట్లు నష్టపోయినా ఛార్జీలు పెంచలేదు. డీజిల్ రేటు పెరగటం వల్ల రు.108 కోట్లు అదనంగా భారం పడింది. కాబట్టి మొట్టమొదటి సారి ఆర్‌టిసిని పరిరక్షించడానికి గాను రు.125 కోట్లు ప్రభుత్వం యొక్క సహకారాన్ని అప్పు రూపంలో ఇవ్వడం జరిగింది. ఏ అంశం అయినా ఫరవాలేదు. టాక్సు అయినా, ఏ విషయమైనా హై పవర్ కమిటీ ఇచ్చే రిపోర్టు ఆధారంగా చేసుకొని ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయడానికి సిద్ధంగా ఉందన్న విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.
ఉ.11.00

అధ్యక్షా, దానికి కూడా కాలపరిమితిని విధించి ఇంటీరియమ్ రిపోర్టు రెండు మాసాలలో రావాలని, తాత్సారం చేస్తున్నామని ఎవరో అన్నారు. తాత్సారం చేసే ప్రసక్తి లేదు. రెండు మాసాలలో ఇంటీరియమ్ రిపోర్టు వచ్చి తీరుతుంది. ఆరు మాసాలలో పూర్తి రిపోర్టు వస్తుంది. అది రాగానే అందులో ఒకవేళ రిపోర్టులో ట్యాక్స్ రేటు డిడక్షన్ విషయం ప్రస్తావిస్తే మేము వెనుకంజ వేసేది లేదు అనే విషయకూడా ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. Public Transport should be encouraged... అని చెప్పారు మిత్రులు. మనం పబ్లిక్ ట్రాన్స్‌పోర్టుని ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుంది. కాబట్టి తప్పనిసరిగా దీనిని కేవలం ట్యాక్స్ నుండి డిడక్షన్ చేయడమే కాకుండా సామర్థ్యాన్ని పెంచుకోవలసిన అవసరం వుంది. ఆక్యుపెన్సీ రేషియో పెంచుకోవలసిన అవసరం వుంది. నేను ఇవాళ I am proud to say. that ప్రభుత్వం వచ్చిన తరువాత మేము తీసుకున్న చర్యల మూలంగా మూడు శాతం ఆక్యుపెన్సీ రేషియో పెరిగింది అనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఎందుకంటే ఒక శాతం పెరిగితే నలభై ఏడు కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. మూడు శాతం పెరిగింది కాబట్టి ఆ క్రమంలో తప్పనిసరిగా ఏపియస్ఆర్‌టిసి., పూర్వ వైభవానికి వస్తుందని చెప్పి ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ డీజిల్ సేల్స్ ట్యాక్స్ విషయం గాని, మోటార్ వెహికల్స్ ట్యాక్స్ డిడక్షన్ విషయం గాని రేపు రిపోర్టు వచ్చిన తరువాత చూడాలి.

మిస్టర్ స్పీకర్ : మిగతా స్పేర్స్‌ని ఏవైతే మీరు కొనుగోలు చేస్తారో, వాటి పైన కూడా సేల్స్ ట్యాక్స్ తగ్గించండి.

( అంతరాయం )

శ్రీ యస్. సంతోష్ రెడ్డి : ఇక్కడ ఫ్రీడం ఫైటర్స్‌కి మనం వెసులుబాటు కల్పిస్తున్నాము. ఫిజికల్లీ హేండీకాప్డ్ వున్న వారికి వెసులుబాటు కల్పిస్తున్నాము. అదే విధంగా శాసనసభ్యులకు, జర్నలిస్టులకు కూడా ఇస్తున్నాము. ఈ విధంగా ఇచ్చే దానికి మునుపెన్నడూ కూడా వంద కోట్ల రూపాయలు ఇవ్వలేదు. మరి మనం నూట అరవై ఏడు కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగింది కాబట్టి ......

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారూ, కంప్లీట్ చెయ్యండి. Please complete.

శ్రీ యస్. సంతోష్ రెడ్డి : రియంబర్స్‌మెంట్ 167 కోట్ల రూపాయలు ఇచ్చాము. రిపోర్టు ఎందుకంటే దేనికైనా ఒక సైంటిఫిక్‌గా, మనకు ఆధారాలతో వుండాలి. వూరికే నేను ఏకపక్షముగా, నియంతృత్వముగా ......

( శ్రీమతి కొండా సురేఖ నుండి అంతరాయం )

MR. SPEAKER : Yes, please address the Chair. మినిష్టరు గారు మాట్లాడుతున్నారు. మీరు కూర్చోండి. సురేఖ గారూ చాలా సప్లిమెంటరీస్ వచ్చాయి.

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి : సురేఖ గారికి నేను చెప్పాను.

کرے داڑھی والے پکڑے گئے مونچھ والے ۔

ముఖ్యమంత్రికి కార్యక్రమాలు వున్నా, మంత్రుల కార్యక్రమాలు వున్నా, ప్రధానమంత్రి కార్యక్రమం వున్నా ఏపియస్ఆర్‌టిసి., డబ్బులు తీసుకోకుండా ఎవరికీ ఇవ్వడానికి ఆస్కారం లేదు. ఆ విధంగా ఇచ్చారంటే నాకు నమ్మకం లేదు. పరిశీలిద్దాము. ఆ విధంగా వుంటే ఎంక్వయిరీ చేయిద్దాము. ఒకవేళ ఆ విధంగా వుంటే వెరిఫై చేయిద్దాము.

( అంతరాయం )

MR. SPEAKER : Don't get into other things.

శ్రీ యస్. సంతోష్ రెడ్డి : జీవన్ రెడ్డి గారూ, ఏదైనా అథెంటిక్‌గా వుండాలి. అశాస్త్రీయమైన అంశాల పైన వద్దు. ఎందుకంటే ఏదైనా .....

MR. SPEAKER : Please complete now.

( అంతరాయం )

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ, కంప్లీట్ చెయ్యండి.

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, ఎన్ని కష్టాలు వున్నా, నష్టాలు వున్నా ........

( అంతరాయం )

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, ఆరు మాసాలలో బస్సు ఇస్తామని చెప్పారు. ఇంతవరకూ ఇవ్వలేదు.

( అంతరాయం )

శ్రీ యస్. సంతోష్ రెడ్డి : అధ్యక్షా, ఎన్ని కష్టాలు వున్నా, నష్టాలు వున్నా ఏపియస్ఆర్‌టిసి., ప్రయాణీకులకు మెరుగైన సేవలను అందించడానికి గరుడ బస్సు, హైటెక్ బస్సు, సెమీ లగ్జరీ బస్సులతోబాటు మేము రెండువేల బస్సులను ఈ సంవత్సరము కొనుగోలు చేయడానికి ప్లాన్ చేస్తున్నాము. కాబట్టి దీనిలో ఈ నష్టాలను భర్తీ చేసి, సామర్థ్యాన్ని పెంచుకుంటాము.

ఆక్యుపెన్సీ రేషియోను పెంచుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. మెరుగైన సేవలు అందించడానికి ప్రయత్నం చేస్తున్నాము. నష్టాల బాట నుండి గట్టెంక్కించడానికి, ఆర్టిసి.,కి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇందులో ఎవరికీ సందేహం అక్కరలేదు. మీ అందరి సహకారాలు కూడా నేను అభ్యర్థిస్తున్నాను. మీరందరూ అర్థం చేసుకోవాలి. కాబట్టి దయచేసి అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER : Short Notice Question No.70(B) is withdrawn at the request of the Member.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ గారూ, ఇప్పుడు ఇంపార్టెంట్ ఇష్యూ పైన డిబేట్ జరుగుతుంది. తమరు నిన్న కూడా చూశారు. నిన్న కూడా కంప్లీట్ చేసుకుందామంటే కుదరలేదు. ఈ రోజు కూడా పదకొండు గంటలు అవుతుంది. తొందరగా మనం డిబేట్ పైన తీసుకున్నట్లయితే, ఈ రోజు అయినా దానిని క్లోజ్ చేయాలి.

( At this juncture, some of the Telugu Desam Party Members sought clarification from the Chair as to whether the Second SNQ posted for the day would be taken up or not )

MR. SPEAKER : I have already informed to the House that SNQ.No. 70 (B) has withdrawn at the request of the Member. You all know the practice. If any Member requests for either postponement or for withdrawal of any question, the Chair will oblige the same. మెయిన్ డిబేట్ ఈ రోజు కంప్లీట్ చేసుకోవాలనేదే మా యొక్క రిక్వెస్ట్. other public issues చాలా వున్నాయి. అవన్నీ టేకప్ చేయాలి.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు

(అనుబంధము – 1)

MR. SPEAKER : Now Zero Hour. Only two minutes is allotted to each Member.

## జీరో అవర్

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి (అద్దంకి) : అధ్యక్షా, ఇది నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి సంబంధించిన విషయం. ఐదు జిల్లాలకు సంబంధించిన ప్రధానమైన సమస్య. ఇక్కడకు వచ్చేసరికి ఈ మధ్యనే మంత్రిగారు ఇక్కడే వున్నారు. లక్ష్మయ్య గారు, రోశయ్య గారు వున్నారు. వారిని కూడా కలవడం జరిగింది. ఈ సమస్య పైన చాలా విచిత్రమైన సంఘటన ఏమిటంటే వాళ్లు అక్కడ నీళ్లు లేవని చెప్పి ఒప్పుకొని, దానికి సంబంధించి అధికారులతో మాట్లాడడం జరిగింది. రెండు రోజుల క్రితము రైట్ కెనాల్‌ను క్లోజ్ చేశారు. ప్రకాశం, గుంటూరు జిల్లాలకు వెళ్లే నీటిని ఎందుకు క్లోజ్ చేశారో అర్థం కాని విషయం. ఇది మంత్రిగారు చెప్పాలి. అదే విధంగా లెఫ్ట్ కెనాల్‌కి వచ్చేసరికి మనం నల్గొండ జిల్లా కాని, ఖమ్మం జిల్లా కాని, కృష్ణా జిల్లా కానివ్వండి ఈ మూడు జిల్లాలకు ఆ నీటి మీదే సాగునీటి కొరకు గాని, మంచినీటి కొరకు గాని రెండింటికీ కూడా ఆధారపడ్డ విషయం మీకందరికీ తెలియంది కాదు. అయితే సర్‌ప్రైజింగ్‌గా రైట్ కెనాల్‌కి కూడా ఒక నెల ఆలస్యంగా నీళ్లు ఇచ్చారు. ఇచ్చిన తరువాత ఒక చీఫ్

ఇంజనీరుని, అదే విధంగా  ఒంగోలు నుండి సూపరెంటెండింగ్ ఇంజనీర్ని, నర్సరావుపేట దగ్గర వున్న లింగంగుంట సూపరెంటెండింగ్ ఇంజనీర్ని, వారి సిబ్బందిని అందరినీ కూడా మంత్రిగారు పరిశీలన చేయమని చెప్పడం జరిగింది.  అందరూ గత శనివారం నాడు ప్రకాశం జిల్లాకు రావడం జరిగింది.  అద్దంకి ఏరియాలో కెనాల్ చూశారు. నేను చాలా స్పష్టంగా వారిని రిక్వెస్ట్ చేశాను.  ఇరిగేషన్ అధికారులే కాకుండా అగ్రికల్చర్ డిపార్టుమెంట్ను, రెవిన్యూ డిపార్టుమెంట్ వారిని కూడా జాయింట్ ఇన్స్పెక్షన్ పెట్టి వారికి నీళ్లు అవసరమయితేనే మీరు ఇవ్వండి అని చెప్పడం జరిగింది.  వారు అక్కడకు రావడం జరిగింది.  నీళ్లు నేరుగా మాగాణి భూములకు వచ్చి వుంటే, ఆ ప్రాంతానికి వచ్చి చూసి నీళ్లు చాలా అవసరమని చెప్పి అక్కడి అగ్రికల్చర్ డిపార్టుమెంట్ వారు, రెవిన్యూ డిపార్టుమెంట్ వారు గాని, ఆ రోజున జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వానికి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. సర్ప్రైజింగ్గా రెండు రోజుల క్రితము కెనాల్ కట్టివేశారు.  మరలా అది బిల్డప్ చేసుకోవాలంటే శ్రీశైలంలో నీళ్లు సఫిషియంట్గా నీళ్లు పెట్టుకొని మీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నేను అడుగుతున్నాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారు మాట్లాడుతున్నారు, let him complete. వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి : ఇది చాలా సీరియస్ అయిన సమస్య.  రైతాంగానికి, మంచినీటికి సంబంధించిన సమస్య. రెండు ఇస్యూలు దీనిలో వున్నాయి.  దీనిలో ప్రభుత్వానికి ఒక స్పష్టత వుండాలి.  మిస్ మేనేజ్మెంట్ వల్ల క్రిందకి నీళ్లు ఇవ్వలేకపోతున్నారు.   పోనీ అక్కడ శ్రీశైలం ప్రాజెక్ట్లో నీళ్లు లేకుండా వుండి, ఇవ్వలేమని అంటే అది ఒక భాగం గాని స్పష్టంగా ఇప్పుడు 106 టియంసి.,లు ఇప్పుడు వున్నాయి.  వాళ్లకి విషయం అర్థం కావాలి.  ఇంత ప్రాధాన్యత వున్న సమస్యను మీరు డీవియేట్ చేయడం మాకు కొంచెము టైం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ : ఇది జీరో అవర్.  ఇంపార్టెంట్ అంటే మీరు వేరే రూపంలో రండి.  తొందరగా పూర్తి చేయండి.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి : అధ్యక్షా, సాగర్ లెఫ్ట్ కెనాల్కి వచ్చేసరికి అక్కడ కూడా సిపిఐ, సిపిఐ(యం) నాయకులు కూడా రిక్వెస్ట్ చేస్తున్నారు.  దానిలో మూడు వేలకు పైగా  నీళ్లు ఇస్తామని చెప్పి చెబుతున్నారు.  ఎక్కువ నీళ్లు ఇస్తే తప్ప ఆ కెనాల్కి  క్రిందదాకా పోయే పరిస్థితి లేదు.  ఎంజాయ్ చేసిన వారే ఎంజాయ్ చేస్తూ వుంటారు గాని క్రిందకి టేలాండ్కి వచ్చేసరికి నీళ్లు పోలేని పరిస్థితిని మనం గమనిస్తూ వున్నాము. ముఖ్యంగా ప్రకాశం జిల్లాకు వచ్చేసరికి అద్దంకి బ్రాంచ్ కెనాల్ గాని, దర్శి బ్రాంచ్ కెనాల్ గాని, పమిడిపాడు బ్రాంచ్ కెనాల్ గాని, ఒంగోలు బ్రాంచ్ కెనాల్ గాని వీటన్నింటిపైనా ఇరిగేషన్తోబాటు డ్రింకింగ్ వాటర్కి సంబంధించి జూపాడు ప్రాజెక్ట్ కాని లేక లక్ష్మీపురం ప్రాజెక్ట్ గాని, గంగవరం ప్రాజెక్ట్ గాని, కురిచేడు ప్రాజెక్టు కానివ్వండి, అదే విధంగా దర్శి ట్యాంక్ క్రింద కూడా 160 ఎకరాలకు పైగా మంచి నీటికి దాని పైన ఆధారపడి వున్నారు.
ఉ.11.10

అధ్యక్షా,  మంచినీటి మీదే ఆధారపడి ఉన్నారు.  అదే విధంగా ఒంగోలు ట్యాంకు మనందరకు తెలుసు.  మేము ప్రతిసంవత్సరం చాలా ఇబ్బందులు పడేవాళ్లం.  నీళ్లు తక్కువ ఉన్నప్పుడు  డెస్క్ స్టోరేజ్ నుండి  లిఫ్ట్ చేసి  నీళ్లు పంపించిన సంధర్భాలు ఉన్నాయి.  మంత్రి గారు వెంటనే స్పందించి  ఈ వాటర్ ఎక్కడికి పోతుందనే విషయం తెలపాలని  అదే విధంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరుతున్నాను.  ఈ విషయమై ఆలోచన లేకుండా, ఒక అవగాహన లేకుండా పోతే రైతుల జీవితాలతో చెలగాటం ఆడుకునే పరిస్థితి వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన విషయం తప్పనిసరిగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలోని గూడెం కొత్త వీధి మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో వ్యాన్‌లో ప్రయాణిస్తుండగా ఆరుగురు మహిళలు చనిపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: This is zero hour. The Government cannot reply more than this in zero hour. These are well-established norms. I am sorry మీరు ఒక వేళ మీటింగ్ పిలవాలంటే నన్ను కలవండి. In zero hour the Ministers will make a note of it but you cannot compel any thing more than this.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, గత సోమవారం నాడు విశాఖపట్నం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో కొత్త వీధి మండలంలో ఆర్మీ నగర్‌లో వ్యాన్ బోల్తా పడి 6 మంది గిరిజనులు అక్కడికక్కడే చనిపోయారు. 5 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వారిని విశాఖపట్నం లోని కింగ్ జార్జి హాస్పిటల్‌కి తరలించారు. ఇంకొక 17 మందిని ఆర్మీనగర్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. దీనికి కారణం ఏమిటంటే, గిరిజన ప్రాంతాలలో సరైన సౌకర్యాలు లేవు. సరైన సౌకర్యాలు లేని పరిస్థితి గత ప్రభుత్వం చేసింది. కొత్త ప్రభుత్వం రవాణా సౌకర్యాలు కలుగజెయ్యాలని కోరుతున్నాను. చింతపల్లి నుండి చైతన్య స్రవంతి అయినటువంటి స్వచ్ఛంద సం స్థ వాళ్ల దగ్గర నుండి ఒక వ్యాన్‌లో వెళ్తున్నటువంటి గిరిజనులు, మార్కెట్‌కి వెళ్తుంటే దురదృష్టవశాత్తు చనిపోయారు. చనిపోయినటువంటి వాళ్లకు రెండు లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అదే విధంగా కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో జాయిన అయిన వారికి యాభై వేల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆర్థిక సహాయం చెయ్యాలని, ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు మార్కెట్‌లకు, పట్టణాలకు వెళ్లడానికి రవాణా సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి : నోట్ చేసుకున్నాను.

శ్రీ పి . వెంకట్ రెడ్డి (మునుగోడు) : అధ్యక్షా, వ్యవసాయోత్పత్తుల ధరల దృష్ట్యా, రాష్ట్రంలోని రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని మేము కాల్ అటెన్షన్ లో వచ్చాము. రేపు షార్ట్ డిస్కషన్ పెట్టినప్పటికీ కూడా ఈనాడు జీరో అవర్‌ని ఉపయోగించుకుంటున్నాము. నూతన ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా అనేక రాయితీలు ప్రకటించి, ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ కూడా రైతులలో విశ్వాసం రాకపోవడానికి ప్రధానమైన కారణం ఏమిటంటే, ఈనాడు వ్యవసాయోత్పత్తులకు కనీస మద్ధతు ధర రాకపోవడం, గిట్టుబాటు ధర రాకపోవడం. ఇవి చాలా సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. ముఖ్యంగా, గుంటూరులో వేలాది మంది ఆందోళన చేస్తున్నారు. మిర్చి పంట గుంటూరు మార్కెట్ యార్డ్‌లో ప్రధానమైనది. ఆసియాలో అతి పెద్ద మార్కెట్ గుంటూరు అని మనకు తెలుసు. గత పదిహేను రోజులుగా ధరలు తగ్గిపోవడం అంటే, గత పదిహేను రోజులుగా క్వింటాల్‌కి వెయ్యి రూపాయల ధర తగ్గిపోయింది. అందువల్ల ఈనాడు రైతులు అక్కడ దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారు. మిర్చి ధర చూసుకుంటే 2004 ఫిబ్రవరి 1వ తేదీన రు. 3400 /- ఉంటే, 2005 ఫిబ్రవరి 1వ తేదీకి రు. 2600 /- ప్రకటించారు. కొనుగోలు చూస్తే, 16 వందలు, 15 వందలకు మించి లేదు. ఇంత వ్యత్యాసం వస్తున్నప్పుడు దానిని సీరియస్‌గా ఆలోచించాలి. అదే విధంగా కాటన్ విషయానికొస్తే, 2700 రూపాయలు గత సంవత్సరం ఉంటే, ప్రస్తుత సంవత్సరం 2800 రూపాయలు సిఫారసు చేశామని చెప్పారు. కొనుగోలు చూస్తే, రు. 1600 /- మంచి రాష్ట్రంలో కొనుగోలు లేదు. అదే విధంగా వరి విషయానికొస్తే, మిరియాల గూడ మార్కెట్ చాలా పెద్దది. ఇవ్వాళ రు. 680 కి మద్ధతు ధర

ప్రకటించారు కాని రు. 480 /-కి మించి కొనుగోలు చేసే దిక్కు లేదు. కాబట్టి ధరలు కంట్రోల్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. చర్యలు తీసుకుంటాము.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker sir, the Hyderabad City, in particular Old City of Hyderabad is facing acute shortage of drinking water.

There is no water supply in many places of old city for the past ten days. The areas of old city that are suffering acute drinking water are: Riyasat Nagar, Barkas, Gulshan-e-Iqbal Colony, Talabkatta, Moin Bagh, Mogulpura in Chandrayangutta constituency, Atchireddy Nagar, Tarbund, Khaja Nagar, Fathe Darwaza, Khazipura, Salaheen Colony in Charminar constituency, Mallepally, Syed Nagar-II, Habibnagar in Asifnagar constituency, Noorkhan Bazar, Darul Shifa, Mandi Miralam in Yakutpura constituency, Hakimpet, Mohammedi Lanes, Golconda, Sadat Nagar and Dilawatsha Nagar in Karwan constituency. All these areas are facing severe shortage of water. Previously, there used to be water supply for one and half-hours on alternate days that was reduced to one hour and now there is no water supply for the past 8-10 days.

Secondly, the water tariff has been hiked from 1st February, 2005. The problem is that there is no water supply but meters are running, causing hardships for the poor people. The meters are running not due to supply of water but due to air. As you are aware that we are now facing early summer and there is no water supply. The Balapur Reservoir, which is supposed to be filled with Krishna Waters, is not getting filled. I would like to know the reasons for it. I request that the Balapur Reservoir needs to be filled up with Krishna Waters immediately so that it would meet the needs of Old City people.

Sir, through you, I would like to know from the Government the need to hike the water tariff from 1st February, 2005. The Government should have waited till the summer months are over. I request the Government to immediately withdraw the water tariff hike and after taking the public representatives into confidence and after summer months are over the Government can hike the water tariff. There is no water supply but the water tariff has been increased, due to which the poor people are suffering. Through you, I request the Government once again to withdraw the water tariff hike in Hyderabad City.
ఉ. 11.20

శ్రీ ఫరీదుద్దీన్ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేసి, చర్యలు తీసుకుంటాము.

جناب اکبرالدین اویسی ۔ موسم گرما کی حد تک کم از کم پانی کے ٹیکس میں جو اضافہ کیا گیا ہے اُسکو فوری ملتوی کریں ۔

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి (దొమ్మాట)ః అధ్యక్షా, ముఖ్యంగా తెలంగాణాలో ఉద్యోగావకాశాల గురించి చెబుతున్నాను. 610 జి.వొ విడుదల " నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించినట్లు" ఉంది హైదరాబాద్ పోలీస్ కమీషనర్‌గారు ప్రస్తుతం చేస్తున్నది. 6 పాయింట్ ఫార్ములా అమలుపై దేముడు వరమిచ్చినా పూజారి వరమివ్వనట్లు ఉంది. గిర్‌గ్లానీ రిపోర్టు, శాసన సభ కమిటీ రిపోర్టు ప్రకారం 6 పాయింట్ ఫార్ములాకు జానారెడ్డిగారు ఒక అడుగు ముందుకు వేశారు. మన హోం మంత్రిగారు 6 పాయింట్ ఫార్ములాను 300 మంది ఎస్.ఐ పోస్టులను ఈ తెలంగాణా ప్రాంతంలో నుంచి వారి నేటివ్ ప్రాంతాలకు బదిలీ చెయ్యాలని అంటే కమీషనర్ స్థాయి అధికారి దానిని త్రొక్కి పెట్టారు. సైబరాబాద్ కమీషనర్ ఒక ఎంప్లాయిని బదిలీ చేసినా, హైదరాబాదు కమీషనర్ పూర్తిగా దానిని త్రొక్కి పెట్టారు. 50 మంది ఎస్.ఐలు అక్కడి ప్రాంతం వారు నాన్ తెలంగాణా ఎంప్లాయిస్ తమ తమ

ప్రాంతాలకు పెడతామని హైదరాబాద్ కమీషనర్‌కు దరఖాస్తు చేసుకున్నా,చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. అదే కాకుండా 610 జి.వొ అమలు విషయంలో అన్ని డిపార్ట్‌మెంట్స్‌ను స్క్రూటనైజ్ చెయ్యవలసిన అవసరం ఉంది. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీని త్వరగా నిలుపుకోవాలి. ఒక మంత్రిగారు ఇచ్చిన ఆదేశాలను కమీషనర్‌గారు తొక్కి పట్టడం పట్ల ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః రాష్ట్రంలోని కల్లు గీత కార్మికులకు సంబంధించిన సమస్య. 767 జి.వొను 2004లో ఇచ్చారు. ఇటీవల మరొక జి.వొ 184 వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని గీత కార్మికుల భవిష్యత్తు చాలా ప్రమాదంలో పడే పరిస్థితి ఉంది. 767 జి.వొ వల్ల గీత కార్మికులకు 50 కి.మి పరిధిని విధించారు. పట్టణ ప్రాంతాలలో వందలాది కల్లు దుకాణాలు మూత పడ్డాయి. ఈ కల్లు గీత కార్మికుల వ్యవస్థ ఈ ప్రభుత్వమో, గత ప్రభుత్వమో ఏర్పాటు చేసింది కాదు. నిజాం కాలం నుంచీ, దేవతల కాలం నుంచీ ఉంది. ప్రకృతి సిద్ధంగా దేవుడిచ్చిన చెట్టు ద్వారా ఈ వృత్తి కొనసాగుతోంది. ఈ వృత్తి ద్వారా ప్రభుత్వానికి లాభం వస్తుంది కాని ప్రభుత్వపరంగా వారికి సహాయం చెయ్యడం లేదు. లక్షలాది మంది ఉపాధిని కోల్పోతున్నారు. గీత కార్మికులకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా పెద్ద యెత్తున ★★* ఈ విషయం ఆలోచించాలి. కల్లు త్రాగద్దు అంటారు. విస్కీ, బ్రాందీ, బీరు త్రాగాలి అని గ్రామ గ్రామాన జనతా బస్సులు పెట్టి చెబుతున్నారు. ఇది అన్యాయం. ఈ రకంగా గీత కార్మికులను మట్టుపెట్టడం న్యాయం కాదు. 50 కి.మి అనే పరిధిని తొలగించాలని కోరుతున్నాను. నగరంలోనే పది మంది గీత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మంత్రిగారు పరిశీలిస్తామన్నారు. 6 నెలలు అయింది. ఇంకా ఎంత కాలం పరిశీలిస్తారు? గీత కార్మికులను ఆదుకోండి. వారి సమస్యలను పరిష్కరించండి. మా పార్టీనే కాదు, అన్ని పార్టీలు హైదరాబాదులో ఆందోళన చేస్తున్నాయి. శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు అందరం కలిసి నిజాం కాలేజీ వద్ద పెద్ద ర్యాలీ పెట్టాము. ఈ విషయాలు పట్టించుకోవడం లేదు.

SRI AKBARUDDIN OWAISI: Sir, our M.I.M. Party did not participate in that meeting. We want total prohibition.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః నోట్ చేసుకున్నాను. జీరో అవర్‌ను అడ్డం పెట్టుకుని ఈ విధంగా మాట్లాడడానికి వీలు లేదు. పర్సనల్ ఎలిగేషన్స్ రోశయ్యగారి మీద చేసినవి అనుచితం. విత్‌డ్రా చేసుకుంటే మంచిది. లేకపోతే తమరు ఎక్స్‌పంజ్ చెయ్యాలి.

MR. SPEAKER: The allegations made without giving proper notice are expunged.

శ్రీ పి. శశిధర రెడ్డి (మెదక్)ః రాష్ట్ర వ్యాప్తంగా గల ఉర్దూ మీడియం స్కూల్స్‌కు సంబంధించినది. అన్ని ఉర్దూ మీడియం స్కూల్స్, కాలేజీలలో టీచర్లు, లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉర్దూను రెండవ భాషగా 16,17 జిల్లాలలో ప్రభుత్వం గుర్తించింది. ఉర్దూ టీచర్లు, లెక్చరర్ల కొరతను సృష్టించి, చివరికి ఉర్దూ స్కూల్స్, కాలేజీలను మూసి వేసే ఆలోచన ఉందా? సూటిగా, డైరెక్ట్‌గా, స్పష్టంగా సమాధానం చెప్పాలి. జి.వొను కూడా ఇవ్వాలి. అన్ని శాఖలలో ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీలు అట్లాగే ఉన్నాయి. వాటిని ఫిలప్ చేసి, ఉర్దూ టీచర్లు, లెక్చరర్స్‌ను కూడా వెంటనే ఫిలప్ చెయ్యండి. చర్యలు తీసుకోవాలి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, ప్రభుత్వం ఈ విషయం మీద చర్యలు తీసుకుంటోంది. కొరతను దృష్టిలోపెట్టుకుని అదనంగా బి.ఇడి. కాలేజీలు ఇచ్చే అవసరం ఉందనే ఆలోచన ఉంది. తప్పకుండా పరిశీలిస్తాము.

---

* Expungd as order by the Chair.

SRI AKBARUDDIN OWAISI: Sir, a G.O., has to be issued immediately for SCs and STs.

శ్రీ బి. నారాయణ రెడ్డి (అనంతపురం ): అధ్యక్షా, అనంతపూర్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినది. అనంతపూర్ పట్టణంలో మెడికల్ కాలేజీ పెట్టినా, 45 మంది ప్రొఫెసర్స్, లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులు ఫైనల్ ఇయర్‌కు వచ్చినా, వైద్య వృత్తిలో నిపుణులు కాలేకపోతున్నారు. వారు చదివి బయటకు వచ్చిన తరువాత, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడమే అవుతుంది. అక్కడ గల ప్రొఫెసర్స్, లెక్చరర్స్ పోస్టులను ఫిలప్ చెయ్యడానికి ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా చర్య తీసుకుని వెంటనే పోస్టులు ఫిలప్ చెయ్యాలి. విద్యార్థులు సక్రమంగా చదువుకుని, వైద్య వృత్తిని సక్రమంగా చేసేలా చర్య తీసుకోవాలి. టీచర్స్‌ను పోస్ట్ చేసినా కూడా రావడం లేదు. ప్రొఫెసర్ పోస్టులకు ఎలిజిబిలిటీ ఉన్నప్పుడు డైరెక్ట్‌గా ప్రమోట్ చేసినట్లయితే, ఫిలప్ చేసే అవకాశం ఉంటుంది. ప్రొఫెసర్స్‌కు సంబంధించిన పోస్టులను ఫిలప్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపుతాను.

శ్రీ షేక్ సుభానీ (గుంటూరు 1)ః మైనారిటీ ముస్లిమ్‌లకు సంబంధించిన మోటారు కార్మికుల సమస్య. గత ఎన్.డి.ఏ గవర్నమెంట్ మోటార్ వెహికిల్స్ యాక్ట్ క్రింద నిషేధం పెట్టింది. చేతి వృత్తుల మీద ఆధారపడిన మైనారిటీ వర్గాలకు తీరని అన్యాయం జరిగింది. వాస్తవానికి దానిని ఆల్టర్ చెయ్యాలి. ప్రజలకు ఎటువంటి హాని కలుగదు. వాతావరణ కాలుష్యం ఉండదు. నిషేధం వల్ల మెకానిక్స్ రాకుండా మెకానికల్ వృత్తికి అనుబంధంగా ఉండే చేతి వృత్తులు చేసుకునే పెయింటర్స్, కార్పెంటర్స్ వంటి మైనారిటీ ముస్లిమ్‌లకు తీరని అన్యాయం జరిగింది. గత ప్రభుత్వం పక్షపాత వైఖరితో వారికి జీవనోపాధి లేకుండా చేసింది.
ఉ.11.30

అధ్యక్షా, రాష్ట్రంలో అనేక లక్షల మంది ముస్లిం మైనార్టీలున్నారు. వీరి జీవనోపాధి విషయంలో గౌ.ముఖ్యమంత్రి మరియు మంత్రిగారు జోక్యం చేసుకుని, వారికి జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. నాలుగు సంవత్సరాల నుండి వీరు జీవనోపాధి కోల్పోయి, చివరకు ఆత్మహత్యలు చేసుకునే స్థితిలో ఉన్నారు. గౌ.ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని జి.ఓ.ను మార్చవలసిందిగా కోరుతున్నాను.

అలాగే కోస్టల్ ఆంధ్రా ముస్లింల తరఫున నేను గౌ.ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియపరచుకుంటున్నాను. ఆంధ్రా ముస్లిం కాలేజ్ ఇష్యూ నాలుగున్నర సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉండగా, మన ముఖ్యమంత్రిగారు జి.ఓ. నంబరు 400ను జారీ చేసి, ఆ కాలేజ్‌ను అభివృద్ధిపరచడానికి సహకరించినందుకు వారికి నా మనస్ఫూర్తి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : సుభానీగారూ, జీరో అవర్‌లో ఏదైనా ఒక ఇష్యూ మాత్రమే చెప్పాలి. సమస్య అయినా చెప్పాలి లేదా ధన్యవాదాలైనా చెప్పాలి.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. తగు విధంగా చర్యలు తీసుకుంటాను.

SRI AKBARUDDIN OWAIAI: Sir, in the last Budget Session and Winter Session, you have been pleased to issue instructions that any issue raised during Zero Hour should be answered in writing within eight days. However, I have not received even a single answer. At least even this time, we should get answer in writing.

MR. SPEAKER: To the maximum extent whatever information available will be sent.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : స్పీకర్‌గారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రిగారు సంబంధిత మంత్రులతోనూ, కార్యదర్శులతోనూ సమావేశాం కూడా ఏర్పాటు చేసి, జీరో అవర్‌కు సంబంధించిన వాటన్నింటికి సంబంధిత సభ్యులకు సమాధానాలు పంపమని ఆదేశాలు జారీ చేశారు. చాలా వరకు వెళ్లాయి. ఏదైనా ఒకటి, రెండు పెండింగ్‌లో ఉంటే, వాటికి కూడా వెంటనే పంపించడం జరుగుతుంది.

MR. SPEAKER: Every week I will review this.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన అంశం. అటవీ ఉత్పత్తులకు సంబంధించిన చింతపండును జి.సి.సి. వారు గిరిజనుల నుండి కారుచౌకగా ఖరీదు చేస్తున్నారు. ఒక ప్రక్క మనం బజారులో చింతపండును కిలో 60,69 రూ.లకు కొంటున్నాము. కాని జిసిసి మాత్రం పది రూ.లు ప్రకటించి కేవలం 5 రూ.లు మాత్రమే ఇస్తున్నది. లక్ష్మణమూర్తి, రాజయ్య మొదలైన గిరిజన ఎం.ఎల్.ఏ.లు కనీసం ఆ ప్రాంతంలో తిరగడానికి కూడా లేకుండా ఉంది. గిరిజనులు ఆందోళన చేస్తున్నారు. మనం 60, 69 రూ.లకు కిలో చింతపండు కొంటున్నాము. మహా అయితే గింజల్ని తీసివేస్తే 200 నుండి 300 గ్రాములు తగ్గుతుంది. నేను తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, ఎందుకంటే వారు కూడా సభలో ఉన్నారు. దాని మీద రీయాక్ట్ కావలసిన అవసరం ఉంది. వెలుగు పథకం ద్వారా కాని ఇంకొక పథకం ద్వారా కాని కనీసం 20 లేదా 30 రూ.లకు కిలో చింతపండు కొనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఏదో మాట చెప్పేస్తే కాదు, ఏదో ఒక పథకం ద్వారా గిరిజనులను ఆదుకోవడానికి రెండు కోట్ల రూ.లు అయినా విడుదల చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. గిరిజనులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీని మీద వెంటనే ప్రభుత్వం రీయాక్ట్ కావాలి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : అధ్యక్షా, నోముల నరసింహయ్యగారు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది నోట్ చేసుకునే సమస్య కాదు.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : నేను తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాను.

(శ్రీ నోముల నర్సింహయ్య నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ సమస్యను ఎగ్జామిన్ చేయిస్తానని మంత్రిగారు చెప్పారు. Necessary action would be taken అని గవర్నమెంట్ నుండి అస్యూరెన్స్ వచ్చింది. You can also meet the Minister.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, దానికి, దీనికి సంబంధం లేదు.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, మీరు చెప్పిన ప్రకారం ఏర్పాటు చేయిస్తాను.

MR. SPEAKER: Now Tea Break for ten minutes.

(Then the House adjourned for Tea at 11.34 AM).

( టీ విరామం తరువాత సభ తిరిగి ఉదయం 11.53 నిముషాలకు ప్రారంభమైంది )

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## శ్రీ పరిటాల రవీంద్ర హత్య అనంతరం జరిగిన ప్రభుత్వ ప్రైవేటు ఆస్థుల విధ్వంసం గురించి

(కొనసాగింపు)

MR.SPEAKER: We will continue with 304. Yesterday, while the panel Chairman was in the Chair, some remarks which were unparliamentary have been expunged from the records. So, I once again reiterate to the Hon'ble Members to kindly maintain restraint and be well within the limits of permissible Debate which is the normal practice in our House and ensure that the Debate be completed today. This is applicable to both the sides. నిన్న కూడా ఇటువైపు నుండి కొన్ని యాస్పర్షన్స్ వొచ్చాయి. వాటిని ఎక్స్‌పంజ్ చేశాము.

( ఇంటరప్షన్స్)

దయచేసి వినండి. జనార్ధనరెడ్డిగారూ, మీరు కూర్చోండి. నేను గౌరవసభ్యులందరికీ చెబుతున్నాను. ఈ 304 ఈ రోజు పూర్తి చేసుకుందాము. నిన్న చైర్‌ను వుద్దేశించి అన్‌పార్లమెంటరీ వర్డ్స్ వచ్చాయి. That have been expunged. Whatever has come from whichever side, anything unparliamentary will be expunged.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, నిన్న డాక్టర్ శైలజానాథ్ గారు మాట్లాడిన మాటల సారాంశం చూస్తూ వుంటే మొత్తం, టోటల్‌గా ఈ హత్యలన్నీ సర్కార్ చేసింది. తప్పులు చేశారు కాబట్టి చేసింది అనే కన్వెన్షనల్ స్టేట్‌మెంట్ మాదిరిగా వుంది. ఇది ఎంతో బాధాకరమైన విషయం . అధ్యక్షా మే 14, 2004 నాడు ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డిగారు ప్రమాణ స్వీకారం చేశారు. హరితాంధ్ర ప్రదేశ్‌ను సాధిస్తామని వారన్నారు. 18.5.2000 నాడు రంగస్వామి హత్య ఉర్లగానిగట్టు మండలంలో జరిగింది అధ్యక్షా. 20.5.2004నాడు వెంగముని హత్య పుట్టపర్తి మండలంలో జరిగింది. 20.5.04 నాడు శివయ్య, కె.కె. అగ్రహారం, బుక్కరాయ సముద్రం, ఆయన హత్య జరిగింది. ఈ రకంగా హత్యల పరంపర కొనసాగుతోంది అధ్యక్షా. ఈ రాష్ట్రంలో 47 మంది హత్యగావించబడ్డారు అధ్యక్షా. ఒక్క అనంతపురం లోనే 22మంది హత్యగావించబడ్డారు అధ్యక్షా. అంతే కాకుండా దాడి చేసి గాయపరచిన సంఘటనలు 46 జరిగాయి. ఆస్థి ధ్వంసం సంఘటనలు 24 జరిగాయి. దోపిడీ కేసులు 20 వున్నాయి. భయాందోళనలకు గురి చేయడంవల్ల గ్రామం వొదిలిపెట్టిన సంఘటనలు 8 వున్నాయి. మొత్తం 144 సంఘటనలు వున్నాయి అధ్యక్షా. అధ్యక్షా, హత్యలు జరిగినప్పుడు , ఈ విధంగా రాజకీయ హత్యలు జరిగినప్పుడు ఎటువంటి సందేశం యిక్కడి నుండి పోలీసు అధికారులకు పోవాలి? ఇటువంటి హత్యలు కొనసాగుతే కఠినంగా చర్యలు తీసుకుంటామనే సంకేతం ప్రభుత్వం పంపుతే, మంత్రులు పంపుతే ఈ హత్యలు జరగవు అధ్యక్షా.

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, ఈ హత్యలను అరికట్టడానికి పోలీసులు ఎటువంటి చర్యలను తీసుకోలేదు. ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలను తీసుకోలేదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఈ హత్యల సందర్భంలో పలుమార్లు ' ఎవరి కర్మ వారు అనుభవిస్తారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుంది' అని వ్యాఖ్యలు చేస్తే హంతకులకు, హత్యలు చేసే వారికి ఎలాంటి సంకేతాలు యిచ్చినట్లవుతుంది అని నేను ప్రశ్నిస్తున్నాను. ఒక ముఖ్యమంత్రిగా ఈ హత్యలను కంట్రోల్ చేసేబదులు ఎవరి కర్మ వారు అనుభవిస్తారు అనే విధంగా మాట్లాడడం అనేది హత్యలు చేసేవారికి ప్రోత్సాహం యిచ్చినట్లు కాదా? రాష్ట్రంలో హత్యల పరంపర

యింకా కొనసాగుతున్న విషయం మనవిచేస్తున్నాను. అధ్యక్షా హత్యలు జరిగిన ప్రతిసారి మేము ఏమి చేశాము? మేము మా పార్టీ సీనియర్ నాయకులను అనంతపురం, ఇతర ప్రాంతాలకు పంపడం జరిగింది అధ్యక్షా. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీగా మేము అక్కడికి వెళ్లాము. నేను కూడా నాలుగుసార్లు వెళ్లాను. మేము వెడుతూ వుండగానే మరొక సంఘటన జరిగినట్లుగా ఫోన్ వచ్చేది. అక్కడ మేము వుండగానే మరొక హత్య జరిగేది. ఈ రాష్ట్రం ఎక్కడికి పోతోంది? శాంతిభద్రతలు ఎక్కడికి పోతున్నాయి అధ్యక్షా. ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజానీకం నివసించకూడదా అధ్యక్షా? అనంతపురం పట్టణంలో 14.8.04 తేదీనాడు పావురాల కృష్ణ, ఆయన తమ్ముడు పావురాల రాజా అనే వారిని కిరాతకంగా హతమార్చారు. సెప్టెంబర్ 5 నాడు తగరకొండ ప్రభాకర్‌ను హత్య చేశారు. కేదార నాయుడిని హత్య చేశారు. టౌన్‌లో నట్టనడి పట్టణంలో పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో తుపాకి శబ్దాలు పోలీసు స్టేషన్‌కు వినబడేంత దూరంలో ఈ హత్యలు జరుగుతూ వుంటే ఒక్క హంతకుడిని కూడా పట్టుకున్న పాపాన పోలేదు. ఒక హత్య జరుగుతే పోలీసులు ప్లాన్ ప్రకారం మరలా అటువంటి సంఘటనలు జరగకుండా ఏరకంగా ప్లాన్ చేయాలి? ఏవిధంగా పట్టణాన్ని దిగ్బంధం చేసి హంతకులను పట్టుకోవాలనే ప్లాన్ వారు ఏర్పాటు చేసుకోలేదు అంటే యివి పోలీసులకు తెలుస్తూ జరుగుతున్న హత్యలని భావించాలా? అధ్యక్షా, పరిటాల రవీంద్ర గారి హత్యకంటే ముందు జరిగిన కొన్ని సంఘటనలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

మ 12.00

అధ్యక్షా, పరిటాల రవీంద్ర హత్యకంటే ముందు జరిగిన కొన్ని సంఘటనలు నేను మీ దృష్టికి తెస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నిన్న మేము వారు చెబుతున్నప్పుడు ప్రశాంతంగా విన్నాము. ఈ విధంగా వాళ్లు చంపారు అన్నప్పుడు ప్రతిదాడి చేశారు. మేము దానికి కూడా సహించాము. మేము మాట్లాడుతుంటే ఈ విధంగా అడ్డుపడవద్దు అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి ఆర్‌టిసి బస్‌లను తగులబెట్టారు అది చెప్పండి అన్న మాటలు)

చెబుతాను. రాష్ట్రంలో కానీ, రాయలసీమలో కానీ హత్యలు జరుగుతున్న సందర్భంలో స్పెషల్ ఐ.జి ని రాయలసీమకు వేస్తాము అన్నారు. ఆ రోజే మీనా పేరు చెప్పినప్పుడు ఇదే అసెంబ్లీలో నేను కూడా మాట్లాడడం చెప్పడం జరిగింది. ఎందుకు కాంట్రవర్షియల్ ఆఫీసర్‌ని వేస్తున్నారు, తెలుగు దేశం వారంటే కచ్చ ఉన్న ఆఫీసర్‌ని ఎందుకు వేస్తున్నారు, వద్దు అని చెప్పి మనవి చేశాను. వారు కాకుండా ఇంకో ఆఫీసర్ లేరా? ఐ.జి లెవల్లో ఆఫీసర్ లేరా? మంచిగా పని చేసే ఆఫీసర్ లేరా? ఈ ఆఫీసర్ విషయంలో ఏదైతే చెప్పామో చూడండి ఒకసారి – In the G.O.3, read above, Sri A.K.Srivastava, IPS, Member, Commissionerate of Enquiries, GAD was appointed as Enquiry authority to enquire into the charge in the reference quoted above. The enquiry authority submitted its report holding the charge proved to the extent indicated therein. ఛార్జ్ ప్రూవ్ అయిన అధికారి గిల్టీగా నిర్ధారణ చేయబడిన ఒక అధికారిని వేశారు. ఆ యొక్క ఆర్డర్‌లో ఏమి ఇచ్చారంటే – The Government after careful examination of the matter has decided to drop further action against the Member, Service and issued a recorded warning to the MOS to be careful in future and avoid such situations. ఎందుకు అధ్యక్షా, ఇటువంటి వార్నింగ్ ఇచ్చుకుంటూ ఇటువంటి సిట్యుయేషన్ రాకూడదు అని చెప్పుకుంటూ, మొత్తం ఆయన మీద ఉన్న ఎలిగేషన్స్ కానీ, ఆయన మీద ప్రూవ్ అయిన ఎలిగేషన్స కానీ డ్రాప్ చేసుకుంటూ జి.ఓ ఇవ్వడం? ఇంకో జి.ఓ ఇష్యూ చేశారు. జి.ఓ ఎమ్.ఎస్ నెం. 3687 తేదీ 12.7.2004 న ఇష్యూ చేశారు. మీనా గారి రిప్రజెంటేషన్ 24.7.2004 న ఇస్తే 12.7.2004 న జి.ఓ. ఇష్యూ చేశారు. ఇది ఏ విధంగా అధ్యక్షా? ఎంత సిగ్గుచేటు విషయం? పోస్ట్ డేటెడ్‌తో గతంలో ఈ విధంగా జిఓలు ఎప్పుడైనా ఇచ్చారా?

(అంతరాయం)

MR.SPEAKER: I will come to you.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- రఘువీర ప్రసాద్ మీనా యొక్క ట్రాన్స్‌ఫర్ – The Member, Service shall be paid the arrears of pay and allowances consequent on the above promotion. The following transfer and posting is notified. On his promotion to the rank of Inspector General of Police, Sri Rajendra Prasad Meena, IPS is transferred from the post of Dy.Inspector General of Police and is posted as Inspector General of Police, Law and Order, Rayalaseema Region in the existing vacancy.

అధ్యక్షా, ఒక ఆఫీసర్‌ను ఆయన మీద ఎలిగేషన్స్ ప్రూవ్ అయ్యి, గిల్టీ అయ్యిన ఆఫీసర్‌ని అతని మీద ఉన్న ఎలిగేషన్స్ విత్‌డ్రా చేసి ఏ మిష మీద రాయలసీమ రీజియన్‌కు స్పెషల్ ఐ.జి గా లా అండ్ ఆర్డర్ కు ఎందుకు వేశారు? మేము వద్దు అని చెప్పినా, ఆపరేషన్ బ్లూ ఫాక్స్ అని చెప్పినా ఏ ఉద్దేశ్యంతో అక్కడ వేశారో మీకే అర్థం అవుతుంది. ప్రజలకు కూడా అర్థం అవుతుంది. మీనా గారు వచ్చిన తరువాత అక్కడ ఏమైనా హత్యలు తగ్గాయా? తెలుగు దేశం పార్టీ కార్యకర్తల హత్యల పరంపర కొనసాగుతోంది. తగ్గలేదు. సర్వీస్ బులెట్స్ యూజ్ చేసి ఈవెన్ అనంతపురం పట్టణంలో హత్యలు చేయడానికి వచ్చారు. గతంలో ఉన్న ఎస్.పి ని పరిటాల రవీంద్రకు డేట్ ఎప్పుడు పెడతావు హత్య చేయడానికి అని అడిగినట్లుగా తెలుస్తున్నది. ఆ విధంగా ఆ ఎస్.పి అక్కడి నుంచి భయపడి పారిపోయే పరిస్థితి వచ్చింది. రవీంద్రకు వాళ్లు సెక్యూరిటీ తగ్గించారు.

MR.SPEAKER: When you make any reference to the officers, you try to be restrictive. The concerned officers do not have an opportunity to defend themselves in the House. You can make a reference. You just limit to that reference. Because we have laid down certain norms.

శ్రీ పి. కేశవ్:- 7 కోట్ల ప్రజలకు కూడా ఇక్కడ చెప్పుకునే అవకాశం లేదు.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- ఇదే ఆఫీసర్ పత్రికా ప్రకటనలు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. అతను నేరుగా పత్రికల దగ్గరకు పోయి చెప్పుకోవచ్చా సర్? ఆ అవకాశం అయితే ఎవరు అడ్డం పడ్డారు? చాలా ఇచ్చారు. పరిటాల రవి విషయం ప్రభుత్వానికి ఎన్నోసార్లు మొర పెట్టుకున్నాము. మీ దృష్టికి తెచ్చాము. ఈవెన్ మీ దగ్గర బి.ఏ.సి మీటింగ్‌లో మీ దృష్టికి తెచ్చినప్పుడు పరిటాల రవీంద్రకు సెక్యూరిటీ ఇవ్వాలి, దాని మీద చర్చించాలి అని మేము కూడా మొరపెట్టుకోవడం జరిగింది. ఆ రోజు ముఖ్యమంత్రి గారు బి.ఏ.సిలో ఎవరి పాపం వారే అనుభవిస్తారు అని మాట్లాడితే ఏమి సంకేతం? ఎంతో బాధ అనిపిస్తున్నది. ఈ రోజు ఒక రాష్ట్రాన్ని కాపాడవలసిన అధిపతి, ముఖ్యమంత్రి ఈ విధంగా మాట్లాడడం, ఆ తరువాత అతను హత్య కావించబడడం ఇవన్నీ చూస్తుంటే ఎవరు ఈ హత్యలు చేయిస్తున్నారో అర్థం కావడం లేదా? ఆయనకు సెక్యూరిటీ తగ్గించారు. ఆయన సెక్యూరిటీ గురించి కోర్టు ఆర్డర్స్ తెచ్చుకుంటే పదిమంది గన్‌మ్యాన్లను ఇచ్చారు. ఆ గన్‌మ్యాన్స్ ఎటువంటి వారో వారి చరిత్ర సి.బి.ఐ ఎంక్వయిరీ చేస్తున్నది. వారి చరిత్ర ఏమంటే ముసలి వారు, వారి మీద ఎన్నో ఛార్జీలు ప్రూవ్ అయిన వారిని వేశారు. అది ఎవరి కోసం వేసుకున్నారు? కేవలం పరిటాల రవీంద్ర గారి మూమెంట్స్ తెలుసుకోవడానికి వేశారు. జగన్, మీనా గార్లు పరిటాల రవి గారి టెలిఫోన్ సంభాషణలు , వారి మూమెంట్స్ తెలుసుకోవడానికి ఇటువంటి గన్‌మ్యాన్స్‌ను వేశారు. వారియొక్క కదలికల సమాచారం, బులెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకున్నారా, లేదా, ఎక్కడ తిరుగుతున్నారు ఇవన్ని తెలుసుకోవడానికి ఆయనకు ఇచ్చిన సెక్యూరిటీ ఉపయోగపడింది. కానీ మొన్న మనం చూశాము. హత్యను ఏవిధంగానూ రెసిస్ట్ చేసిన పరిస్థితి లేదు. మనం చూశాము. రవీంద్ర గారు చనిపోక ముందు అందరమూ కాన్‌స్టిట్యూషనల్ హెడ్ వద్దకు పోయాము. గవర్నరు గారికి,, ప్రెసిడెంట్ గారికి, ప్రైమ్ మినిస్టర్ గారికి, హోమ్ మినిస్టర్ గారికి, హ్యూమన్ రైట్స్ కమిషనర్ గారికి, వాజ్‌పేయి గారికి అందరికీ ఇచ్చాము. అలాగే అందరికంటే ముందు ఈ హౌస్‌లో మీతో కూడా మొరపెట్టుకున్నాము. దాని తరువాత పాపం టివి ఛానల్స్‌లో చనిపోయేముందు టివి9 లో కానీ, తేజ టివి లో కానీ మాట్లాడారు. వారిని ఎట్లా కాల్చారంటే డైరెక్టుగా హెడ్‌మీద,

కళ్లమీద కాల్చారు. టైమ్ డిక్లరేషన్ లేకుండా టివి ఛానల్‌లో వచ్చింది. ఆ అంశాన్ని ఎందుకు టైమ్ డిక్లరేషన్‌గా తీసుకుని దానిలో ఉన్న వారిని వారి పేర్లను తీసకుని ఎందుకు దోషులుగా నమోదు చేయడం లేదు? ఎందుకు ఎఫ్.ఐ.ఆర్ లో ఇన్‌క్లూడ్ చేయడం లేదు? ఒకసారి ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. దానిని కూడా పరిశీలించమని కోరుతున్నాను.
మ.12.10

ఆయన చనిపోయాడు. చనిపోయేలోగా డాక్టర్సు డయ్యింగ్ డిక్లరేషన్ రికార్డు చేస్తారు. నాకు తెలుసు. కాని అది లేదు. ఆ అవకాశం లేదు కాబట్టి అంతకు ముందే టివి ఛానల్సుకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎవరెవరి ద్వారా తనకు ముప్పు ఉందని చెప్పేడో వాళ్లను ఎందుకు విచారించడం లేదు? వారిని ఎందుకు ముద్దాయిలుగా పరిగణించడం లేదో నాకు తెలియదు. అదే కాకుండా ఆయన వెహికిల్సు పోతూ వుంటే చెక్ చేశారు. ఎవరైనా ప్రజాస్వామ్యంలో నాకు భద్రత కావాలంటే కనీసం ఆయనకు లాఠీ కూడా లేకుండా చేశారు. ఒక వెహికిల్ వెనక రెండవ వెహికిల్ పోకూడదని పెట్టారు. అలా పెట్టడానికి ఈ మీనా గారికి ఏం అధికారం ఉంది? ఒకవేళ పది వెహికిల్సులో పోతే ఆయన ప్రాణం కాపాడుకుంటారని ఈ మీనా గారి ఉద్దేశ్యం. ఆయన పర్సనల్ సెక్యూరిటీని తగ్గించి ఈ హత్య చేయించాడని మనవి చేస్తున్నాను. దీని వెనక ఎవరున్నారు? జగన్ వంటి వాళ్లు ఉన్నారు కాబట్టి ఈ హత్య జరిగిందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఆయన ఇంటి మీద దాడి చేశారు. ఇంటిలో బట్టలు దొరికేయన్నారు. అవి స్టెయిన్డ్ బట్టలు. ఆ బట్టల మీద తుప్పు మరకలుంటే అవి రక్తపు మరకలని ఈ మీనా గారు ప్రెస్‌కి చెప్పేరు.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ, ఇప్పుడే చెప్పాను. If you want to mention the names of any persons who are not Members of the House you have to give notice. At the same time, if you have any reference you have to limit it. ఏమైనా సమాచారం ఉంటే you make reference. I am not stopping you. వారు ఇక్కడ డిఫెండ్ చేసుకునే పరిస్థితిలో ఉండరు కాబట్టి ... You can make a reference and limit it. This is a good practice.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : పరిటాల రవిపై ఐ.జి. మీనా గారిచ్చిన స్టేట్‌మెంట్ చూడండి అధ్యక్షా. ఆంధ్రభూమి అక్టోబరు3, 2004. పెనుగొండకు చెందిన పరిటాల రవి పై ఒక మిస్సింగ్ కేస్, 3 కిడ్నాప్ కేసులు ఇప్పటికి నమోదు అయినాయని, మరో కిడ్నాప్ కేసు పోలీసుల పరిశీలనలో ఉందని రాయలసీమ ఐజి మీనా చెప్పారు. నమోదైన కేసుల మీద సమగ్ర విచారణ జరిపి, చర్య తీసుకుంటామని చెప్పారు. పోలీసుల తనిఖీలో పరిటాల రవి ఇంట్లో స్వాధీనం చేసుకున్న రక్తపు మరకలున్న బట్టలు, డాక్యుమెంట్సు, ఇతర ఆయుధాలకు సంబంధించిన విచారణ జరుగుతోందన్నారు. విచారణ జరుగుతూ వుందని చెప్పారు. అధ్యక్షా, అవి రక్తపు మరకలు అన్నారు. అవి రక్తపు మరకలా? అది ఫోరెన్సిక్ నిపుణులు చిలుము అని చెప్పారు. దానికి ఆయన ఏం వివరణ ఇచ్చుకుంటాడు? ఆ రోజు ఆ ఇంటి పైకి పోయి కొన్ని ఫైల్సు స్వాధీనం చేసుకున్నారని నిన్న గౌరవ సభ్యులు శైలజా నాథ్ గారు మాట్లాడుతూ చెప్పారు. మేము అడుగుతున్నాం. ఆ ఫైల్సు ఎక్కడకు పోయాయి? ఆ ఫైల్సులో ఏం సమాచారం ఉంది? మీనా గారికి సంబంధించింది గాని, జగన్మోహన రెడ్డికి సంబంధించింది గాని ఈ హత్యలో కుట్రదారులకు సంబంధించినవి గాని సి.బి.ఐ. ముందు ఉంచాల్సిన బాధ్యత ఈ పోలీసు డిపార్టుమెంటుకి ఉంది. ఈ ఐ.జి. గారికి ఉందని మనవి చేస్తున్నాను. ఈ ఐ.జి. గారు వాటిని అప్పగించాల్సిందిగా నేను కోరుతున్నాను.

అదే విధంగా ఈనాడు ఈ ఐ.జి. గారు తర్వాత జగన్మోహన రెడ్డి అనేక సార్లు సెల్‌ఫోనులో మాట్లాడుకున్నారని చెబుతున్నారు. ఈ కానిస్పిరసీ కి సెల్‌ఫోను వాడేరు. ఆ అవసరం ఏముంటుంది అధ్యక్షా? ఒక ముఖ్యమంత్రి గారి కుమారునితో

ఐ.జి. మాట్లాడాల్సిన అవసరం ఏముంటుంది? సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి గారింటికి సమాచారం ఇస్తూ వుంటారు.

ఈనాడు ఈ యొక్క ఆపరేషన్ బ్లూ ఫాక్స్ కేవలం పరిటాల రవిని చంపేందుకు మాత్రమే అని, ఈ ఆపరేషన్ బ్లూ ఫాక్స్ అందుకే నని మేము భావిస్తున్నాము. అది ఆ రోజూ చెప్పాము, ఈ రోజూ చెబుతున్నాం. దానికి ఆ రోజు చనిపోయినపుడు పరిస్థితి చూస్తే అంతమంది చూస్తూ ఉండగా చంపడానికి వాళ్లకి ఎంత ధైర్యం? అధ్యక్షా, పెద్దలు వెనక ఉన్నారు, మనల్ని ఎలాగైనా కాపాడతారనే ధైర్యంతో ఆ రోజు పరిటాల రవిని సూటిగా కాల్చి చంపేరు. నేను సూటిగా అడుగుతున్నాను. ఆయన అక్కడ చనిపోయాడు. ఇక్కడ నుండి పెద్దలు మీనా గారు హైదరాబాదు నుంచి పరిగెత్తుకు పోయారు. రెండు గంటలకు ముట్టేడు. రెండు గంటలకు ముట్టేక ఆయన చేసిన ఘన కార్యం ఏమిటంటే, పోతూనే ఎఫ్.ఐ.ఆర్.లో తప్పులు పట్టాడు. రెండు గంటలకు పోయాడు అధ్యక్షా. ఒక బాధ్యత కలిగిన పోలీసు ఆఫీసరు చక్కగా సంఘటనా స్థలానికి పోవాలి గానీ, సంఘటనా స్థలాన్ని విజిట్ చేయకుండా చక్కగా పోయి కూర్చుని, ఎఫ్.ఐ.ఆర్. చూసి, అందులో ఏముందీ అంటే – information received at P.S on 24.1.05 date the time 6.00 PM General Diary Reference MP No. Time 6.00 PM. అదే విధంగా వాళ్ల సైట్ ఏదంటే, place of occurrence: District TDP Office Premises, Aravinda Nagar, Ananthapur. ఇచ్చింది కొండన్న అనే వ్యక్తి. కాలమ్ 7లో 6 above unknown persons, Y.S. Jaganmohan Reddy, S/o Sri Y.S. Rajasekhara Reddy, Pulivendula, Gangula Suryanarayana Reddy, Maddelacheruvu Village, Gangula Bhanumathi, Thagarakonda Konda Reddy, S/o Parandama Reddy వాళ్ల పేర్లు దానిలో ఉన్నాయి. ఆయన ఇచ్చిన మెమో ఒకసారి చూస్తే, on 25-1-2005 at about 2.00 A.M after reaching from Hyderabad when I went through the FIR in Cr. No.15/2005 at Ananthapur II Town P.S registered in connection with the killing of Sri Paritala Ravindra, MLA, Penukonda the following lapses were noticed in the presence of Dy. Inspector-General of Police, A.R., Ananthapur, Superintendent of Police, Ananthapur and SDPO, Sri Ravi Prakash of Tadipatri Sub-Division and Sri Vijaya Kumar of Ananthapur Sub-Division. అధ్యక్షా, ఎవరైనా ఒక పోలీసు ఆఫీసరును అడగండి. ఈ విధింగా ఫాలోయింగ్ లాప్సెస్ ఉన్నాయని చెప్పి, ఎవరైనా ఈ ఎఫ్.ఐ.ఆర్.లో కనుక్కుని, కేసు మీద ఇంట్రెస్టు ఉంటే, రాస్తారా? ఇది ఒక పోలీసు ఆఫీసరు చేయాల్సిన పనేనా? అక్కడున్న డి.ఐ.జి. గాని, ఎస్.పి. గాని, డి.ఎస్.పి. గాని అసమర్ధులా? ఈయన ఒక్కడే సమర్ధుడా? ఈయనకే లాప్సెస్ దొరికాయా?

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

నేను మిమ్మల్నేం అనడం లేదయ్యా. మీ వద్దకు వస్తాను. complaint was received at 11.00 PM whereas the case has been known registered at 6.00 PM on 24.1.2005. అధ్యక్షా, ఇది నీరు కార్చే ప్రయత్నం కాదా? ఏ విధంగా ఎవరు కంప్లయింట్ ఇచ్చారు? కంప్లయింట్ లెటర్‌తో తెలుసుకున్నాడా? ఇంటరాక్ట్ చేశాడా? ఏ విధంగా 11 గంటలకు ఇచ్చాడని మెమోలో ఇచ్చాడు? మంత్రి గారు విశదీకరించ వలసిన అవసరం ఉంది. దీనిలో సర్కారు ఇన్‌వాల్వుమెంటు లేదని నిరూపించుకోవలసిన అవసరం ఉంది. complaint was presented in the TDP Office in the presence ;of the Dy. Inspector-General of Police, A.R, Ananthapur and the Superintendent of Police, Ananthapur by the complaintants , Sri Kondappa, a relative of Sri Paritala Ravindra in the presence of TDP leaders, Sri Hanumantharaya Chowdary, District TDP President, Sri B.K. Parthasarathy, ex MP, Hindupur, Sri Kalva Srinivasulu, ex MP, Ananthapur and others. But, their names should have been recorded in the FIR showing them as persons at the time of receiving the complaint.

మ . 12 . 20

వారి ఉద్దేశ్యం ఏమిటి ? ఆయన ఇచ్చిన మెమోలో సి ఆర్ నెం . 52/IU/L&O/RR/1/2005/Office of the IGP 25.1. You have mentioned all accused in column 7 at page No.LAS six above unknown persons and subsequently you have recorded the names of Y.S. Jaganmohan Reddy, Sri Gangula Suryanarayana

Reddyb and Smt. Gangula Bhanumathi in the same column. ఇచ్చిన మెమోలో వాళ్ల పేర్లు ఎందుకు లేవు అని అడుగుతున్నారంటే, ఆయన ఉద్దేశ్యం మాకు అర్థం కావడంలేదు . ఎఫ్ ఐ ఆర్ అంటే తెలియదా అధ్యక్షా, ఆవిధంగా అడిగే అధికారం ఎవరు ఇచ్చారు ఆయనకు ? ఎఫ్ ఐ ఆర్‌లో ఈ పేర్లు పెట్టుకుని ఎందుకు అడుగుతున్నారు అంటే తెలియదా ? ఈ కుట్రలో ఆయకు భాగం ఉంది కాబట్టి ఈ పేర్లు ఎందుకు పెట్టారు అని అడిగే ప్రయత్నం చేశారు . You are directed to explain the reasons for having committed the above lapses by tomorrow 6.oo AM ie., 26..1.2005; failing which it would be construed that you have no explanation to submit and further disciplinary action will be taken against you on merits. Inspector-General of Police(LO)RR Camp:Ananthapur and issued to J. Thirupal Raju, C.I of Police, Ananthapur(Rural).

అధ్యక్షా, ఈ మెమో ఇస్యూ చేశారు అంటే ఈ కేసు నీరుగార్చే ప్రయత్నం చేశారు. అత్యధికుడైన రాయలసీమ రీజియన్‌కు సూపీరియర్ ఆఫీసర్ అయిన ఈయనను కొనసాగిస్తున్నారా ? ఆయనను ఈ కేసు నుండి డిలేట్ చేశారు అని మేము పేపర్లో చూశాము . మంత్రిగారు ఇక్కడే వున్నారు . డిలేట్ చేసి ఉంటే మరి ఆ మీనాగారు ఇప్పుడు మీ కుడివైపు గ్యాలరీలో ఇక్కడే కూర్చుని వుంటే ఇంతకంటే ఏమి చెప్పాలి సార్ ? మాకు న్యాయం ఎట్లా జరుగుతుంది ? చెప్పండి . ఏ విధంగా న్యాయం జరుగుతుంది ? ఎట్లా సార్ ఇది ? వాళ్లను చెప్పమని చెప్పండి . ఆయన ఇంకా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారా సార్ ? చెప్పండి .

24న హత్య జరిగితే, 25 వ తేదీన సిబి ఐ కి కేసు అప్పగించామని చెప్పారు . ప్రజల దృష్టిలో వెంటనే ఇచ్చామని చెప్పారు . మేము ఇక్కడ నుండి ఢిల్లీకి వెళ్లి అందరినీ కలిసి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, వైస్ ప్రెసిడెంట్, , హోం మినిస్టరు, ప్రైం మినిస్టరు, స్పీకరు, ఇంతమందిని కలిస్తే ప్రధానమంత్రి ఇంటర్‌వీన్ అయిన తరువాత ఇవ్వడం జరిగింది కానీ వీళ్ల ప్రమేయం కాదని మనవి చేస్తున్నాను . వీళ్లు ఒక లెటరు రాయడానికి కూడా వెనుకాడారు . నిర్ణయం తీసుకున్న తరువాత ఆ లెటరు ఏ డేట్‌లో పోయిందో తెలియ జేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను . ఆ లెటరు కూడా సభ ముందు ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను . ఆ లెటరు కూడా డిఫెక్టివ్‌గా ఉందని మీకు మనవి చేస్తున్నాను . ఆ లెటరు కాపీ, మంత్రిగారు, లేకపోతే ముఖ్యమంత్రిగారు సభముందు ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను . ఈ లోపల నాటకాలు స్టార్ట్ అయినాయి . కొంత పార్ట్ స్టార్ట్ చేశారు . ముందు విజయవాడలో మొదలు పెట్టారు . ఎవరినో ఒకరిద్దరిని తీసుకుని పోయి సరెండర్ చేయించాలని, టివి ఛానెల్లను అక్కడ ఇక్కడ పరిగెత్తించారు . అక్కడ రక్తి కట్టలేదు . డ్రామా వేయడానికి ప్లేయర్స్ దొరకనట్టున్నారు . అనంతపూర్‌కు షిఫ్ట్‌చేశారు . రంగారెడ్డి జిల్లాలో కొంతమందిని అరెస్ట్ చేశామని చెబుతున్నారు . వీళ్లను అడుగుతున్నాను, సరెండర్లు తప్ప, సిబి ఐ రంగప్రవేశం చేసే వరకు ఏ ఒక్కరినైనా అరెస్ట్ చేశారా ? చివరకు ఎఫ్ ఐ ఆర్‌లో ఉన్నవాళ్లను కూడా అరెస్ట్ చేయని దుస్థితి ఎందుకు వచ్చింది సార్ ? మేము అడుగుతున్నాము . ఆనాడు ఉద్రేకంలో ఒక రెండు మూడు గంటలు సంఘటనలు జరిగాయి . దాదాపు 9 వేల మందిని అరెస్ట్‌చేసి ఎన్నికేసులు పెట్టారు ? . కానీ కారకులైన, ఎఫ్ ఐ ఆర్‌లో వున్న ముద్దాయిలు ఇంతవరకు అరెస్ట్ చేయలేదు అంటే సిగ్గుచేటు కాదా అని అడుగుతున్నాను . Sir, is it proper? Will it permit, Sir? ఇంకొక విషయం మీ దృష్టికి తెస్తున్నాను . ఈ రోజు ఏదైతే మేము ఢిల్లీ పోతున్నామని చెప్పామో, అంతకుముందే ప్రభుత్వం పరుగెత్తుకుని పోయింది . అక్కడ ఎడ్వయిజరు, ఏ ఎడ్వయిజరో తెలియదు గానీ ఆయన కూడా పోయారు . అందరినీ కలిసి చెడ్డవాడు కాబట్టి చంపామని అన్నారా, కొత్తగా ఎమెండ్‌మెంట్ ఐ పిసిలో రాష్ట్రంలో కొత్తచట్టాలు తెచ్చారా ? ఏ చట్ట ప్రకారంగా చంపాము అని చెప్పడానికి పోయారు . షబ్బీర్ ఆలీగారూ చెప్పండి . ఏమని చెప్పడానికి పోయారు ? హ్యూమన్ రైట్స్ కమీషన్ దగ్గరకు పోయారు . చనిపోయిన పరిటాల రవి భూతమై మమ్ములను చంపుతాడని ప్రేతాత్మ వచ్చి మిమ్ములను వచ్చి పీడిస్తున్నదని హ్యూమన్ రైట్స్ కమీషన్‌కు చెప్పకోడానికి పోయారా సార్ ? పరిటాల రవి చెడ్డవాడైతే , ఈ రోజు ఇన్ని కేసులు ఉన్నాయని మీనాగారు చెబితే ఎందుకు అరెస్ట్ చేయలేదు ? 22 మందిని పిడిలో అరెస్ట్ చేశారే ? ఈయనను ఎందుకు చేయలేదు ? చేస్తే

లోపల ఉంటే చంపలేము అనా ? ఎందుకు సార్ ? ఈ విషయం ప్రజలందరికీ తెలిసినా కూడా ఈ ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు ఉంది ? ముఖ్యమంత్రిగారు ప్రతిదానికి నవ్వుతారు సార్ . ఇది చాల అసహ్యంగా ఉంది . ఎవరయినా కూడా ఆరోగ్యం సరిగా లేకపోతే కడుపు నొచ్చి, గుండెనొప్పి వస్తే హాస్పిటల్‌కు పోతాము . వీళ్లకు ఏమి నొచ్చి ఢిల్లీ వెళ్లారు . ఏ నాగరిక ప్రభుత్వం ఈ రకంగా చంపి ఢిల్లీకి వెళ్లి పైరవీలకు పోయే పరిస్థితి చేయదు . ఇంత ఘోరంగా వాళ్ల ప్రవర్తన ఉందంటే మీరు అర్థం చేసుకోవాలి . పరిటాల రవి గురించి చెబుతున్నారు . పరిటాల రవి 94 లో రాజకీయాలలోకి వచ్చారు . అంతకుముందు ధర్మవరంలో జరిగిన 1, 2 సంఘటనలు మీముందు పెడుతున్నాను . నిన్న శైలజానాథ్‌గారు చెప్పారు . నేను ఆయన కాని స్టిట్యుయెన్సీకి కూడా వెళ్లాను . అక్కడ జరిగిన సంఘటనలు చెబుతున్నాను . ధర్మవరంలో మహిళలపై అత్యాచారాల గురించి ఒకసారి పేపర్లో చూస్తే, తమిళనాడు ప్రాంతం నుండి పొట్ట చేతబట్టుకుని ధర్మవరం వచ్చి చిన్న హోటల్ పనులు చేసుకుని జీవిస్తున్న ఇద్దరు అభాగ్య స్త్రీలు ఒక రోజు సినిమాకు వెళ్లారు . సినిమాహాలు దగ్గర తన అనుచరులతో వున్న రఘునాథ రెడ్డి తన అనుచరులతో కలిసి బలవంతంగా ఎత్తుకుని పోతుంటే ఆ రోజు ఆ మహిళలు పెట్టిన కేకలు, అరుపులు, సినిమాహాలు చుట్టుప్రక్కల ప్రజలంతా విన్నారు . చెల్లెళ్లుగా భావించి మమ్ములను వదిలిపెట్టాలని అభాగ్య మహిళలు గుండెలు పగిలేలా రోదిస్తూ, వేడుకున్నప్పటికీ, ఆ అపర కీచకుల కరకు గుండెలు ఏ మాత్రం కరగలేదు . ఒకరి తరువాత ఒకరు ఆ మహిళలను మానభంగం చేశారు సార్ . సభ్య సమాజం , ముఖ్యంగా మహిళలు సిగ్గుతో కుంచించుకుని పోయే విధంగా నీచాతినీచంగా ధర్మవరం ప్రాంతంలో ఆక్రందనలు చూచి, జిల్లా ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమించారు . జిల్లా ప్రజల ఆగ్రహాన్ని తట్టుకోలేని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని పోలీసులు విధిలేని పరిస్థితిలో, రఘునాథ రెడ్డి, ఓబుల రెడ్డి అతని అనుచరులపై కేసులు నమోదు చేశారు .

ఇంకొక కేసు . పాళ్యం గ్రామంలో నేడో రేపో వివాహం కావలసిన యువతి రఘునాథ రెడ్డి కండ్లలో పడింది . ఆ కీచకుడు, ఆ యువతి తల్లిదండ్రులను భయపెట్టి, ఆ యువతి శీలాన్ని బలవంతంగా దోచుకున్నాడు . తమ కూతిరి భవిష్యత్తు పాడుచేయవద్దని తల్లిదండ్రులు కాళ్ల వేళ్ల పడినా, రఘునాథ రెడ్డి మనసులో అణువంత కూడా మార్పు కలగలేదు .

మ.12.30

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

మహిళల పట్ల ఆ కుటుంబ సభ్యుల ప్రవర్తనకు ఈ సంఘటనలు కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే'. సర్, వారు ఇళ్లు తగలబెట్టారు. హార్టీకల్చర్ క్రింద వేసుకున్న చెట్లన్నీ నరికేసారు.

( తిరిగి అంతరాయం )

ఆనాడు బై ఎలక్షన్‌లో .....

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు) : అధ్యక్షా, మనం మాట్లాడే దానికీ, దీనికీ సంబంధం ఏముంది ? ఇప్పుడు మీరు ఎవరి రిఫరెన్స్ ఇస్తున్నారో, వారి తండ్రి ఎం.ఎల్.ఎ.గా వుండి చంపబడితే దానికి ఇంత వరకూ ఇన్‌వెస్టిగేషన్ లేదు. ఎక్స్ ఎం.ఎల్.ఎ. రమణారెడ్డి, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఇంటి దగ్గర చంపబడితే ఇప్పటి వరకూ ఎవరు ముద్దాయన్నది తేల లేదు, ఇన్‌వెస్టిగేషన్ లేదు. మేమే చంపామని ఎవరైతే ఓపెన్‌గా ఆర్.ఒ.సి.లో క్లైయిమ్ చేసారో, ఆ సురేష్ అనే వ్యక్తి భార్యకు మీ పార్టీ నుంచి మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్‌కు టికెట్ ఇవ్వడం జరిగింది. ఆ మర్డర్స్‌కు మీరే బాధ్యులు అనమంటారా ? అధ్యక్షా, ఆ టికెట్ కూడా జనార్ధన రెడ్డిగారే ఇప్పించారు. రమణారెడ్డి గారి మర్డర్‌కు జనార్ధన రెడ్డిగారే బాధ్యత తీసుకుంటారా ?

డా. ఎన్. జనార్ధన రెడ్డి ః  అధ్యక్షా, వారి చరిత్ర చెప్పాలంటే చాలా వుంది.  తండ్రి అండ చూసుకుని ఈ అత్యాచారాలు చేస్తూ వుండేవాడు.  పరిటాల రవి రాజకీయాలలోకి వచ్చిన తరువాత ఏ మహిళైనా అత్యాచారానికి గురైందా ?  మహిళలు ఈనాడు వారి ఇళ్లల్లో ధైర్యంగా నిద్ర పోతున్నారంటే పరిటాల రవి రాజకీయ ప్రవేశం తరువాతనే వారికి మానసికంగా ఆ ధైర్యం కలిగింది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

సర్, వారు ఇప్పుడు మాట్లాడినందుకు నాకు కొంత సమయం ఇవ్వాలి.  ఈ చెన్నారెడ్డిగారూ, ఓబులరెడ్డిగారూ, ఎస్.వి.రమణారెడ్డి గారు గురించి తెలియని వారు ఎవరూ లేరు.  ఏ గ్రామంలో ఏ మహిళను అడిగినా వారి సంగతి చెబుతారు. కాంగ్రెస్ పార్టీ ఆశీర్వాదాలతో దివాకర రెడ్డి గారు అక్కడ వున్నపుడు పెనుకొండ నియోజక వర్గంలో మేము ప్రచారానికి వెళ్లాము. అప్పుడు గాదె లింగప్ప గారు మా పార్టీ తరపున పోటీ చేసారు.  మేము తగరకుంట గ్రామంలో వెళుతూ వుంటే, అక్కడ పోలీసులు వుండగానే మా కాన్వాయ్ మీద తుపాకులతో కాల్చారు.  ఇది కాంగ్రెస్ ప్రభుత్వ విధానం.  ఆ కేసు రిజిస్టర్ అయిందీ లేనిదీ మీరే వెరిఫై చేసుకోండి.  ఎందుకండీ ఊరికే మాట్లాడతారు ?

( తిరిగి అంతరాయం )

సర్, సరెండర్ అయిన నక్సలైట్ వుంటే వారికి టికెట్ ఇవ్వడం తప్పా ?  వారిని జనజీవన స్రవంతిలో కలవమని మీరు కూడా చెబుతున్నారు కదా.  వారికి పోటీ చేయడానికి అర్హత వుండదా ?  ఎందుకలా గొంతులు చించుకుంటున్నారు ?  మీరంతా ఏ చట్ట ప్రకారం ఈ హత్యలు చేస్తున్నారో చెప్పవలసిన అవసరం వుంది.  నిన్న ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ చెప్పారు. పరిటాల శ్రీరాములు గురించి మాట్లాడారు.  శ్రీరాములు ఏమైనా ఒక రౌడీ షీటరా ?  ఈ రోజు రౌడీ షీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారు ఈ హౌజ్‌లో రాజ్యమేలవచ్చు కాని  ....

మిస్టర్ స్పీకర్ ః  నిన్న వారిపైన కాని, పరిటాల రవి పైన కాని లేకపోతే వారి తండ్రి గారి పైన కాని anything unparliamentary is there, it has been expunged from the record.

డా. ఎన్. జనార్ధన రెడ్డి ః  సర్, నేను అసత్యం పలకడం లేదు.  1966లో రౌడీషీటర్‌గా వారు నమోదు కాబడ్డారు. ఫ్యాక్షనిజమ్ వారికి వంశపారంపర్యంగా వచ్చింది.  నాకు ఒకటి జ్ఞాపకం వస్తోంది.  కుక్కను చంపే ముందు పిచ్చిదైతే చంపమన్నట్లుగా, పరిటాల రవి గూండా అని చంపారా ?  ఇది సమంజసమా ?  ఒక తోటి శాసన సభ్యుని చంపితే కాంగ్రెస్ శాసన సభ్యులు ఆ విధంగా మాట్లాడడం సమంజసంగా వుందా ?  ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, కడపలో ఒకతను వచ్చి టి.వి.కి ఇంటర్‌వ్యూ ఇచ్చాడు, అతనిని  పట్టుకోమనండి.  ఆయన మొద్దు శ్రీనో, శ్రీనివాసరెడ్డో, రెండు చేతులతో సూటిగా కళ్లల్లోకి కాల్చానని చెప్పాడు.  చంద్రబాబు నాయుడ్ని చిటెకలో చంపేస్తానని అన్నాడు.  అటువంటి వ్యక్తిని ఒక టి.వి.ఛానెల్ పట్టుకోగలదు కాని, ఈ పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైపోయిందా ?

అతను రాజశేఖర రెడ్డిగారు నా హీరో అంటున్నాడు.  మరి ఆయన హీరో  అయితే అతనిని ఎందుకు పట్టుకోలేకపోతున్నారనేది రాజశేఖర రెడ్డిగారు ఆలోచించుకోవాలి.  నేను ఎందుకు చెబుతున్నానంటే,  అక్కడ పరిటాల రవి సంతాప సభ జరుగుతోంది.  ఇక్కడ ఒక గౌరవ సభ్యుడు చాలా చాలా మాట్లాడుతున్నారు.  పరిటాల రవి సంతాప  సభకు ఉదయం వెళ్లి, సాయంత్రం కె.కె. అగ్రహారంలో సింగనమల నియోజక వర్గంలో శ్రీనాధ గౌడ్ అనే మా కార్యకర్త శవయాత్రలో పాల్గొనే దీన పరిస్థితి వచ్చింది.  ఏమిటి మాకు ఇంతటి దీన పరిస్థితి కలిగిందని మేము ఆలోచిస్తూ వెళుతుంటే, మా వెనుకనే పోలీసులు కూడా వచ్చారు.

గ్రామస్తులు మమ్మల్ని అడిగారు. ★★[**]

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డిగారూ, నేను ముందరే చెప్పాను. ఇటు వైపు నుంచి కాని, అటు వైపు నుంచి కాని, yesterday if certain unparliamentary words were used-- అవన్నీ ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది. అదే విధంగా ఈ రోజు మాట్లాడే వారు కూడా ఆ విధంగా కాకుండా వెల్ విథిన్ ది నార్మ్స్ మాట్లాడాలని చెప్పాను. Please limit yourselves to that.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సర్, మా నాయకుని ★★ ఎట్లా ?

MR.SPEAKER: That has been expunged.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : కాని ప్రజలంతా చూసేసారు.

MR. SPEAKER: I have to repeat that it has been expunged.

డా. నాగం జనార్ధన రెడ్డి : సర్, మేము కె.కె. అగ్రహారం పోయాము.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ప్రజలంతా చెప్పిన దానిని బట్టి అర్థమైనదే మిటంటే, పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం పోయింది. ఎన్‌టైర్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ........

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సర్, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించింది తెలుగుదేశం వారే. 5 సంవత్సరాల పాటు గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని ఫ్యాక్షన్ లీడర్‌గా చూపడానికి చంద్రబాబు నాయుడు గారు చాలా ప్రయత్నం చేసారు. ఆయన గారు మహాత్మా గాంధీ అని, ఆకాశం నుంచి ఊడి పడ్డాడని,★★ కాని రాష్ట్ర ప్రజలు మాత్రం ఆయన గారిని అక్కడ కూర్చోబెట్టి రాజశేఖర రెడ్డి గారిని ఇక్కడ కూర్చోబెట్టారు. అయినా వారికి సిగ్గు లేదు.

మ.12.40

వీరికి ఎన్ని సార్లు ఈ రాష్ట్ర అసెంబ్లీలో , ప్రతిపక్షనాయకుడిగా రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. నువ్వు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నావు. ఏదయినా ఉంటే, ఎంక్వయిరీ వేసి చర్య తీసుకోమన్నారు. చేతగాని తనాన్ని ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రజలకు చెబుతూ, ఈ రోజు ఢిల్లీ రేంజ్‌లో కూడా వీరి చేతకానితనాన్ని చెప్పారు. రాష్ట్రంలో, అక్కడ ఒక ఇమేజ్ మీడియా ద్వారా సంపాదించుకున్నారు. ఢిల్లీలో, రాష్ట్ర బయట గొప్ప అడ్మినిస్ట్రేటర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఢిల్లీ వెళితే అక్కడ ఒక్కరూ అడగలేదు. 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఎందుకు చర్య తీసుకోలేదని అడగి ఉంటే వీరి బ్రతుకు బయట పడేదే.

డా.ఎన్. జనార్ధనరెడ్డి: గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికలలో వెళ్లినప్పుడు నేను మారానని అన్నారు. దానిని ప్రజలు నమ్మారు. వెంటనే ముఖ్యమంత్రి అయ్యారు, క్యాబినెట్ ఫార్మ్ కాలేదు. పెరోల్ గౌరు వెంకటరెడ్డిగారికి ఇచ్చారు. అది కోర్ట్ తప్పు

[**] Expunged as ordered by the Chair

పట్టింది. ఆయన మారలేదని తెలిసిపోయింది. ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఒక ఆఫీసర్ 'మీనా' వెళ్లారు , అక్కడ ఏమి జరిగింది? క్లూస్ టీమ్ ఏమయినా పెట్టారా? మీనాగారు అక్కడికి వెళ్లినప్పుడు ....

మిస్టర్ స్పీకర్ః సమస్య పరిష్కారం గురించి చెప్పండి.....

డా.ఎన్. జనార్ధనరెడ్డిః ఈ మీనా గారికి ఇంట్రెస్ట్ అనిపించలేదు. అక్కడ ఎంక్వయిరీ చేయలేదు. పోస్ట్‌మార్టం సరిగ్గా జరగలేదు. డాగ్ స్క్వాడ్ పెట్టారా? వీరు ఏమనుకున్నారేమో,

( అంతరాయం )

ఈ రోజు మీనాగారు ఒక మెమో ఇచ్చారు. ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు, ఎందుకు డాగ్ స్క్వాడ్ పెట్టలేదు. డాగ్ స్క్వాడ్‌ని పంపించినట్లయితే నిజంగా నేరస్థులను పట్టుకుంటారని భయపడ్డారు. ఎందుకు నిందితులను నిర్బంధం చేయలేదు. వారిని టౌన్‌లో ఎందుకు నిర్బంధం చేయలేదు. హంతకులను పట్టుకునే ప్రయత్నం చేయలేదు. వీరంతా కాన్స్పిరసీలో భాగమయ్యారు. జగన్‌మోహన్‌రెడ్డి, మీనా, భానుమతిగారు ఉన్నారు. ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు...

MR. SPEAKER: Repeatedly you have been telling it. It is not proper. I am advising you. You cannot name the persons who cannot defend themselves here.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః ఒక డాక్టర్‌గా ఒక కేసు హిస్టరీ తీసుకునేటప్పుడు రోగం గురించి అడుగుతాము. ఆ విధంగా ఎన్ని రోజుల నుండి ఉంది. దగ్గు ఉందా, ఎలా ఉంది. హైపర్‌టెన్షన్ మొ.నవి ఉంటే ఎప్పటి నుండిఅని అన్ని వివరాలు అడుగుతాము. తల్లి, దండ్రులకు ఉందాఅని అడుగుతాము. తల్లిదండ్రుల నుండి అంటే, వై.ఎస్. రాజారెడ్డి నుండి నడిచిందనుకోండి ఈ ఫ్యాక్షన్ ఈ రోజు వరకూ వచ్చినట్లు.......

( అంతరాయం )

MR.SPEAKER: I have been repeatedly advising you. It cannot go on like this. మీరు మాట్లాడే చర్చతో సమస్యకు పరిష్కారం కావాలి. I won't allow you like this. రీపీటెడ్‌గా ఇలా చేస్తే ఎలా? నేను మిమ్ములను అలౌ చేయను. You are a senior member. నేను మొదలు కాషన్ చేశాను. మళ్లీ రిపీటెడ్‌లి అలాగే చేస్తే ఎలా? Please take your seats.

( అంతరాయం )

మళ్లీ హౌజ్ అల్లరి అవుతోందంటే, ఇటువంటి సిట్యు యేషన్‌లో ఎలా కంట్రోల్ చేయాలి? మీరు మాట్లాడేటప్పుడు రెఫర్ చేశారు. అయింది. ప్రతీసారి ఇదే అయితే ఎలా? రూల్స్, ప్రొసీడ్జర్స్ ఏదీ పర్మిట్ చేయదు మిమ్ములను. ఐయామ్ సారీ .

( అంతరాయం )

Nothing will go on record. You are asked to sit down. Take your seat. It is not proper. I am not allowing you.

డా.ఎన్.జనార్ధనరెడ్డిః గత శాసనసభలో శాంతిభద్రతల చర్చ జరిగినప్పుడు సదరు రికార్డ్స్‌తీసుకొని పరిశీలించండి. పరిటాల రవికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. చాలా బాధ అవుతోంది. ఇంత మంది ఇన్ని విధాలుగా మాట్లాడుతున్నారు. గత

చరిత్రలు మాట్లాడాలనుకుంటే, ఫ్యాక్షనిజం మీద మాట్లాడాలనుకుంటే, ఒక రోజు చర్చ పెట్టమనండి. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారిదే కాదు, వై.ఎస్. రాజారెడ్డి గారు, ఇతరుల చరిత్ర మాట్లాడదాము. ఇంత అల్లరి చేయాలా?

( అంతరాయం )

కాంగ్రెస్‌పార్టీ గౌరవ సభ్యులు ★★

( అంతరాయం )

MR. SPEAKER: That is expunged. That is not permitted. It is not expected of a senior member. I have been repeatedly telling you. You are putting the House into uproar. I am not permitting. పది మంది పేర్లు చెప్పి నేను కూర్చుంటానంటే కాదు. It is not permitted.

( అంతరాయం )

డా.ఎన్.జనార్ధనరెడ్డిః మొన్న ఇక్కడ చర్చ జరుగుతూ ఉంది. అక్కడ చర్లపల్లి జైలులో సెల్ ఫోన్ హలో, హలో అంటోంది. ఇది మన ప్రభుత్వ అసమర్ధత, ల్యాప్స్ కాదా? ఎలా లోపల అలౌ చేశారు. జైలులో ఉన్న వ్యక్తులకు సమాచారం అంతా చేరవేసే పరిస్థితి ఉంటే ఎలా? సుప్రీం కోర్ట్ జడ్జ్‌తో విచారణ జరపాలి. మిగిలిన కేసులకు స్పెషల్ కోర్ట్‌ని కాన్‌స్టిట్యూట్ చేయమనండి. తక్షణమే మీనాగారి మీద చర్య తీసుకోవాలి. ఎక్కడికక్కడే అరెస్ట్ చేసి చర్య తీసుకోవాలి. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వాన్ని డిస్‌మిస్ చేయాలని కోరుతూ, ★★

MR.SPEAKER: These remarks are expunged. It is unfortunate.

.మ.12.50

It is very unfortunate that it is a sheer misuse of the mike. In spite of my cautioning you and advising you, it is not proper to misuse the mike. It is not a good practice. It is a sheer misuse of mike. I am very sorry. I have told you very clearly.

డా.ఎస్. శైలజానాథ్ (శింగనమల) :- అధ్యక్షా, నిన్న నేను ఏ తరహాలో మాట్లాడినా, ఏమి మాట్లాడినా వాటిపైన సమాధానాలు రావాలి. కాకపోతే, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కె.కె. అగ్రహారం గురించి మెన్షన్ చేశారు. ఈ కె.కె. అగ్రహారం అనే గ్రామం, బుక్కరాయ సముద్రంలో ఉంది. నేను రాజకీయాల్లోకి ప్రవేశించి 9 నెలలు మాత్రమే అయింది. ఇంతకు ముందు కూడా రాజకీయ ఆధిపత్యం కోసం ఆ గ్రామంలో కక్షలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీఅధికారంలో ఉన్నప్పుడు, వారి పార్టీ నాయకులు ముఠా కక్షలను పెంచి పోషించారు. విజ్ఞులైన వారు ఏవిధంగా ఇక్కడ బిహేవ్ చేశారో చెపుతాను. శ్రీనాథ్ గౌడ్ గారి హత్య జరిగిన తరువాత, మా ప్రవర్తన, మేము చూపించిన యాంగిల్ ఎటువంటిదంటే go and enquire at any time and at any Member. We never touched that case. We tried to capture those culprits. We never fought with a single body. మాకు ఆ చరిత్ర ఉంది. హత్యలు చేసిన వారిని ఇళ్లలోకి రప్పించుకొని, వారి భుజాలపై చేతులు వేసి మాట్లాడే పరిస్థితి లేదు. హత్యలు చేసిన వారిని పార్టీలో చేర్చుకొని సీట్లు ఇచ్చి గెలిపించుకొనే సాంప్రదాయం మాకు లేదు. ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు (కుప్పం ) :-అధ్యక్షా, చనిపోయింది మా పార్టీ శాసన సభ్యుడు.

(అంతరాయం)

ఎవరేమి రాజకీయాలు చేస్తున్నారో ప్రజలు గ్రహిస్తున్నారు. తరువాత ప్రజలే నిర్ణయిస్తారు. మిమ్మల్ని కోరేదేమంటే, నిన్న, మొన్న సభా కార్యక్రమాలను మధ్యాహ్నం 1.30ని.లకు వాయిదా వేశారు. కాబట్టి, ఈ రోజు, ఈ చర్చను పూర్తి చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. చర్చించాల్సిన ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. సోమవారం నుండి వాటిపై మాట్లాడతాము. ఈ రోజు ఈ చర్చ పూర్తిచేసే విధంగా చర్యలు గైకొనాలని కోరుతున్నాను.

MR.SPEAKER: I will try my best.

శ్రీమతి జి.చరిత (నందికొట్కూరు) : అధ్యక్షా, శిక్ష పడిన ప్రతి ఖైదీకి పేరోల్ ఇవ్వడం జరుగుతుంది. ఈ విధానం ఎప్పటి నుండో అమలులో ఉంది. కానీ, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, రెండున్నర సంవత్సరాల తరువాత పేరోల్‌కి అప్లై చేశాము. ఆనాడు హోం శాఖ మంత్రి గా ఉన్న దేవేందర్ గౌడ్ గారు పేరోల్ మంజూరు చేశారు. మంజూరు చేసిన గంటకే క్యాన్సిల్ చేశారు. బహుశా మన రాష్ట్ర చరిత్రలో ఇలా జరిగి ఉండక పోవచ్చు. కాంగ్రెస్ నాయకుడు అన్న ఆరోపణతోనే పెరోల్ క్యాన్సిల్ చేశారు. ఆ రోజే పెరోల్ ఇచ్చి ఉంటే, మేము ఈ రోజు అడిగే వారం కాదు. దీన్ని పట్టుకొని చంద్రబాబునాయుడు పేరోల్ ఇచ్చారని అంటున్నారు. ఆ రోజు పెరోల్ ఎందుకు క్యాన్సిల్ చేశారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు) :- అధ్యక్షా, డా. చిన్నారెడ్డి గారు, సింగనమల ఎమ్.ఎల్.ఏ. శైలజానాథ్‌గారు, కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడారు. మీరు కూడా సభలో ఉన్నారు. పరిటాల శ్రీరాములయ్య గారి గురించి, ఆయన చరిత్ర గురించి, ఆయన ఏ ఏ కేసుల్లో ఉన్నారో, ఎప్పుడు మర్డర్ చేయబడ్డారో అన్ని నిన్న సభలో చెప్పారు.

(అంతరాయం)

MR.SPEAKER: Let us get into the Debate. I have set the records straight. Yesterday and today, whatever unparliamentary words, they are expunged. Now, take your seat. You cannot get into an argument all the time with the Chair.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, నేను కొత్తగా హోం మంత్రిగా పదవి చేపట్టినప్పుడు, పెరోల్ సంగతికి సంబంధించిన విషయాలు నాకు అంతగా తెలీయవు. అందుకోసం, రూల్ పొజిషన్ అంతా తెప్పించుకొన్నాను. గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేయించి, నా పవర్ లేకుండా, మా ముఖ్య కార్యదర్శి గార్కి పవర్స్ డెలిగేట్ చేశాను. It is a delegated power by a Minister to his Principal Secretary. మీరు వెరిఫై చేయండి. We never interfered in the parole action. కనుక, వారికి పవర్స్ ఇచ్చాము. దానిని బేస్ చేసుకొని ఇస్తూ వచ్చారు. కొన్ని అబ్జక్షన్స్ వచ్చినప్పుడు, క్యాన్సిలేషన్ ఆర్డర్స్ తీసుకొన్నాము. దీంట్లో నా ప్రమేయం ఉన్నట్లు, వారు మాట్లాడడం వాస్తవ విరుద్ధం. టోటల్‌గా it is the first time, I delegated my powers to the Principal Secretary. Let the Home Minister also react. మేము టోటల్‌గా డెలిగేట్ చేశాము. ఎక్కడా ఇటువంటివి లేకుండా ఉండాలనే ఇచ్చాము.

MR.SPEAKER: I once again appeal to the Members to be restraint while making speeches. Anything unparliamentary will be immediately expunged and once or twice you will be cautioned. After that, the mike will be withdrawn. It applies to all the Members of the House.

శ్రీ వి. వసంతకుమార్ (ఉంగుటూరు) :- అధ్యక్షా, మా తోటి శాసనసభ్యుడు శ్రీ పరిటాల రవీంద్ర గారి హత్యను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఒకరి ప్రాణాలు తీయడానికి ఎవరికీ హక్కు లేదు. ఈ ఘోరాన్నీ ప్రభుత్వం చాలా తీవ్రంగా

పరిగణించడం జరిగింది. హత్య జరిగినప్పుడు, ముఖ్యమంత్రి గారు విశాఖపట్టణం జిల్లా పర్యటనలో ఉన్నారు. ఈ సమాచారం అందిన వెంటనే ఆయన అనకాపల్లి చేరుకొని, టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్‌ని కంట్రోల్ చేయాలని డి.జి.పి. మరియు చీఫ్ సెక్రెటరీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మర్నాడు హైదరాబాద్‌కి రాగానే కేసుని సి.బి.ఐ.కి అప్పగించడం జరిగింది. ఇప్పుడు జరుగుతున్న తతంగం గమనించండి. ఈ హత్యకి సంబంధించి, ఇది ప్రభుత్వ హత్యఅని , దీని వెనక కుట్ర ఉందని, ముఖ్యమంత్రి గారి తనయుడు జగన్‌మోహనరెడ్డిగారి ప్రమేయం ఉందని, క్యాబినెట్ మంత్రి దివాకరరెడ్డి గార్కి, రాయలసీమ ఐ.జి. మీన గార్కి సంబంధం ఉందని ఎలిగేషన్స్ చేస్తున్నారు. ఎఫ్.ఐ.ఆర్.లో పేరు ఉన్నందున వీరిపై చర్య ఎందుకు తీసుకోలేదని అడుగుతున్నారు.

మ. 1.00

నిన్న మహబూబ్ నగర్ జిల్లాలో ఒక కాంగ్రెస్ కార్యకర్త దారుణంగా హత్య చేయబడ్డాడు. రాజకీయం చేయాలి అనుకుంటే ఎఫ్ఐఆర్ ఒకటి అక్కడ ఇప్పించి చంద్రబాబు నాయుడు గారు , వారి కుమారుడు, నాగం జనార్దన రెడ్డి గారూ ముగ్గురూ ఈ హత్య కుట్ర పన్నారని ఎఫ్ఐఆర్ ఇచ్చి ఉంటే ........ ఇది ఎంతవరకూ సబబు? నేను చెబుతున్నాను.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, నా వద్ద వీడియో క్యాసెట్ ఉంది. దయచేసి క్యాసెట్‌ను గమనించాలని కోరుతున్నాను. పరిటాల రవి హత్య జరిగిన రోజు ఏవేవి జరిగాయో అవన్నీ కూడా ట్రాన్స్‌మిషన్ అయ్యాయి. ఆ విషయాలు, ఆరోజు ఏమేమి జరిగిందో అంతా ట్రాన్స్‌మిషన్‌లో వచ్చాయి. అవి రికార్డు చేయడం జరిగింది. మధ్యాహ్నం 2.15 నిమిషాలకు పరిటాల రవి హత్య జరిగింది. సాయంత్రం 5 గంటలకు చంద్ర బాబు నాయుడు గారు, విద్యాధర రావు గారు, మైసూరా రెడ్డి గారు, తదితర తెలుగు దేశం పెద్దలందరూ గవర్నరుగారి వద్ద అప్పాయింట్‌మెంట్ తీసుకుని గవర్నరు గారిని కలవడం జరిగింది. గవర్నరు గారిని కలిసి వీరు చెప్పింది ఏమిటంటే, ఇది ఈ ప్రభుత్వం చేయించిన హత్య, ఈ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలని. ఆ విధంగా చెబుతూ, ఈ హత్య చేయించిన వాళ్లు జైల్లో ఉన్న మద్దెలచెరువు సూర్యనాయణ రెడ్డి , జె.సి. దివాకర్ రెడ్డి గారు , వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, ఐ.జి. మీనా గారు కలసి చేయించారని చెప్పారు. బయటకు వచ్చారు. తర్వాత ప్రెస్ వారందరితో, మీడియా వారందరితో మాట్లాడారు. నేను సిడి క్యాసెట్ , వీడియో క్యాసెట్ తెచ్చాను. ఇవన్నీ ఇందులో వచ్చాయి . అవన్నీ దీనిలో ఉన్నాయి. దీనిని మీ ద్వారా వారికి పంపిస్తాను. వారు ప్రెస్ వారితో మాట్లాడారు. ఈ హత్య ఫలానా వారు చేయించారని, వారు చేయించారని చెబుతూ ఉంటే, మైసూరా రెడ్డి గారు వెనకాల నుంచి చంద్ర బాబు నాయుడికి మాట అందించారు. కేసు పెట్టమని అన్నామని చెప్పారు. అది చాలా క్లియర్‌గా వినపడుతున్నది. అవును కేసు పెట్టమని కూడా చెప్పామని చంద్ర బాబు నాయుడు మీడియాతో చెప్పడం జరిగింది. ఇది ఎప్పుడు అంటే, సాయంత్రం 5.00 గంటలకు మీడియాతో వారు చెప్పారు. అది చాలా క్లియర్‌గా వినపడుతోంది. 11.00 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు అయింది. 6 గంటలకు అయింది అంటున్నారు. కాదు. ఎఫ్ఐఆర్ 11.00 గంటలకు నమోదు అయింది. నేను సిడి తీసుకు వచ్చాను. ఆ విషయం ఇందులో ఉంది. మీరు చూస ుకోండి. దయచేసి మిగిలిన వ్యవహారాలు మీరు చూడండి. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వ్యక్తి ఎవరు? కొండయ్య. ఆయన ఎఫ్ఐఆర్ నమోదు చేశాడు. ఎలా నమోదు చేశాడు? కొండయ్యనే వ్యక్తి ఎవరు? వారికి దీనితో సంబంధం ఏమిటి? అసలు పరిటాల రవి హత్య జరిగినపుడు ఈ కొండయ్య అక్కడ ఉన్నాడా? అతను పరిటాల రవి హత్య ఐ విట్‌నెస్‌గా అక్కడ ఉన్నరా? దయచేసి చేసి వీటన్నింటినీ గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇంగ్లీషులో ఒక సామెత ఉంది. You can fool all the people for some time and some people for all the time. But not all the people for all the time. దయచేసి ప్రభుత్వం వారు దీనిని గుర్తుంచుకోవాలి. కారణం ఏమిటంటే ఇక్కడ ఏదయితే లైవ్ ట్రాన్స్‌మిషన్ సభ నుంచి వెడుతుందో దానిని అడ్డం పెట్టుకుని వ్యూయర్స్‌కు, న్యూస్ పేపర్ రీడర్స్‌కు గానీ ఒక రాంగ్ మెసేజ్ పంపించే కార్యక్రమం జరుగుతోంది. మూడు రోజుల నుంచి చూస్తే ఏదో ఉద్రేకంలో మాట్లాడినట్లు అనకూడని మాటలు, ముతాకోరు ప్రభుత్వమనో ప్రభుత్వం యొక్క హత్య అనో,

ముతా నాయకత్వం లేకపోతే , ప్రభుత్వం చేయించిన హత్య అనే విధంగా మాట్లాడుతున్నారు. నాగం జనార్దన రెడ్డి గారు అనేదేమంటే, ఈ రోజు తెలుగుదేశం పార్టీ వారికి మాకంటే ఎక్కువ మీడియా వారు ఫేవరబుల్‌గా ఉండచ్చు. అయితే కమ్యూనిస్ట్ పార్టీ శాసన సభ్యులు గఫూర్ మాట్లాడుతూ, చాలా క్లియర్‌కట్‌గా చెప్పారు. సిబిఐ కి కేసును అప్పగించి ప్రభుత్వం చాలా మంచి పని చేసింది. వారి మీద ఏ రకమైన మచ్చ లేకుండా చేసుకున్నారు. మరి ఆ మాటలేవీ అక్కడ మీడియాలో ట్రాన్స్‌మిట్ కాలేదు. అయినా ఐపిఎస్ ఆఫీసర్ మీనాను ఎందుకు రాయలసీమలో ఐ.జీ.గా ఉంచారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ఆ ఒక్కటే మీకు వీడియోలో లైవ్ చూపిస్తున్నారు. అక్కడ జరిగిన సంఘటనలు ఇక్కడ సి.డి లో ఉన్నాయి వేసుకుని చూసుకోండి. . మీరు దానిని అడ్డం పెట్టుకుని చేసుకుంటే చేసుకోండి .

( అంత రాయం )

ఒక్కనిమిషం ఒక్క నిమిషం ..... దయ చేసి వినండి. అయ్యా మీ అందరి దృష్టికి తెస్తున్నాను. కంగారు పడకండి. హత్య జరిగింది. తెలుగు దేశం పార్టీ వారు దీనిని పూర్తిగా .... హత్య జరిగిన రోజే ....... ఇక్కడ జరిగిన పరిస్థితులు చూడండి . పోలీసులు వాళ్ల మీద రాళ్ల వర్షం కురిపించారు. సీన్ దగ్గరకు వచ్చిన ఎస్‌పి చాలా తీవ్రంగా గాయపడటం జరిగింది. అప్పుడు కనిసం అక్కడ పోలీసులు ఎంటరయ్యే వాతావరణం కూడా లేదు. నిజంగా పరిటాల రవే హత్య చేయబడ్డాడు. హంతకులను పట్టుకోవాలన్న తాపత్రయమే వారికి ఉంటే అక్కడున్న అన్ని రకాల ఎలిమెంట్స్‌నూ డిస్ట్రాయ్ చేశారు. ఒక్కరిని కూడా హత్య సీను లోకి చూడటానికి, పోలీసులను కూడా రానీయలేదు. శవాన్ని పంచనామా చేయడానికి గానీ, ఫొటోలు తీయడానికి గానీ ఇతరత్రా ఇంకా ఏమైనా ఉంటే వాటిని చూడటానికి శవం దగ్గరకు వెళ్లి చూసే అవకాశం లేకుండా శవాన్ని అక్కడ నుంచి ఎత్తుకెళ్లి పోయారు. హత్య జరిగిన ప్రాంతంలోని ఆధారాలు ఆ రోజు సేకరించలేదు. పారిపోతున్న హంతకులను అన్ని వందల మంది దేశం నాయకులు ఉండీ పట్టుకునే ప్రయత్నం ఎందుకు చేయలేదని నేను అడుగుతున్నాను. అంతమంది జనం, గన్‌మెన్ అక్కడ ఉన్నారు. గన్‌మెన్ గాయపడ్డారు. ఒక గన్‌మాన్ పడిపోయాడు. అంటే అక్కడున్న గన్‌మెన్ సమర్థవంతంగా పని చేసినట్లు కాదా అని నేను అడుగుతున్నాను. నేను ప్రశ్నిస్తున్నాను. జనార్దన రెడ్డి గారు మాట్లాడుతూ, పోలీసు అధికారులకు ప్రభుత్వం సందేశం పంపించిందనీ , హంతకులను ప్రభుత్వం ఎందుకు పట్టుకోలేకపోయిందనీ పోలీసు డిపార్ట్‌మెంట్‌ను రకరకాల క్వశ్చన్స్ వేస్తున్నారు. ఈ ప్రభుత్వం అన్ని రకాల ప్రయాత్నాలనూ చేసిందని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మీనాకు తెలుగు దేశం పడదట. ఆయనను వద్దంటుంటే ఈ ప్రభుత్వం రిపీటెడ్‌గా అక్కడ వేసిందని వారు ప్రశ్నించడం జరిగింది. పైపెచ్చు ఒక సీరియస్ ఇష్యూ కన్సిడరేషన్‌లోకి తీసుకోవలసింది ఏమిటంటే జనార్దన రెడ్డి గారు ఏదో ఒక జి.ఓ చూపిస్తూ, హౌస్‌ను మిస్ లీడ్ చేశారు. 12 .7.04 న ప్రభుత్వం మీనాకు ఐజి గా ఆర్డరు ఇచ్చిందనీ, 21 వ తేదీన మీనా నుండి రిప్రజెంటేషన్ పుచ్చుకున్నారనీ, ప్రభుత్వం జి.ఓ ఒక యాంటీ డేటెడ్‌గా ఇచ్చిందనీ ఒక రాంగ్‌ఫుల్ స్టేట్‌మెంట్ ఈ హౌస్‌లో ఇవ్వడం జరిగింది. నేను మీకు పంపిస్తాను. జి.ఓ. ఆర్.టి. నెం . 4084, డేటెడ్ 29.7. 2004 దీనిలో ఈ ఆర్డర్‌లో స్పెసిఫిక్‌గా ఇచ్చింది. Sri Raghuveer Prasad Meena is hereby promoted to the Superintendent Scale of IPS in the rank of Inspector General of Police with retrospective effect from 15-6-2000 the date on which the orders were issued promoting the IPS Officers of the 1981 Batch. ఇది చాలా క్లియర్ కట్‌గా ఉంది. ఈ విధంగా అర్థ సత్యాలూ, అసత్యాలూ వీరు చెప్పడం కేవలం మీడియా యొక్క .... నేను పంపిస్తాను I am sending you the representation of Raghuveera Prasad Meena and also the Order of the Government. స్పీకర్ గారి ద్వారా అన్నీ కూడా హౌస్‌కు సబ్మిట్ చేస్తాను చూడండి.

(అంతరాయం )

అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ 9 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని రకాల తప్పుడు పనులు చేసిందో, నిజంగా ఒక మాఫియా మెంబర్‌ను తెచ్చి ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ . మాఫియా కల్చర్‌ను పెంచి పోషించింది . ఎంతోమంది మీద ఎన్నెన్నో రకాల అభియోగాలు చేసింది. 302, 304 రకరకాల కేసులను మాఫీ చేసింది తెలుగు దేశం పార్టీ . పరిటాల రవి మీద కేసులు ఉంటే జి.ఓ. ఆర్‌టి. నెం . 2891 డేటెడ్ 26.9.96 కేసులు విత్‌డ్రా చేశారు. నారాయణ రెడ్డి మర్డర్‌లో, రాము సుబ్బారెడ్డి డబుల్ మర్డర్ కేసులో ఉంటే రెండు తడవలా మీరు కేసులు విత్‌డ్రా చేస్తూ జిఓలు ఇష్యూ చేశారు. అల్టిమేట్‌గా కేసు సుప్రీం కోర్టుకు పోతే రాము సుబ్బారెడ్డి లైఫ్ ఇంప్రిసెన్‌మెంట్‌లో ఉన్నారు. కృష్ణ యాదవ్ జి.ఓ.ఆర్‌టి.నెం . 2308ద , 1-2-2000 , నరేంద్ర మీద ఎలక్షన్స్‌కు ముందు ఉన్న కేసులను విత్ డ్రా చేసుకున్నారు. బై రెడ్డి రాజశేఖర్ రెడ్డి మీద 20 కేసులు ఉంటే జి.ఓ.ఆర్‌టి. నెం . 722 , తేదీ. 20-3-97 ను, కోడెల శివ ప్రసాద్ మీద ఉన్నటువంటి కేసులను కూడా విత్‌డ్రా చేశారు.

ను.1.10

(శ్రీ పి. శశిధర్ రెడ్డి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

అధ్యక్షా, కోడెల శివప్రసాద్ పైన కేసులు విత్‌డ్రా చేశారు.. దయచేసి మీరు అర్థం చేసుకోండి. అసలు మాఫియా కల్చర్ ఒక ప్రాంతీయ పార్టీకి స్థిరస్థాయిగా నిల్చిపోవాలన్న ఒక ఆకాంక్షతోటి ప్రతి జిల్లాలో కూడా ఫోకస్ అన్నిటిని కూడా ఏకంచేసి చంద్రబాబునాయుడుగారు నడిపిన రాజకీయం ఫలితమేఈ మాఫియా వ్యవహారం . పోలీసులతో కుమ్మక్కైనారని సెల్‌ఫోన్లు జైల్లో నడుపుతున్నారని వారు చెబుతున్నారు. ఈరోజు కొత్తగా పరిటాలరవిగారి మర్డర్ నిమిత్తమై ఈ ప్రక్రియ మొదలైనట్లు మాట్లాడుతున్నారు. 5వ తేదీ నాడు ఈ నాడు పేపర్ చూడండి, ఇది చదివితే చాలా వున్నది. ఒక సిస్టమేట్‌గా ప్రభుత్వం ఈ మాఫియాతో కుమ్మక్కై, ఫ్యాక్షన్లుతో కుమ్మక్కై మద్దెలచెరువు సూరి అనే అతను జైల్లో ఉంటే ఆ రోజుల్లో పయ్యావుల కేశవ్‌గారికి సంబంధించిన ఒక బంధువును చర్లపల్లి జైలుకు సూపరింటెండెంటుగా తీసుకొనివచ్చారు. వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తిని పెట్టుకొని పేరు నాకు తెలియదు, పయ్యావుల రామయ్యగారి కొడుకును తీసుకొచ్చి పెట్టారు. ఇంటలిజెన్స్ అధికారులు కొంతమంది హైహెస్టు లెవెల్లో పరిటాల రవితో కుమ్మక్కై అదే బై చాన్సు ఒక సెల్‌ఫోన్ సూరికి దొరికినట్లుగా డ్రామా క్రియేట్ చేసి మద్దెల చెరువు సూరికి ఒక సెల్‌ఫోన్ అంద చేయడం జరిగింది. ఈ సెల్‌ఫోన్‌ని పరిటాల రవీంద్ర, ఇంటలిజెన్సు అధికారులు ట్యాప్‌చేసి మానిటర్ చేస్తూవున్నారు. దాని పర్యవసానం ఏమంటే చాలా కాలం పాటు మద్దెలచెరువు సూరి ఎవరెవరితో మాట్లాడుతున్నారు ఒక సిస్టమేటక్‌గా వాళ్ల అందరిని కూడా పోలీసులు ఎన్‌కౌంటర్‌లోనో లేకపోతే మర్డర్సుతో వాళ్లను ఎలిమినేట్ చేయడం జరిగింది. ఆ పిరియడ్‌లో 8మంది పరిటాలరవి శత్రువులు ఉన్నారో వాళ్ల అందర్ని కూడా ఎలిమినేట్ అయ్యారు ఎక్స్‌ప్టు పరిటాల రవీంద్ర,

SRI P. KESAV: Sir, he has levelled an allegation. You have to come to my rescue.

చైర్మన్: వారు మీ పేరు చెప్పకుండా మాట్లాడుతున్నారు.మీ పేరు చెప్పలేదు కదా ఆయన

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, ఇది చర్చకు రాలేదే, రాలేదే అనుకుంటున్నాను. అంటే ఎంత దిగజారినటువంటి పరిస్థితిలో ఈరోజు ప్రభుత్వం వుంది అనడానికి నిదర్శనం .

CHAIRMAN: You are going out of the subject. You must know your limitations. మీ పేరు మీద మీ ఇష్టం వచ్చినటుల నడుపుతామంటే నడవనీయమండీ, పద్ధతి ప్రకారం నడవాలి, ఆయన పేరుతో చెప్పినట్టు అంటే ఏమి చెప్పారో అది చెప్పండి.

SRI P. KESAV: This is unfair. సబ్జెక్టు ముందుకు నడుస్తుంది. అందులో నాకు అటువంటిది ఏమి లేదు. దాంట్లో మీరు ఒకటి అర్ధం చేసుకోవాలి. ఒక ఎలిగేషన్ వచ్చినప్పుడు, ఏ మెంబరు కాని డిస్టర్బ్ అవుతుంది. ఈ సభలో ఎస్పెషలీ మీరు చైర్‌లో కూర్చొనప్పుడు ఎట్లా ప్రవర్తించాలి అనేది మాకు స్పష్టంగా తెలుసు. సభ మీ ఇష్ట ప్రకారమే నడుస్తుంది .. ఒకటి ఆయన రిఫరెన్సు చెబుతున్నారు, వెనక్కుపోతే బాగుండదని ముందు నుంచి వచ్చాను. వారు ఒక ఎలిగేషన్ చేశారు. నా బందువు అక్కడ సూపరెండెంటుగా వున్నారు.

{Interruptions from Sri N. Kirankumar Reddy}

ఆయన ఇంటిపేరు నా ఇంటిపేరు ఒకటే అని వారికి ఇంకా కొంచెము క్లారిటి ఇవ్వాలని అనుకుంటున్నాను. ఆయన ఇంటిపేరు మీద ఉన్న వ్యక్తికి నా ఇంటి పేరు ఉన్న అమ్మాయిని చేసుకున్నటువంటి వ్యక్తి ఆయనరామయ్యగారు. వరుస ఏమి అవుతాడో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారు. వారి గురించి రిఫర్ చేశారు. దీనిమీద సుదీర్ఘమైన చర్చ జరిగింది . ఈ చర్చలో ఎట్లాయిన తెలుగుదేశం పార్టీ మీద అనుమానాలు పెట్టాలని ఉద్దేశ్యంతో ఈ రకంగా ప్రయత్నాలు చేస్తున్నారు. నా మీద చాలా సార్లు చెప్పారు. తమ దృష్టికి ఒకటి తీసుకొని వస్తున్నాను. వాళ్లు ఏమి చెప్పారు అంటే జైల్ సూపరింటెండెంటు ద్వారా నేను సెల్‌ఫోన్లు పంపించినట్లు చెప్పారు. మే 22, 2002లో అన్ని దిన పత్రికల్లో ఆర్టికల్సు వచ్చాయి. ప్రధానంగా సెల్ నుంచి సూరి ఆదేశాలు. సీమ కాంట్రాక్టర్ కిలర్స్ గ్యాంగ్ అరెస్టు, కిరాయి కల్చర్సు గ్యాంగ్ అరెస్టు, సూత్రదారి సూరి, సెంట్రల్ జైల్లో సెల్‌ఫోన్లు

All are on the same date i.e., 22nd May, 2002. I am referring to various other papers viz., Deccan Chronicle, Hindu. It has come in Eenadu and Andhra Jyothi also. సెంట్రల్‌జైల్లో సెల్‌ఫోన్ల వ్యవహారంపై ఇంటల్‌జెన్స్ కన్ను అనేటటువంటిది తరువాత వచ్చింది. అసలు కీలకం ఇక్కడే వున్నది. ఆ రోజున జైల్ సూపరింటెండెంట్‌గా వున్నటువంటి వ్యక్తి, వారుఅన్నీ తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. ఆ రోజు జైల్ సూపరింటెండెంటుగా సుబ్బారావు అనే వ్యక్తి ఉన్నారు. ఎవరికి బంధువుల్లో మీరు వెరిఫై చేసుకుంటే మంచిది. ఏ నేతలతో సంబంధాలు ఉన్నాయి తెలుసుకొని తరువాత ఈ ఆరోపణ చేస్తే కొంచెము క్రెడిబులిటీ వుండేది. నా బందువు అని చెబుతున్నారు చంద్రశేఖరగారు చాలా రీసెంట్‌గా వచ్చారు. వారు వచ్చేటప్పటికి జైల్ పరిస్థితి ఎట్లా ఉన్నాయో మనందరికి తెలుసు.I am not going into the details as to how jails are functioning. వీరి ఆరోపణలు క్రెడిబులిటీ ఏమిటి? సుబ్బారావుకు ఏ నేతతో సంబంధాలు ఉన్నాయి, అది ఏ పార్టీకి సంబంధించినది కూడా చెబితే నేను సంతోషిస్తున్నాను..

శ్రీ వి.వసంతకుమార్:అధ్యక్షా, పయ్యావుల కేశవ్‌గారు క్లారిఫికేషన్ ఇచ్చారు. నాకు పేరు అయితే తెలియదు చెప్పను.నాకు తెలిసినంతవరకు పయ్యావుల రామయ్యగారి కొడుకో, అల్లుడు కాని అయివుంటారని అంటున్నాను. ఈ విషయం గురించి ప్రతి ఒక్కరు గమనించాలి. రవిగారి హత్య జరిగిన వెంటనే దీనిన రాజకీయంగా లబ్దికోసం వాడుకోవ డం, లబ్దిపొందాలనే ఒక తాపత్రియం చంద్రబాబునాయుడు దగ్గర, పార్టీ వారి దగ్గర కనిపించింది. గతంలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబునాయుడుగారు తన మామను వెన్నుపోటు పొడ్చి ముఖ్యమంత్రి అయినప్పుడు పరిటాల రవీంద్రగారు ఎన్.టి.రామారావుగారి దగ్గర వుండి పోవడం జరిగింది.

(అంతరాయం)

చైర్మన్: వసంతకుమార్‌గరు వ్యక్తిగత ఆరోపణలు వద్దు , ఎవరుకూడా చేయవద్దు.

శ్రీ వి.వసంతకుమార్: అధ్యక్షా, పరిటాల రవీంద్రగారికి ఏసీజన్‌కు ఆ సీజన్‌లో వ్యక్తి వుంటాడు, నాకు ఏమైనా జరిగితే ఫలానా వ్యక్తి కారణం అని చెప్పి . నాకు ఏమైనా అయితే ముఖ్యమంత్రిగారిదే బాధ్యత అని 2003లోనే చెప్పడం జరిగింది.

అప్పుడు ముఖ్యమంత్రిగా ఎవరు ఉన్నారు? ఇవి అన్ని మీద్వారా పంపిస్తున్నాను. ఎన్.టి. రామారావును దింపి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయినప్పుడు పరిటాల రవీంద్రగారు, తన లాయల్టీ ఎన్.టి.రామారావుగారితోటే ఉన్నారు.
ను.1.20

అధ్యక్షా, ఆ రోజున ప్రెస్ ద్వారా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. చంద్రబాబు నాయుడు అన్న వాడు నమ్మిన వాళ్లను ముంచాడు . చంద్రబాబుని ఎవరు నమ్మారో వారిని నట్టేట్లో ముంచాడని పరిటాల రవి గారు చెప్పడం జరిగింది. దీనికి చాలా తార్కాణాలు ఉన్నాయి. అది ఒక్కటే కాదు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు నాయుడ్ని నమ్మి ఆ రోజు మంత్రి పదవి ఇస్తే, కాంగ్రెస్ పార్టీని ముంచాడు. ఎన్.టి.ఆర్ గారు అల్లుడని ఆయన్ని చేరదీస్తే ఆయన్ను ముంచాడు, తోడల్లుడైన దగ్గుబాటి వెంకటేశ్వర రావు గారిని ముంచాడు, స్వంత బావమరిది అయిన హరికృష్ణను ముంచాడు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఒక తల్లి కడుపున పుట్టిన స్వంత తమ్ముడ్ని ముంచాడు. ఆఖరికి సినిమా జీవితం మానుకొని ఆయన్ని నమ్మి వచ్చిన జయప్రదను ముంచాడు. అంతర్ రాష్ట్రానికి ఎంతో గౌరవం తెచ్చిపెట్టిన లోక్‌సభ స్పీకర్ జి.యం.సి. బాలయోగిని ... బాలయోగి విద్యార్థి దశ నుండి నాకు స్నేహితుడు. ఆయన చనిపోతే ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఛైర్మన్ : మీలో ఎవరు మాట్లాడుతారో,ఒక్కరే మాట్లాడండి. పది మంది లేస్తే నేను చేయగల్గింది ఏమి లేదు.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

I am sorry, I cannot help. ఇది పద్ధతి కాదు. మీరు వెళ్లి కూర్చుంటే అవకాశం ఇస్తాను లేకపోతే ఇవ్వను. మీకు అవకాశం ఇస్తానంటే తీసుకోరు మీరు. దానికి నేనేమి చెయ్యాలి?

శ్రీ వి. వసంత కుమార్: అధ్యక్షా, జనార్థన రెడ్డి గారు మాట్లాడుతూ, ....

ఛైర్మన్: మీలో ఎవరు మాట్లాడుతారో చెప్పండి. ఈ విధమైన పద్ధతి మంచిది కాదు. తప్పు! ఎవరు అడుగుతారో అడగండి. ఇది పద్ధతి కాదు. ముందు నా ఆదేశాన్ని మీరు పాటించండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లో ఇంతకు ముందే జనార్ధన రెడ్డి గారు మాట్లాడారు. ఏమి మాట్లాడారో, ఒకసారి రికార్డ్ చూడండి. ఇర్రిలవెంట్‌గా మాట్లాడుతుంటే మీరు ఇంటర్‌ఫియర్ అయ్యే పరిస్థితులలో లేరు. ఇక్కడ ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు, బయట ప్రపంచం చూస్తోంది, దాని గురించి బాధ లేదు. కాని, రాజీవ్ గాంధి గారిని చంపింది, ఇందిరా గాంధి గారిని చంపింది రాజశేఖర రెడ్డి గారంటే ఏ విధంగా ఉంటుందో మీరు ఆలోచించాలి. వాళ్ల దగ్గర సబ్జెక్ట్ లేదు. మాట్లాడే శక్తి లేదు. ఆరోపణలు చేస్తూ బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారు. సమానమైన న్యాయం అందరికీ చెయ్యాలని మేము ఎప్పటి నుండో కోరుతున్నాము. మంత్రులు కావొచ్చు, ముఖ్యమంత్రి కావొచ్చు ఎవరైనా సరే .. ఒక పద్ధతి ప్రకారం ఈ హౌస్‌ను రన్ చెయ్యాలని మీ దృష్టికి మళ్లీ తీసుకొస్తున్నాను.

(అంతరాయం)

మీరు అర్థం చేసుకోండి. ఎవరు ఏ విధంగా ప్రొవోక్ చేస్తున్నారో మీరు చూడాలి. ఈరోజు ఎట్టి పరిస్థితులలో అయినా సరే ఈ సబ్జెక్ట్‌ని క్లోస్ చేద్దామని మేము అనుకున్నాము. అధికార పార్టీ వాళ్లేమో ఇంకా ఏవో తీసుకొచ్చి బురద జల్లే కార్యక్రమం చేస్తుంటే రాబోయే రోజులలో ప్రజా సమస్యల పై ఆన్సర్ చెయ్యలేము. కాబట్టి అందరినీ సమానంగా చూడాలని కోరుతున్నాను.

ఛైర్మన్: చాలా సంతోషం. మంచి సలహా ఇచ్చారు. ఇక్కడ సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత నాయకులందరి పైన చాలా ఎక్కువగా ఉందని అంటున్నాను. ఎవరు పడితే వాళ్లు ఒక్కసారిగా పది మంది లేచి ఒత్తిడి తీసుకురావడం తప్పు కదా! తప్పు చేసిన వారు ఎవరైనా సరే, ఇక్కడ ఛైర్ ఉంది తప్పకుండా మందలిస్తాము. అంతేకాని ఒకటే సారి పది మంది లేచి రావడం చాలా తప్పు. ఆ సాంప్రదాయాన్ని మానుకోండి. అది మంచిది కాదు.

వసంత్ గారు! వ్యక్తిగత ఆరోపణలు దయచేసి చెయ్యొద్దు. అది మంచి పద్ధతి కాదు. సభా సాంప్రదాయాలను కాపాడే మంచి మాటలు చెప్పండి. పొడిచే మాటలు చెప్పొద్దని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మొట్టమొదటి రోజే ముగించుకోవలసిన చర్చ ఇది. ప్రభుత్వం ఈ చర్చకు మొట్టమొదటి నుండి అంగీకరిస్తూనే ఉంది. నేను మళ్లీ వెనక్కి వెళ్లను. ఇప్పుడేమవుతుందంటే ... అటు ఎంత మంది మాట్లాడారు, ఎన్ని గంటలు మాట్లాడారో ఒకటి! వారి స్ట్రెంగ్త్ ఎంత? రూలింగ్ పార్టీగా ఉన్నటువంటి పార్టీలో ఇది ప్రధానమైనటువంటి విషయం కాబట్టి ఆరోపణలకు గురవుతున్నటువంటి .... ప్రభుత్వం నుండి ఎంత మంది మాట్లాడారో, ఎంత టైం మాట్లాడారో తమరు చూడండి. నేను వారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే ....

(తెలుగుదేశం పార్టీకి చెందిని డా.ఎన్. జనార్ధన రెడ్డిచే అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారు! కొంచెం దయచేసి మీ ప్రక్కన కూర్చున్నటువంటి వారికి సలహా ఇవ్వండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: నేనేమి అనలేదే!

శ్రీ కె. రోశయ్య : ఏమి అనలేదా? రామకృష్ణుడు గారిని చెప్పమనండి. ఏమి అనకపోతే సంతోషమే! సరే జనార్ధన రెడ్డి గారు ఏమి అనలేదంటున్నారు. ధన్యవాదాలు! ఏమి అనకుండా కూర్చోమనే మేము కోరేది!

అధ్యక్షా, టైం తమరు చూడండి. సభ్యులందరికీ, ముందుగా మా పక్షంలో ఉన్న మిత్రులకు కాని అవతలి వారికి కాని ... మనం కొన్ని సాంప్రదాయాలు పెట్టుకున్నాము. ఎవరైనా అలిగేషన్స్ చేసేటప్పుడు, స్పెసిఫిక్‌గా, రిటన్‌గా స్పీకర్ గారికి ఇచ్చి కన్సర్న్డ్ మెంబర్‌కి తెలియపరచి అలిగేషన్స్ పెట్టాలి. కాని, చర్చ చూస్తుంటే, అటు కాని ఇటు కాని ఆ పద్ధతి కొంచెం డీవియేట్ అవుతున్నట్లు అనిపిస్తుంది. సభను హుందాగా నడుపుకుందాము. విషయానికి ప్రాధాన్యతనిచ్చి, వాస్తవాలను వెలికి తీసుకురావడానికి ఒక పక్క సి.బి.ఐ ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. దానిని అందరూ అంగీకరించాలి. వారు కోరింది కూడా సి.బి.ఐ ఎంక్వయిరీయే కదా! వారు కోరిన కొద్ది గంటలకే ముఖ్యమంత్రి గారు సి.బి.ఐకి అప్పగించారు. సి.బి.ఐ ఇన్వెస్టిగేట్ చేస్తుంటే .. ఒకవైపు నుండి వారున్నారని, వీరున్నారని ఆరోపణలు చెయ్యడం మరొక వైపు నుండేమో సి.బి.ఐ ఏమి చెయ్యడం లేదు కాని ఎవరో చేశారు, ప్రభుత్వంలో ఉన్నటువంటి వాళ్లు చేశారని ఆరోపణలు చెయ్యడం ఉచితం కాదు. ఫ్రీ అండ్ ఫెయిర్‌గా ఇన్వెస్టిగేషన్ జరగాలి. దోషులను శిక్షించాలనేది ప్రభుత్వ ధ్యేయం ! దోషులకు కాని తప్పు చేసినటువంటి వాళ్లకు అండగా ఉండాలని ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. ఒక మచ్చ పడకుండా ఉండాలని కోరుకుంటున్నాము. ఎందుకు సి.బి.ఐకి అని ఇదివరలో చాలా సార్లు వాళ్లన్నారు. ముఖ్యంగా 24న హత్య జరిగితే, 25న క్యాబినెట్ మీట్ అయి ............

మ. 1.30

దీనిపై జుడీషియల్ ఎంక్వయిరీ కోసం మరియు సి.బి.ఐ ఎంక్వయిరీ కోసం ఒక నిర్ణయం తీసుకుంది. అనంతపురంలో చోటు చేసుకున్న హత్యాకాండ మీద జరుగుతున్న ఎంక్వయిరీకి ఈ టర్మ్ కూడా కలిపి ఎంక్వయిరీకి అప్పగించడంలో ప్రభుత్వం యొక్క నిష్పక్షికతను దయచేసి అర్థం చేసుకోండి. దాని అవుట్‌కమ్ ఏమిటో చూద్దాము. దోషులు ఎవరన్న విషయంలో నిజానిజాలు తేలతాయి. దోషులు ఎవరైనప్పటికీ శిక్ష నుండి తప్పించుకోడానికి వీలు లేదు. తమరు సెలవిచ్చినట్లు ఇక్కడ మనం హుందాగా మాట్లాడుకోవలసిన అవసరం ఉంది. ఇప్పటికే మ. 1.30 అయ్యింది. ఈ చర్చపై ఇంకా మాట్లాడవలసిన వాళ్లు చాలా మంది వున్నారు కాబట్టి ఇంతటితో ముగించి ఈ చర్చను సోమవారానికి వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లో ఆ రోజు ఈ ఇష్యూని రెయిజ్ చేసినప్పుడు ఏవిధంగా మమ్మల్ని సస్పెండ్ చేశారో, ఆ తరువాత సస్పెన్షన్ ఏవిధంగా రీవోక్ చేశారో, తరువాత మళ్లీ చర్చకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు టూర్‌లో వెళ్లిపోవడం వల్ల దాన్ని కంప్లీట్ చేయకుండానే అబ్‌రప్ట్‌గా హౌస్‌ను అడ్జర్న్ చేయడంతో మళ్లీ మేము దీనిపై గట్టిగా పట్టుపడితే గవర్నమెంటు నిన్న ఈ విషయాన్ని చర్చకు తీసుకోవడం, ఈ ఇష్యూ చర్చిస్తున్న సమయంలో అటువైపు నుండి గంటల తరబడి మాట్లాడుతూ ఇష్యూను డైల్యూట్ చేయడం జరుగుతున్నది. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. మా శాసనసభ్యునికి సంబంధించిన హత్య విషయం కూడా చాలా ప్రధానమైనదే. చూస్తూ ఉంటే ఈ రోజు కూడాదీనిని పూర్తి చెయ్యనివ్వకుండా ఒకటిన్నర రెండు గంటలకు హౌస్‌ను అడ్జర్న్ చెయ్యాలని చూస్తున్నారు. కావాలని కాలయాపన చేసి, అనవసరంగా కాలక్షేపం చేస్తూ ఇష్యూను డైల్యూట్ చేసే విధంగా మాపై బురదజల్లుతూ ప్రజాసమస్యలను పక్కదారి పట్టిస్తున్నారు. ఈ రోజు రాత్రి పన్నెండు గంటల వరకైనా సరే దీనిపై చర్చించి దీనిని కంప్లీట్ చేయవలసిన అవసరం ఉంది. అందరి ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయం తీసుకొని సభను కొనసాగించమని కోరుతున్నాను. అవసరమైతే స్పీకర్ గారిని కూడా రమ్మని మెసేజ్ ఇవ్వండి. వారు చాలా స్పష్టంగా చెప్పారు. ఎట్టి పరిస్థితులలోనైనా దీనిని పూర్తి చేస్తామని అన్నారు. కాబట్టి ఆ విధంగా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు మరచిపోయినట్లున్నారు! మొన్ననే దీనిని చర్చకు తీసుకున్నప్పుడు దీనిపై టైం పెట్టుకొని మాట్లాడుదామంటే, పాపం ఏమి ఇబ్బందికరంగా ఉందో ఏమిటో తెలియలేదు కాని ఒప్పుకోలేదు. గతంలో 304 మీద డేస్ టు గెద ర్ ఎన్ని సార్లు చర్చ జరగలేదు. ఇంతకు ముందు బి.ఎ.సిలో మేము రిక్వెస్ట్ చేశాం . చర్చించవలసిన ప్రజా సమస్యలు అనేకం వున్నాయని చెప్పాం. కరువు గురించి, ఉచిత విద్యుత్ గురించి, రైతులకు గిట్టుబాటు దరల గురించి, లా అండ్ ఆర్డర్ గురించి, రవి గారి గురించి ఇలా రకరకాల ప్రజా సమస్యల గురించి తక్షణమే చర్చించవలసి ఉందని చెప్పాం. కాబట్టి దీనికొక క్యాలెండర్ పెట్టుకొని చర్చ తీసుకుందామని చెప్పామా వద్దని చెప్పామా? అయితే అడ్జెర్నెమెంట్ మోషన్ మీద చర్చ జరిగేసందర్భంలో కొన్ని తీవ్రమైన పదాలు అటువైపు నుండి కాని ఇటువైపు నుండి కాని రావొచ్చు. ఇదొకటే రొటీన్ మ్యాటర్ కాదు. దీనిమీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వకపోతే వర్కింగ్ డేస్ క్రిందకి రాదని భావించారో, ఏమో? దీనికి ప్రధానంగా మీరే కారణం. మేం కూడా కొంత కారణం కావచ్చు.

మీ సభ్యుల హత్యకు సంబంధించి మీకున్న ఆత్రుత అందరికీ తెలిసిందే! దీనిపై చర్చను సాగదియ్యాలని అనుకుంటున్నారు. సభను ప్రతిరోజు ఎనిమిదిన్నరకు ప్రారంభించి ఎనిమిదిన్నర నుండి ఒకటిన్నర గంటల వరకు కొనసాగించి ముగించడం అనేది మొదటి నుండి ఉన్నదే. దానికి భిన్నంగా ఏమి మాట్లాడడం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ 304 మీద నిన్న ఈరోజు దాదాపు నాలుగైదు గంటల పాటు చర్చించడం జరిగింది. ఇంకా ఆరేడు గంటలు చర్చించడానికి మాకు అభ్యంతరం లేదు. అలా చర్చించినంత మాత్రాన దీనికి పరిష్కార మార్గం

దొరుకుతుందా? పరిటాల రవి లేచొస్తాడా? అయితే భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడవలసిన అవసరం ఉంది. గతంలో వారున్నప్పుడు ఇది జరిగింది, ఇప్పుడు వీరున్నప్పుడు ఇది జరిగిందని మాట్లాడుతూ దీన్ని సాగదీస్తుంటే ఏం ప్రయోజనం? ఇది చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు ఉంటుంది. ఇప్పుడు చూస్తే టైం ఒకటిన్నర అయ్యింది. ముందు మనం ఈ విషయంపై జనార్ధన రెడ్డి గారు మాట్లాడే వరకు రెండు గంటలైనా సరే పూర్తి చెయ్యాలని అనుకున్నాము. ఈ విషయం మొన్ననే చర్చకు పెట్టినా మొన్న ముఖ్యమంత్రి గారు లేరు కాబట్టి అడ్జర్న్ చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు సభలోనే ఉన్నారు కాబట్టి ఈ విషయం సోమవారం వరకు చర్చించకుండా ఈరోజే పూర్తి చేసి సోమవారం నుండి అనేక ప్రజా సమస్యల గురించి చర్చిస్తే మంచిది. ఎందుకంటే దీనిని సాగదియ్యడం వల్ల అనేక ప్రజా సమస్యలు మరుగున పడిపోతాయి.

ఛైర్మన్: ఈ అంశంపై ఇప్పుడు వసంతకుమార్ మాట్లాడుతున్నారు. . ఇంకా ఉత్తమ్ కుమార్ రెడ్డి, యం. సత్యనారాయణ రెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి, చంద్రబాబు నాయుడు మొదలైనవారు పదహారు మంది మాట్లాడవలసి ఉంది. ఇది ఎప్పటికి పూర్తవుతుంది?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇంకా మాట్లాడవలసిన వారి సంఖ్య ఎక్కువగానే వుంది. ప్రతిపక్షనాయకులు మాట్లాడడానికి సిద్ధంగా వున్నారు. వారు కూడా క్లుప్తంగా మాట్లాడితే బాగుంటుంది. మా అభిప్రాయమల్లా మాట్లాడవలసిన పేర్లను అటు నుంచి కాని, ఇటు నుంచి కాని తగ్గించేసి మాట్లాడవలసిన వాళ్లు కూడా క్లుప్తంగా మాట్లాడితేబాగుంటుంది. మేము మాట్లాడడానికి సిద్ధంగా లేము. కొన్ని క్లారిఫికేషన్స్ అడుగుతాము. ఆ తరువాత హోం మినిస్టర్ గారు వీటిని ఏ రకంగా ఆపబోతున్నారు, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఏ చర్యలు తీసుకోబోతున్నారన్న విషయాలపై రిప్లై ఇచ్చిన తరువాత దానిపై క్లారిఫికేషన్స్‌కు అవకాశమివ్వండి. అసలు ఈ కేసుకు సంబంధించి ఎఫ్.ఐ.ఆర్ విషయంలో డిలే ఏమిటి? ఇక్కడ ఈ విషయం పై గంటల తరబడి మనం మాట్లాడితే సి.బి.ఐ ఎంక్వయిరీకి ఏమైనా అడ్డు అవుతుందా? ఈ హత్యలో నేరస్తులకు శిక్ష పడాలని అందరూ ముక్త కంఠంతో ఉన్నారు. అసలు ఎఫ్.ఐ.ఆర్ లోనే అనేక లకునాస్ ఉన్నాయి, డిలే ఉంది. అసలది ఎఫ్.ఐ.ఆర్ క్రిందికి వస్తుందా రాదా అనేదాని విషయంలో సి.బి.ఐ వాళ్ల ఒపీనియన్ తెలియవలసి ఉంది. ఏది ఏమైనా తోటి శాసనసభ్యులు చనిపోయింది చాలా బాధాకరం. గతంలో ఇలాంటివి జరిగాయని వారు చెప్పడం, ఇప్పుడు జరుగుతున్న తీరును వీరు చెప్పడం, ఇలాంటివి సమస్యలను పరిష్కరించ లేవు.

ఇది ఎలాగుందంటే, మొగుడు కొట్టినందుకు బాధ లేదు కాని, సవితి నవ్వినందుకు బాధ పడ్డట్లుంది. దయచేసి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టండి. అటువైపు కాని ఇటువైపు కాని టైం లిమిట్ పెట్టండి. ప్రభుత్వం నుండి క్లారిటీ తీసుకోండి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కొన్ని సూచనలు తీసుకొని దీనిని క్లోజ్ చెయ్యండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు, నర్సింహయ్య గారు చెప్పింది మేము అర్థం చేసుకున్నాము. ఈ చర్చను ఇంతటితో ముగించాలని, హోం మినిస్టరు గారు జవాబు చెబుతారని దానిపై ఏవైనా క్లారిఫికేషన్స్ తీసుకొని దీనిని ముగించడానికి మాకు అభ్యంతరం లేదు. మేము కూడా ఇప్పుడు మాట్లాడుతున్న మా సభ్యులు వసంత కుమార్ గారిని ఈ చర్చను వెంటనే ముగించమని చెబుతాం. తరువాత హోమ్ మినిస్టర్ గారి రిప్లై తీసుకోవచ్చు. ఆ తరువాత క్లారిఫికేషన్స్ కూడా తీసుకోవచ్చు.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, మూడు రోజులుగా ఒక 304 మీద చర్చ జరుగుతున్నది. గతంలో ఇలా ఒక 304 మీద మూడు రోజులు చర్చ జరిగిందని మేము వినలేదు. అందువల్ల తిరిగి రేపు దీనిపైన రేపు చర్చ జరపడం వల్ల సభా సమయం వృథా అవుతుంది. దానివల్ల ప్రజాసమస్యల పైన చర్చించడానికి వీలు ఉండదు. ఒక ప్రక్క బడ్జెట్‌పైన ప్రసంగం ఇనీషియేట్ చేశారు కాని దాని పైన చర్చ ఇంకా ప్రారంభం కాలేదు. ఇది చాలా బాధాకరమైన పరిస్థితి.

మ.1.40

ఈ సభ ఇదే విధంగా కొనసాగితే మనల్ని చూసి ప్రజలు విసుగు చెందే పరిస్థితి వస్తుంది. దీనికి సంబంధించి రోశయ్య గారు చెప్పినట్లుగా మాట్లాడే వారి సంఖ్యను తగ్గించుకుని , ఒక టైమ్ లిమిట్ పెట్టుకుని మొత్తం మీద ఈ అంశాన్ని ఈరోజే క్లోజ్ చేస్తే మంచిది. లేకపోతే ఇరువైపుల వాళ్లు ఆరోపణలు, ప్రత్యారోపణలు, పరస్పర చర్చలు, వాగ్బాణాలు వేసుకోవడం తప్ప ఫలి తాలు రావు. ఇప్పటికే ఈ అంశంపై కావలసినంత చర్చ అయింది కాబట్టి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం వుంది. ఎన్ని గంట లైనా మాట్లాడే సమర్థులు ఇటు వున్నారు, అటూ వున్నారు. మాట్లాడాలంటే గంటల తరబడి, రోజుల తరబడి మాట్లాడుతారు. మొన్న ముఖ్యమంత్రిగారు మూడు గంటలు, ప్రతిపక్ష నాయకులు రెండున్నర గంటలు మాట్లాడారు. ఈవిధంగా ఎన్ని గంటలైనా మాట్లాడడానికి అవకాశం వుంది. కావున వీలైనంత వరకు టైము లిమిట్ చేసి 304 కింద రెయిజ్ చేసిన ఈ ఇష్యూను ఈరోజే ముగింపు చేయడానికి చర్యలు తీసుకోవాలని మా సిపిఐ పార్టీ తరపున ప్రత్యేకంగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, in the BAC it was decided to allocate one hour for Opposition, Half-an-Hour other smaller parties and one hour again for the Ruling Party. It was about two and a half hours. For the last three days we are having a discussion on this. What was decided in the BAC was two and a half hours. Moreover in the BAC it was also decided that Monday will be the last day and closing day on the discussion of Budget. So, are we going to close discussion on Budget on Monday and again we will be having this also. No. Sorry. There should be a full stop now.

It is not only the House, the people in Rayalaseema were also fed up with this factional killing. They also want an end to it. So many Members from both Ruling and Opposition Parties spoke, but it is unfortunate that none of the Members have given any advice or suggestion for ending factional killings and prevailing peace. We should discuss about it and we have to close it today itself. We all would sit for an hour and finish.

What we have seen here is allegations and counter-allegations and personal attacks. They are involving Jaganmohan Reddy. These people are saying Chandrababu Naidu and his son. What is this? We are not her to settle political scores. We are here to discuss for resolving people's problems. Let us come with some advice and suggestions. Our Party stand is that this issue should be discussed today itslef and there should be an end and tomorrow we should take up the Budget discussion and another 304.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, చనిపోయింది మా మెంబర్. మిమ్మల్ని కోరేదేమంటే ఇప్పుడు అధికార పార్టీకి చెందిన మెంబర్ మాట్లాడుతున్నారు, ఆయన మాట్లాడిన తర్వాత నేను మాట్లాడుతాను, గవర్నమెంటును రిప్లై ఇవ్వ మ నండి. తర్వాత క్లారిఫికేషన్స్ అడుగుతాం . ఈ సభ అంతా ఒకసారి ఆలోచించవలసిందేమంటే, చనిపోయింది మావాళ్లు, విక్టిమ్స్ మేము. ఈ ఇష్యూ మీద గవర్నమెంటు తరపున వాళ్లు మాట్లాడుతున్నారు, వాళ్లు మాట్లాడితే ఏమి లాభం? బాధ వున్నది మాకు . అయినా సరే, వాళ్లు మాట్లాడిన తర్వాత మాకు అవకాశం ఇవ్వండి, తర్వాత మిగతా వాళ్లకు కూడా అవకాశం ఇవ్వండి, ఈరోజే దీన్ని క్లోజ్ చేద్దాం, ఫర్దర్‌గా ప్రొలాంగ్ చేయకండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇక పొడిగించడం నాకు ఇష్టం లేదు. సభ అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని వాళ్లందరినీ ఆలోచించమనండి, మీరు కూడా జాగ్రత్తగా ఆలోచించండి. బడ్జెటు మీద ఇంతవరకు చర్చ ప్రారంభం కాలేదు. చర్చ లేకుండానే లేచి జవాబు చెప్పి దండం పెట్టమంటే పెడతాను. అలాగాకుండా ఉండాలని కోరుతున్నాను. అనేకమైన ప్రజా సమస్య లున్నా యి, వాటిని ప్రస్తావించవలసిన సమయం అది. ఇప్పటికైనా 304 క్రింద రెయిజ్ చేసిన ఇష్యూను ముగించుకుందాం . దయ చేసి మీరు కూడా అంగీకరించండి. ఇప్పటికే దేవేందర్‌గౌడ్ గారు, జనార్ధన్ రెడ్డిగారు, వేరే సందర్భంలో చంద్రబాబు గారు మాట్లా

డారు, ఇంతవరకు మాట్లాడింది చాలు . మీదగ్గర ఇంకా మాట్లాడవలసిన వాళ్ల పేర్లున్నాయి, వాటిలో మా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి పేర్లు కూడా వున్నట్లున్నాయి. వారందరినీ మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను, ఇంతవరకు మాట్లాడింది చాలు, ఇక జవాబు చెప్ప డానికి అవకాశం ఇస్తే, దాని మీద ఏమైనా సందేహాలుంటే వివరణల క్రింద కోరవచ్చు . అలా గాకుండా మళ్లీ ప్రతిపక్ష నాయకులు నేను మాట్లాడాలని, మళ్లి ముఖ్యమంత్రిగారు మాట్లాడాలని, ఆ తర్వాత సత్యనారాయణ రెడ్డి మాట్లాడాలంటే అది కాదు. అధ్యక్షా, తమరి దగ్గర రెండు ప్రతిపాదనలున్నాయి. ఒకటి– చర్చను ఇంకా కొనసాగించాలంటే ప్రొలాంగ్ చేయండి, లేదంటే రిప్లై కు అవకాశం ఇవ్వండి. సభ అభిప్రాయం కూడా ప్రభుత్వం రిప్లై ఇవ్వాలనే వుంది. రిప్లై అయిన తర్వాత క్లారిఫికేషన్స్ కావాలంటే అడగవచ్చు . ఈ సందర్భంగా నేను జానా రెడ్డిగారిని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. మమల్ని ఆకలితో ఇబ్బంది పెట్టకుండా పాయింటెడ్‌గా సమాధానం చెప్పమని కోరుతున్నాను. ఈరోజు ఈ అంశాన్ని ముగిస్తే కనీసం సోమవారమైనా బడ్జెటు మీద చర్చ ప్రారంభించి కొనసాగించడానికి అవకాశం వుంటుంది, ఆవిధంగా చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

డా. జి. విజయరామారావు : స్పీకర్ సార్, మా టిఆర్ఎస్ పార్టీకి కేవలం పది నిముషాలు మాత్రమే ఇచ్చారు. మాలో ఒకరికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. అందరికంటె తక్కువ టైము ఇచ్చారు మాకు. మేము 26 మంది సభ్యులముంటే పది నిముషాల సమయం మాత్రమే ఇచ్చారు. కావాలంటే మీరు ఒకసారి రికార్డులు చూడండి. మాకు తక్కువ టైము ఇ చ్చారు.

ఛైర్మన్ : నేను ఎవ్వరికీ ఇవ్వను, దయచేసి కూర్చోండి. మీరు గవర్నమెంటులో వున్నారు, మంత్రిగా పని చేస్తున్నారు, ఈవిధంగా చేయకూడదు, దయచేసి కూర్చోండి.

డా.జి. విజయరామారావు : మాకు పది నిముషాల సమయం మాత్రమే ఇచ్చారు. మీరు ఒకసారి రికార్డులు చూడండి, మాలో ఒకరికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, చనిపోయింది మా పార్టీకి చెందిన ఎంఎల్ఏ . ఈ హౌస్‌లో అపోజిషన్ లీడర్‌గా వున్న నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా? నేను మీ జడ్జిమెంటుకే వదలిపెడుతున్నాను. ఎందుకంటె, ఒక పార్టీ ప్రెసిడెంటుగా , లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గా వున్న నాకు మా పార్టీ సభ్యుడు చనిపోతే కనీసం మాట్లాడడానికి ఈ హౌస్‌లో అవ కాశం లేకుంటే ప్రజలు ఏమనుకుంటారో ఆలోచించాలి. ఒక ముప్పై, నలభై నిముషాల సమయం ఇవ్వండి, తొందరగా వైండప్ చేస్తాను, మేము అడిగిన వాటికి సమాధానం ఇవ్వండి.

( ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు అదే విధంగా టిఆర్ఎస్ పార్టీ సభ్యులు లేచి తమకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. )

CHAIRMAN: Now the House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 28th February, 2005.

(The House then adjourned at 1.51 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 28th February, 2005)